


# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 97 వెల : 4 శనివారం 22 మార్చి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12



## మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి

- ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు
- నాబార్డ్ చైర్మన్‌ను కోరిన సిఎం రేవంత్

హైదరాబాద్,మార్చి21: మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాబార్డ్ చైర్మన్‌ను కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శుక్రవారం నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ భేటీ అయ్యారు. ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు చైర్మన్‌ను సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో

# రాజకీయ లబ్ధికోసమే హిందీ వివాదం

- హిందీ ఏ భాషకూ వ్యతిరేకం కాదు
- తమిళంలో మెడికల్ , ఇంజనీరింగ్ విద్య మాలక్ష్యం
- కాశ్మీర్‌లో పరిస్థితులు దారికొస్తున్నాయి
- ఉగ్రవాద నిర్మూలనలో రాజీపడే ప్రసక్తి లేదు
- రాజ్యసభలో హోంమంత్రి అమిత్ షా వెల్లడి



న్యూఢిల్లీ,మార్చి21: రాజకీయంగా లబ్ధి పొందేందుకు, అవినీతిని దాచి పెట్టేందుకే కొన్ని పార్టీలు భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా దుయ్యబట్టారు. భాష పేరిట ఇప్పటికే దేశంలో చాలా వరకు విభజన వచ్చిందని, ఇకపై ఎంతమాత్రం జరగబోదని రాజ్యసభలో వ్యాఖ్యానించారు. దక్షిణాది భాషలకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకమని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అమిత్‌షా మండిపడ్డారు. అలాగైతే తాను గుజరాత్ నుంచి, నిర్మలా సీతారామన్ తమిళనాడు నుంచి ప్రభుత్వంలో మంత్రులుగా ఎలా వ్యవహరిస్తున్నామని ప్రశ్నించారు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో అందించాలని తమిళనాడు ప్రభుత్వానికి గత రెండేళ్లుగా కోరుతున్నా. దానివల్ల మీ ఆర్థిక ప్రయోజనాలు నెరవేరవని భయపడుతున్నారని డిఎంకెకు చురకలంటించారు. మేం అధికారంలోకి వస్తే మెడికల్, ఇంజినీరింగ్ విద్యను తమిళ భాషలోనే అందిస్తాంమని అమిత్‌షా అన్నారు. తమిళనాడు అసెంబ్లీకి వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. హిందీ ఏ భాషకూ పోటీ కాదని, అన్ని భాషలకూ సోదర భాష అని పేర్కొనారు. ఈ మేరకు రాజ్యసభలో ఆయన వివిధ అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడారు. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య జాతీయ విద్యావిధానం, త్రిభాష అంశంపై వివాదం నెలకొన్న వేళ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొన్ని పార్టీలు తమ సొంత రాజకీయ ప్రయోజనాల కోసం భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయి. వారి అవినీతిని దాచుకునే ప్రయత్నిస్తున్నాయి. దేశంలోని అన్ని భాషలూ

వివరాలు 2లో

## బడ్జెట్‌పై చర్చలో పరస్పర విమర్శలు

- హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు



/హైదరాబాద్,మార్చి21: బడ్జెట్‌పై చర్చ సందర్భంగా విమర్శలు, ప్రతి విమర్శలు, సవాళ్లతో అసెంబ్లీ దద్దరిల్లింది. బడ్జెట్ చర్చలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన విమర్శలపై అధికార పార్టీ సభ్యులు ఘాటుగా సమర్పించారు. సిఎం భాషపై హరీష్ రావు ప్రతి విమర్శలు చేశారు. దీంతో సభలో లేని నాయకుడిపై విమర్శలు చేయడం సరికాదని స్పీకర్ ప్రసాదరావు సూచించారు.

వివరాలు 2లో

## హనీట్రాప్ వ్యవహారంపై దుమారం

- కర్నాటక అసెంబ్లీలో వాడీవేడి చర్చ
- సిబిఐ విచారణకు బిజెపి డిమాండ్
- 18మంది బిజెపి ఎమ్మెల్యేలపై ఆరు నెలల సస్పెన్షన్



వివరాలు 2లో

## బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజల ప్రయోజనాలు పట్టవు

- ఆ రెండు పార్టీలకు ఓట్లు.. సీట్లే ముఖ్యం : కేటీఆర్



/హైదరాబాద్,మార్చి21: బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వారి స్వప్రయోజనాలే ముఖ్యమని.. ఎన్నడూ రాష్ట్ర ప్రజల ప్రయోజాల గురించి పట్టించుకున్న పాపానపోలేదని మాజీమంత్రి కేటీఆర్ విమర్శించారు. ఒకవేళ తెలంగాణ ప్రజల గురించి ఆలోచిస్తే ఈపాటికే ఇంకా ఎంతో అభివృద్ధి సాధించేవారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యమని ఆ రెండు పార్టీలకు తెలంగాణ ప్రయోజనాలు, అభివృద్ధి, ఆకాంక్షలు పట్టవని విమర్శించారు. ఆ పార్టీల ప్రజాప్రతినిధులు కొత్త పరిశ్రమలు కావాలని అడగరని, ఉన్న పరిశ్రమలను ఉంచాలని కోరరని

వివరాలు 2లో

## తెలంగాణలో వడగళ్ల వానలు

- వాతావరణ కేంద్రం హెచ్చరిక
- పలు జిల్లాల్లో వడగళ్ల వానలు



/హైదరాబాద్,మార్చి21: తెలంగాణలోని పలు చోట్ల ఉరుములు మెరుపులు, వడగళ్లతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది.

వివరాలు 2లో

## 133 బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్‌కు నోటీసులు

- బెట్టింగ్ ప్రమోషన్‌లో దూకుడుపెంచిన పోలీసులు
- 108 బెట్టింగ్ యాప్స్ బ్లాక్




వివరాలు 2లో

## ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

/హైదరాబాద్,మార్చి21:రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.



శుక్రవారం నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరుగనున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఈ ఏడాది మొత్తం 11,547 పాఠశాలల నుంచి 5.09 లక్షల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. వీరి కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,650 సెంటర్లు ఏర్పాటుచేశారు. 25 మంది విద్యార్థులకు ఒకరి చొప్పున 28,100 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా విద్యార్థులను పరీక్షలకు అనుమతించారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు.



## మూసీ ప్రక్షాళనకు నిధుల విడుదల చేయండి: ఈటెల

న్యూఢిల్లీ,మార్చి21: మూసీ ప్రక్షాళన, మురుగునీటి శుద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. పార్లమెంట్ లో మాట్లాడిన ఆయన.. శుభ్రమైన తాగునీటి కోసం తెలంగాణకు నిధులు

వివరాలు 2లో

## ఉగాది నుంచి తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం



/హైదరాబాద్,మార్చి21: రాష్ట్రంలో ని తెల్ల రేషన్‌కార్డుదారులకు ఉగాది నుంచి రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఉగాది రోజున హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్నిబియ్యం పంపిణీ కార్యక్ర మాన్ని ప్రారంబించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా మటంపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పూజ అనంతరం సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తారని తెలిపారు. మటంపల్లి ఆలయంలో పంచాంగ శ్రావణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. కాగా రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీని చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

కోరారు. స్వయంసహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి అడిగారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్స్ నిధులు మార్చ్ 31వ తేదీలోగా ఉపయోగించుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచా యతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

## బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజల ప్రయోజనాలు పట్టవు

(మొదటి పేజీ తరువాయి)

ఆగ్రహం వ్యక్తం చేశారు. కూల్చే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా, తూకానికి అమ్మే పనిలో కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఉన్నాయని మండిపడ్డారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరని, ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెడ్తరని ధ్వజమెత్తారు. అందుకే మంటికైనా ఇంటోడే కావాలని ఊరికే అనలేదన్నారు. 'బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టరు... ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీ వేలానికి పెడ్తరు. బీజేపీ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ నోరు తెరిచి దీని గురించి మాట్లాడరు. కాంగ్రెస్ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, 64 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కరూ ఈ అన్యాయాన్ని ప్రశ్నించరని నిలదీశారు. ఈ కాంగ్రెస్, బీజేపీలకు ఎప్పటికీ ఓట్లు, సీట్లే ముఖ్యం. తెలంగాణ ప్రయోజనాలు, తెలంగాణ అభివృద్ధి, తెలంగాణ ఆకాంక్షలు ఈ పార్టీలకు పట్టవు.' అని కేటీఆర్ విమర్శించారు.

## ఉగాది నుంచి తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీని మటంపల్లిలోనే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఇందుకోసం స్థల ఎంపికకు చర్యలు తీసుకున్నామని, అన్ని వివరా లను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తా మని చెప్పారు. రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకునే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. కుటుంబంలో ఎంత మంది ఉంటే ఒకొక్కరికీ 6 కిలోల చొప్పున అందజేస్తారు. అయితే, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం తినడానికి అనువుగా ఉండడం లేదు. రేషన్‌కార్డుదారుల్లో దాదాపు 85 శాతం మంది ఆ బియ్యాన్ని కిలోకు రూ.10 చొప్పున బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుని, సన్న బియ్యం కొనుక్కుంటున్నారు. ఆ బియ్యాన్ని మరింతగా పాలిష్ చేసి, సన్న బియ్యంగా మార్చడం ద్వారా దళారులు భారీగా లాభపడుతున్నారు. దీంతో రేషన్‌కార్డుదారులకు దొడ్డు బియ్యం బదులుగా సన్న బియ్యం ఇస్తే.. నూటికి నూరు శాతం మంది తినడానికి వినియోగించుకుంటారని ప్రభుత్వం భా విస్తోంది. అది కూడా ఉచితంగా ఇస్తే పేదలకు ఉపయోగకరంగా ఉండడంతోపాటు సర్కార్‌కు మంచి పేరు వస్తుందన్న ఆలోచన చేసింది. ఈ నిర్ణయంతో బహిరంగ మార్కెట్‌లో మేలిమి రకం సన్న బియ్యం ధరలు సైతం దిగొస్తాయని అంచనా వేస్తోంది. ప్రస్తుత వానాకాలంలో పండిన సూపర్ ఫైన్ బియ్యాన్నే రేషన్ షాపుల్లో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## బెట్టింగ్ యాప్ కేసు కొట్టేయండి: శ్యామల

**హైదరాబాద్,మార్చి21:** బెట్టింగ్ యాప్‌ల కేసులో యాంకర్ శ్యామల తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. బెట్టింగ్ యాప్ కేసులో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని పిటిషన్ వేశారు. దీనిపై కోర్టులో విచారణ జరగనుంది. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసినందుకు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో శ్యామలపై కేసు నమోదైన విషయం తెలిసిందే. సామాజిక మాధ్యమాల్లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో టీ-వీ యాంకర్ విష్ణుప్రియ, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ రీతూచౌదరిలను పంజాగుట్ట పోలీసులు నిన్న సుదీర్ఘంగా విచారించిన విషయం తెలిసిందే.

## రాజకీయ లబ్దికోసమే హిందీ వివాదం

(మొదటి పేజీ తరువాయి)

దేశానికి ఓ నిధి లాంటిది. హిందీ కూడా ఇతర భాషలకు సోదర భాషే అని అమిత్ షా అన్నారు. భాష పేరిట విభజన తీసుకొచ్చేందుకు చేపట్టే చర్యలేవీ ఫలించవన్నారు. మోదీ ప్రభుత్వం రాజ్యభాషా విభాగాన్ని ఏర్పాటు- చేసిందని చేశారు. తెలుగు, తమిళం, పంజాబీ, అస్సామీ.. ఇలా అన్ని భాషలనూ ప్రాచుర్యం కల్పించడం దీని ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఇకపోతే ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరి అనుసరిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. కశ్మీర్‌లో ఇప్పుడు సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని, అక్కడి యువకులు ఉద్యోగాలు చేసుకుంటు-న్నారని తెలిపారు. సినిమాహాళ్లు నిండుతున్నాయని వెల్లడించారు. గత ప్రభుత్వాల పనితీరుపై మండిపడ్డారు. అవి ఉగ్రవాదుల పట్ల మెతకవైఖరి అనుసరించాయని దుయ్యబట్టారు. జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలోని ఉగ్రవాదం, తీవ్రవాదం దేశ వృద్ధికి ఆటంకాలు. వాటి వల్ల 92వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మోదీ ప్రభుత్వ పాలనలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం వల్ల మరణాలు 70 శాతం తగ్గాయి. ఉగ్రఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా 'ఒకే రాజ్యాంగం- ఒకే జెండా' అనే రాజ్యాంగ నిర్మాతల కలను మోదీ ప్రభుత్వం నెరవేర్చింది. ఇప్పుడు కశ్మీర్‌లో సాయంత్రం పూట కూడా సినిమాహాళ్లు తెరిచే ఉంటు-న్నాయి. జీ20 సమావేశాలు జరిగాయి. 2019 నుంచి 2024 వరకు అక్కడి యువతకు 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. స్వయం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య, పెట్టు-బడులు పెరిగాయన్నారు. ఉరి, పుల్వామా ఘటనలు జరిగిన రోజుల వ్యవధిలో మెరుపు దాడులు, వైమానిక దాడులు చేసిన ఈ ప్రభుత్వం పాకిస్థాన్‌కు గట్టి బదులిచ్చింది. అలాగే మార్చి 31, 2026 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమవుతుంది. రాజకీయ భావజాలం మద్దతున్న ఉగ్రవాదాన్ని విస్తరించకుండా అడ్డుకుంటాం. అలాగే రూ.1.25 లక్షల కోట్ల విలువైన డ్రగ్స్‌ను సీజ్ చేశామని కేంద్రహోంశాఖ పనితీరుపై చర్చ సందర్భంగా అమిత్ షా వెల్లడించారు.

## హనీట్రాప్ వ్యవహారంపై దుమారం

- కర్నాటక అసెంబ్లీలో వాడీవేడి చర్చ
- సిబిఐ విచారణకు బిజెపి డిమాండ్
- 18మంది బిజెపి ఎమ్మెల్యేలపై ఆరు నెలల సస్పెన్షన్



**/బెంగళూరు,మార్చి 21:** కర్ణాటకలో మంత్రులు సహా అనేక మంది ముఖ్యనేతలే లక్ష్యంగా కొనసాగుతోన్న 'హనీ ట్రాప్'వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. జాతీయ స్థాయి నేతలు సహా 48 మంది రాజకీయ నాయకులు ఇందులో బాధితులుగా ఉన్నారంటూ ఓ మంత్రి చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. దీనిపై శుక్రవారం కర్ణాటక అసెంబ్లీ దద్దరిల్లింది. సమావేశాల వేళ ప్రతిపక్ష భాజపా నేతలు ఈ అంశాన్ని లేవనెత్తడంతో తీవ్ర గందరగోళ వాతావరణం నెలకొంది. దాంతో సభా కార్యక్రమాలకు అడ్డుపడిన 18 మంది భాజపా ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ విధిస్తూ తీర్మానం చేశారు. ఆరు నెలల పాటు వారిపై సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు స్పీకర్ వెల్లడించారు. సస్పెన్షన్ ఉత్తర్వుల ప్రకారం.. వేటుకు గురైన సభ్యులు అసెంబ్లీ హాల్, లాబీ, గ్యాలరీలోకి ప్రవేశించకూడదు. వారు ఏ స్టాండింగ్ కమిటీ సమావేశాల్లో పాల్గొనకూడదు. అసెంబ్లీ ఎజెండాలో వారి పేర్లతో ఎలాంటి అంశం లిస్ట్ కాకూడదు. ఈ సమయంలో వారికి రోజూవారీ భత్యాలు కూడా అందవు. ఇక సస్పెండైన ఎమ్మెల్యేలను మార్షల్స్ బలవంతంగా బయటకు తరలించారు. దీనిపై బిజెపి తీవ్రంగా స్పందించింది. విచారణ కోరితే సస్పెన్షన్ వేటు వేయడం, అదికూడా ఆరునెలలు వేయడం దారుణమన్నారు. సిద్దరామయ్య నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. ప్రభుత్వం నిజాలు దాస్తోందని విమర్శించారు. సంచలనంగా మారిన 'హనీ ట్రాప్' వ్యవహారాన్ని శుక్రవారం సభలో భాజపా నేతలు లేవనెత్తారు. దీనిపై సీబీఐ దర్యాప్తు చేయాలని వారు డిమాండ్ చేశారు. హనీ ట్రాప్‌పై విచారణను పక్కనపెట్టి ప్రభుత్వం ముస్లిం కోటా బిల్లును పాస్ చేయడాన్ని విమర్శిస్తూ.. స్పీకర్ వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. భాజపా నేతల తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకసారి కేసు నమోదై.. దర్యాప్తు ప్రారంభమైతే హనీట్రాప్‌లో ఎవరి ప్రమేయం ఉన్నట్లు- తేలినా వారిపై కఠినచర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్రానికి చెందిన అనేకమంది రాజకీయ నేతలు హనీ ట్రాప్‌లో చిక్కుకు పోయారని కర్ణాటక సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న ఇటీవల అసెంబ్లీలో పేర్కొనడం తీవ్ర చర్చనీయాం శమైంది. తనకు తెలిసినంతవరకు కనీసం 48 మంది ఇందులో బాధితులుగా ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. సీడీలు, పెన్‌డ్రైవ్‌లలో వారి అసభ్య వీడియోలు ఉన్నాయన్నారు. ఇది ఏ ఒక్క పార్టీకో పరిమితమైన విషయం కాదన్నారు. అధికారపక్షం సహా విపక్షానికి చెందినవారు ఈ బాధితుల్లో ఉన్నారన్నారు. అంతకుముందు ఇదే అంశంపై మంత్రి సతీశ్ జార్కిహోళీ మాట్లాడుతూ.. ఒక మంత్రిపై రెండుసార్లు హనీ ట్రాప్ యత్నం జరిగిన విషయం వాస్తవమేనన్నారు. అయితే, ఇది రాష్ట్రానికి కొత్త కాదని, రాజకీయ ప్రయోజనాల కోసం కొంతమంది వీటిని వాడుకుంటున్నారని పేర్కొన్నారు.

## తెలంగాణలో వడగళ్ల వానలు

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం కొన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉండొచ్చని అంచనా వేసింది. కాకపోతే, ఈదురు గాలులు మాత్రం గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొంది. రాగల మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సామాన్యంగా ఉండడంతో పాటు- క్రమంగా పెరిగే అవకాశాలున్నాయని వాతావరణ కేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఇకపోతే ఎండలు మండిపోతున్న వేళ తెలంగాణలోని పలు జిల్లాల్లో అకాల వర్షం అకాల కురిసింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్‌లలో పలుచోట్ల వర్షం కురవగా.. మరికొన్నిచోట్ల వడగళ్లతో పడిన వానలకు పంటలు దెబ్బతిన్నాయి. నిజామాబాద్ జిల్లాలో ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో వర్షం కురిసింది. ధర్పల్లిలోని వాడి గ్రామంలో వడగళ్ల వానకు వరిధాన్యం నేలరాలింది. మెదక్ పట్టణంలోని జంబికుంట వీధిలో ఓ ఇంటిపై పిడుగు పడింది. దీంతో సిద్ధయ్య అనే వ్యక్తి ఇంట్లో సామగ్రి ధ్వంసమైంది. ఆ సమయంలో మనుషులు ఎవరూ ఇంట్లో లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. కరీంనగర్‌లోని చొప్పదండి మార్కెట్లో మొక్కజొన్న తడిసిపోయింది. మెదక్ పట్టణం, మెదక్, పాపన్నపేట మండలాల్లో ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి మామిడికాయలు నేలారాలాయి. సిద్ధిపేట జిల్లాలో దుబ్బాక, మిర్దొడ్డి, తొగుట మండలాల్లో వర్షం కురిసింది.

## 133 బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్‌కు నోటీసులు

- బెట్టింగ్ ప్రమోషన్‌లో దూకుడుపెంచిన పోలీసులు
- 108 బెట్టింగ్ యాప్స్ బ్లాక్




**/హైదరాబాద్,మార్చి21:** తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలతో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వ్యవహారంలో పోలీసులు దూకుడుగా ముందుకెళ్తున్నారు. బెట్టింగ్ యాప్స్ యజమానులే టార్గెట్‌గా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే బెట్టింగ్ కారణంగా ఆత్మహత్య చేసుకున్న బాధితుల వివరాలు సేకరించారు. బెట్టింగ్ ఊబిలో చిక్కుకుని ఒక్క ఏడాదిలో 15 మంది ఆత్మహత్యలు చేసుకున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. తెలంగాణ వ్యాప్తంగా 15 కేసులు నమోదు చేశారు. ఆయా బెట్టింగ్ యాప్స్ గుర్తించే పనిలో పడ్డారు పోలీసులు. బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులు, ప్రమోటర్లను నిందితులుగా చేర్చనున్నారు. అయితే బెట్టింగ్ యాప్స్ కేసులపై పోలీస్‌శాఖ లీగల్ ఒపీనియన్‌కు వెళ్లబోతుంది. స్కిల్ బేస్డ్ గేమ్స్‌కి మాత్రమే ప్రకటనలు చేశామంటున్నారు విజయ్, రానా. అయితే సెలబ్రిటీల నుంచి కీలక అంశాలు రాబట్టిన పోలీసులు. బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులపైన ఫోకస్ పెట్టారు. ఇప్పటివరకు 108 అక్రమ బెట్టింగ్ వెబ్‌సైట్లు బ్లాక్ చేశారు. మరో 133 బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్‌కు నోటీసులు ఇచ్చారు. బెట్టింగ్ వెబ్‌సైట్లు తెలంగాణలో యాక్సెస్ కాకుండా. జియో-ఫెన్సింగ్ టెక్నాలజీతో చర్యలు తీసుకుంటోంది. కాగా బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో ఇప్పటికే విష్ణుప్రియ, రీతూచౌదరి, తేస్టీ తేజ, కిరణ్‌గౌడ్‌లను పోలీసులు విచారించారు. శ్యామల, అజయ్ సన్నీ, సుప్రీత, సన్నీ సుధీర్‌లను విచారణ కోసం సంప్రదించగా వారి ఫోన్లు స్విచాఫ్ వచ్చినట్లు సమాచారం. అలాగే మరికొందరు ఇన్‌ఫ్లూయెన్సర్లు కూడా ఇంకా అందుబాటులోకి రాలేదని తెలుస్తోంది.

## మూసీ ప్రక్షాళనకు నిధుల విడుదల చేయండి: ఈటెల

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలో పట్టణీకరణ వేగంగా పెరిగిపోతుండటంతో.. నీటికి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఇక, పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వాలు తగినంత మౌలిక సదుపాయాలు, సేవలను అందించడంలో ఇబ్బంది పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ సవాళ్లను గుర్తించి కేంద్రం స్మార్ట్ సిటీ-స్, అమృత్ పథకాల కింద నిధులు ఇవ్వడం ఎంతో ప్రశంసనీయమైందన్నారు.

## బడ్జెట్‌పై చర్చలో పరస్పర విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

ఒకానొక సందర్భంలో చేసిన వ్యాఖ్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం దారుణమని మంత్రి శ్రీధర్ బాబు ఎదురుదాడి చేశారు. బిఆర్ఎస్ హయాంలో తమకు కనీసం ఐదు నిముషాలు కూడా మాట్లాడనిచ్చేవారు కాదని, ఇప్పటికే హరీష్ రావు రెండుగంటలకు పైగా మాట్లాడారని అన్నారు. సభా నాయకుడిని పట్టుకొని అజ్ఞానం అని మాట్లాడడం సరికాదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హితవు పలికారు. కాంగ్రెస్ వారికి బుద్ధిమాంద్యం ఉందని మాట్లాడడం సరికాదని, విజ్ఞులైతే స్పీకర్ చెప్పింది విని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌పై శాసన సభలో సాధారణ చర్చ సందర్భంగా హరీష్ రావుకు భట్టి కౌంటర్ ఇచ్చారు. 'సభాపతితో కూడా వాగ్వాదం చేయడం సరికాదు, మాకు బుద్ధి ఉందో మీకు ఉందో లెక్కలు వేసుకుని చెబుతాం, సభా నాయకుడు, ప్రభుత్వ పెద్దల గురించి సరైన భాష వాడాలని సూచించారు. బడ్జెట్ పరిధి దాటి అడ్డగోలుగా మాట్లాడడం సబబుకాదని భట్టి హెచ్చరించారు. ఇకపోతే అదేపనిగా కెసిఆర్‌ను విమర్శించడం మాని పాలనపై దృష్టి పెట్టాలని హరీష్ రావు అన్నారు. భారాస హయాంలో చేసిన మొత్తం అప్పు రూ.4.22 లక్షల కోట్లు అని హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని పదే పదే చెప్పవద్దని.. భారాసపై కోపంతో అప్పుల లెక్క ఎక్కువ చేసి చూపొద్దని కోరారు. ఇది అవాస్తవిక బడ్జెట్.. గాలి మేడల బడ్జెట్ అని తీవ్రంగా విమర్శించారు. కృష్ణా నదీ జలాలపై ఈ బడ్జెట్‌లోనే చర్చ పెట్టాలి. మీ నిర్వాకం వల్ల ఈ ఏడాది 34 శాతం వాడాల్సిన నీళ్లలో.. 24 శాతమే వాడారు. ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పంటలు ఎండుతున్నాయి. నీటిని రాబట్టడంలో ప్రభుత్వం ఎలా విఫలమైందో చర్చించాలి. తెలంగాణకు వరంగా ఉన్న సెక్షన్3ని భారాస సాధించింది. ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపించాలి. తెలంగాణకు న్యాయబద్ధమైన 575 టీ-ఎంసీలను రాబట్టాలని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అప్పు రూ.8.6 లక్షల కోట్లు-గా ఉందని భాజపా శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. రోజుకు రూ.1700 కోట్లకుపైగా కాంగ్రెస్ సర్కారు అప్పు చేస్తోందని విమర్శించారు. బడ్జెట్‌పై శాసనసభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిమిషానికి రూ.కోటికిపైగా కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేస్తోంది. రాష్ట్రంలో ఒక్కో వ్యక్తిపై రుణభారం రూ.2.27 లక్షలుగా ఉంది. పెద్ద ఎత్తున రుణాలుంటే తెలంగాణ ఎలా అభివృద్ధి చెందుతుందో చెప్పాలి. యూపీఏ కంటే ఎన్డీఏ హయాంలో ఆర్థిక సంఘం నిధులు పెరిగాయి. యూపీఏ హయాంలో రాష్ట్రాలకు కేంద్ర పన్నుల్లో 32 శాతం వాటా ఉండేది. అప్పుడు కేంద్ర పన్నుల్లో వాటా 2-3 శాతం కూడా పెంచలేదు. మోదీ ప్రభుత్వం వచ్చాక కేంద్ర పన్నుల్లో వాటా 10 శాతం పెంచి 42 శాతం చేశారు. పన్నుల్లో వాటా పెంచాక కూడా కేంద్రాన్ని విమర్శించడం సరికాదని ఆయన అన్నారు.

## కూలీలతో వెళ్తున్న ట్రాలీ ఆటో పల్టీ

- 17మందికి గాయాలు.. 5గురి పరిస్థితి విషమం



**మహబూబాబాద్, మార్చి21:** కూలీలతో వెళ్తున్న ట్రాలీ ఆటో బోల్తాకొట్టడంతో 17మందికి గాయాలైన సంఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్దనాగారం వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. శుక్రవారం ఉదయం కూలీలతో వెళ్తున్న ఆటోను పెద్దనాగారం స్టేజి సమీపంలో ఓ లారీ ఢీకొట్టింది. దీంతో 17 మంది గాయపడ్డారు. వారిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండగా, మరో 8 మంది తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే... తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన 14 మంది, ఫతేపుర గ్రామానికి చెందిన ముగ్గురు మొత్తం 17 మంది మహిళా కూలీలు ఖమ్మం జిల్లా తిరుమలాయపాలంలో మిర్చి ఏరడానికి ఆటోలో వెళ్తున్నారు. ఈ క్రమంలో పెద్దనాగారం స్టేజీ సమీపంలోని ఇటుకల బట్టి వద్ద ఎదురుగా వస్తున్న లారీ.. ఆటోను ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పిన ఆటో రోడ్డు పక్కన ఉన్న ముళ్ల పొదల్లోకి దూసుకెళ్లింది.

## చట్ట విరుద్ధ బహుళ అంతస్తులపై చర్యలు తీసుకోవాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

**మార్చి 21.**కొత్తగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి కి గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది అనంతరం విలేకరులకు విడుదల చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అంటేనే పూర్తిగా షెడ్యూల్ ఏరియా జిల్లా ముఖ్యంగా ఈ జిల్లాలో గిరిజనులు అధికంగా నివాసముండే జి ల్లాగా సంబంధిత మంత్రులు చాలా సందర్భా లలో మాట్లాడిన సంఘటనలు ఉన్నా యని ఈ ఏజెన్సీ జిల్లాలో కొన్ని గిరిజన చట్టాలు అమ లులో ఉన్నప్పటికీ వాటి అమలు కొరకు జిల్లా అధికారులు గానీ మరియు రెవిన్యూ అధికా రులు గానీ ఏమాత్రం శ్రద్ధవహించడం లేదని ఆరోపించారు ముఖ్యంగా చుంచుపల్లి లక్ష్మీదేవి పల్లి మండలాలలో విపరీతంగా ఎల్ టి ఆర్ 1/7 చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరుగుతు న్నా యని ఏజెన్సీ రూపురేఖలు వలస గిరిజనేత రులు మార్చేస్తు న్నారని అన్నారుఈ రెండు మ ండలాల్లో అక్రమ భవనాలపై ఇప్పటివరకు రెవె న్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకో లేదని అన్నారు ఈ కార్యక్ర మంలో సంఘం రాష్ట్రఅధ్యక్షులుపాయంసత్యనారాయణ ప్రకాష్.

## జర్నలిస్టులు సొంత ఇంటి స్థలాల కొరకు చేస్తున్న నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన



### బీఆర్ఎస్ మాజీ తాజా మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

**మార్చి 21.**కొత్తగూడెం జర్నలిస్టుల కొరకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గత ప్రభుత్వం మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు మున్సిపాలిటీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి 10 ఎకరాల స్థలం కేటాయించారు కానీ ఇప్పటి వరకు కొత్త ప్రభుత్వం ఏర్పాడి 16 నెలలవుతున్న జర్నలిస్టు లకు అప్పగించకపోవడం వారిని మోసం చేయడమేనని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మి ప్రభుత్వాన్ని విమర్శించారు.. శుక్రవారం పట్టణంలో గంగా బిషన్ బస్తీ లో జర్నలిస్టుల నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం ఇండ్ల స్థలం మంజూరు చేసినప్పటికీ తదనంతర కాలంలో ప్రభుత్వం మారడం కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చి జర్నలిస్టు ల ఇండ్ల స్థలాలు ప్రక్రియ ను ఆటకెక్కించిందని ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో జర్నలిస్టు ల సమస్య ను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.. స్థానిక ఎంఎల్ఏ కునంనేని సాంభశివరావు సాధారణ రేటు తోనే వారికి ఇండ్ల స్థలాలు మంజూరు చేసేందుకు కృషి చేయాలని , కరోనా లాంటి కష్ట కాలంలో కూడా కుటుంబాలను వదిలి సమాజం కోసం జర్నలిస్టులు పని చేశారని , కొంత మంది కరోనా వైరస్ బారిన పడి మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ లో జర్నలిస్టు లు చేపట్టే ప్రతీ కార్యక్రమానికి బీ ఆర్ ఎస్ పార్టీ తరుపున మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, మాజీ కౌన్సిలర్ లు వేముల ప్రసాద్, అంబుల వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ను కలిసిన తంగళ్ళపల్లి మండల ప్రెస్ క్లబ్ 638/2017 అధ్యక్షులు,పాలకవర్గం



**తంగళ్ళపల్లి మార్చి 21**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే గారిని తంగళ్ళపల్లి మండలం ప్రెస్ క్లబ్ 638/2017 అధ్యక్షులు మొర శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎస్పీకి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు, పోలీసులు సమాజంలో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జే ( హెచ్ -143 ) జిల్లా అధ్యక్షులు లయక్ పాష, తంగళ్ళపల్లి మండల ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు దుబ్బాక రాజు, ప్రధాన కార్యదర్శి రెడ్డి రాజశేఖర్, లీగల్ అడ్వైజర్ వెంగళ శ్రీనివాస్, కోశాధికారి గాదగోని సాగర్, సాంస్కృతిక కార్యదర్శి రెడ్డిమల్ల దేవరాజు, సహాయ కార్యదర్శి గ్యాధవేణి మధు, గౌరవ సలహాదారు సామల గట్టు, అందే దేవేందర్, జలగం అనిల్ రావు, చెరుకుపల్లి రాకేష్ లు పాల్గొన్నారు.

## తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, వేములవాడలో వైద్య శిబిర




**తంగళ్ళపల్లి మార్చి 21** విద్యార్థినుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, సత్రాజుపల్లి, వేములవాడ లో వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరంలో ఉచిత ఆరోగ్య పరీక్షలు, అవసరమైన మందుల పంపిణీ, అలాగే పిసిఒడి, రక్తహీనత (అనీమియా), ఐరన్ అధికంగా ఉన్న ఆహార ప్రాముఖ్యత వంటి ముఖ్యమైన ఆరోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని మెడ్ లెవెల్ హెల్త్ ప్రొవిడర్స్ డా. ఎన్. స్వప్న లత, డా. మధు ప్రవచని , డా. కె. సాయి వైష్ణవి (హన్మాజిపేట పి హెచ్ సి) లతో కూడిన వైద్య నిపుణుల బృందం పాల్గొన్నారు. వీరికి ఆరోగ్య సహాయకులు జి. లత, . జయ, ఆర్. కవిత, బి. వెంకట లక్ష్మి, అలాగే ఆశా వర్కర్లు రేణుక, కవిత, శైలజ సహాయంగా వ్యవహరించారు. ఈ శిబిరాన్ని ఆరోగ్య పర్యవేక్షకురాలు వి. ఝాన్సి రాణి సమర్థవంతంగా సమన్వయం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. లవణ్య, వైస్ ప్రిన్సిపాల్ బి. సుమలత, ఆరోగ్య పర్యవేక్షకురాలు సుమలత కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విద్యార్థినుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపారు. ఈ శిబిరం ద్వారా విద్యార్థినులు అవసరమైన వైద్య సేవలను పొందడంతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడానికి అవసరమైన అవగాహనను పొందారు. భవిష్యత్తులో ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహించేందుకు కళాశాల కట్టుబడి ఉంది అని ప్రిన్సిపాల్ తెలిపారు.

## సంకీర్ణ ప్రభుత్వాల ద్వారానే ప్రజల హక్కులకు, ప్రజాస్వామ్యానికి రక్షణ









**-హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ జి.హరగోపాల్ -కె.యు. రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రారంభమైన "జాతీయ సెమినార్"**

**వరంగల్, :** దేశంలోని విభిన్న జాతులు, కులాలు, మతాలు, బహుళ సంస్కృతి, సాంప్రదాయాల తో కలిసిమెలిసి జీవిస్తున్న ప్రజల హక్కులకు, ప్రజాస్వామ్యానికి రక్షణ కేవలం సంకీర్ణ ప్రభుత్వాల ఏర్పాటు ద్వారానే సాధ్యమని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ జి.హరగోపాల్ అన్నారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ సెనేట్ హాల్ లో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "భారత సమాజంలో సంకీర్ణ ప్రభుత్వాలు మరియు ప్రజాస్వామ్యం" అనే అంశంపై జాతీయ సెమినార్ రాజానీతీ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ జాతీయ సదస్సుకు ప్రొఫెసర్ జి. హరగోపాల్ కీలకోపన్యాసం చేసి మాట్లాడుతూ నిత్యం ప్రజలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజల జీవితాల్లో మెరుగైన మార్పులు తెచ్చి సమాజాన్ని శాస్త్రీయంగా విశ్లేషిస్తూ ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడమే రాజకీయ పార్టీల ప్రధాన కర్తవ్యంగా ఉండాలన్నారు. చైతన్యయూతమైన ప్రజలు లేకపోతే ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. నేటి రాజకీయ పార్టీలు కార్పొరేట్ శక్తుల ధన ప్రలోభాలకు లోనైఓటర్లను ప్రభావితం చేయటం ప్రజాస్వామ్య ఉనికికి ప్రమాదకరమన్నారు"ఒకే దేశం -ఒకే ఎన్నిక" భిన్నత్వంలో ఏకత్వంతో కూడిన భారతీయ సమాజానికి నష్టకరమన్నారు. రాజకీయ పార్టీల మ్యానిఫెస్టోలు ఓటర్లను ఆకర్షించడానికి ఉపయోగపడుతున్నప్పటికి వాటి అమలులో మాత్రం చిత్తశుద్ధి లోపిస్తోదన్నారు. 1960 దశకం చివరి నుండి దేశంలో ప్రభుత్వాల ఏర్పాటులో ప్రాంతీయ పార్టీల ప్రభావం పెరిగిందన్నారు. 1991 నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలు, గ్లోబలైజేషన్ ప్రభావాలతో సమాజంలో మానవీయ సంబంధాలు కనుమరుగై, మార్కెట్ సంబంధాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సైన్స్ లాంటి కోర్సు లు మార్కెట్ ,కార్పొరేట్ శక్తుల లాంటి వాటిని అభివృద్ధి చేస్తూ బిల్ గేట్స్ లాంటివాళ్ళను ఉత్పత్తి చేస్తే, అసంతృప్తికి లోనైనా వ్యక్తులు బిన్ లాడెన్ లాంటి వ్యక్తులతో ఉగ్రవాదానికి అవకాశం కల్పించింది. అలాంటి ఉగ్రవాద సంస్థలలో మార్పు తీసుకురావడానికి కార్పొరేట్ శక్తులతో ఏర్పడిన అసమాన సమాజాన్ని తొలగించడానికి, మానవీయ శాస్త్రాల ప్రాముఖ్యత మరియు ముఖ్యంగా రాజనీతి శాస్త్ర ప్రాముఖ్యత సైన్స్ శాస్త్రాల కంటే ఎక్కువ ప్రాముఖ్యత కలిగి ఉన్నదని పేర్కొన్నారు. నేటితరం విద్యార్థులు సమాజ అభివృద్ధి బాధ్యతను, ప్రశ్నించేతత్వాన్ని, ప్రజాస్వామిక లక్షణాలను పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గుల్బర్గా యూనివర్సిటీ యాక్టింగ్ వి.సి. ప్రొఫెసర్ జి.శ్రీరాములు మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీలతో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీగా ఉంటాయని, ప్రజల అవసరాల కనుగుణమైన పాలనా అందిస్తేనే ప్రాంతీయ ప్రభుత్వాలకు, సంకీర్ణ ప్రభుత్వాలకు మనుగడ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రత్యేక అతిథిగా ప్రొఫెసర్ వి.రామచంద్రం (కె.యు. రిజిస్ట్రార్), గౌరవ అతిథులుగా ప్రొఫెసర్ టి.మనోహర్( కె.యు. ప్రిన్సిపాల్), ప్రొఫెసర్ జోష్ జార్జ్ (ముంబై యూనివర్సిటీ), డాక్టర్ జి.కృష్ణయ్య (బి.ఓ.ఎస్. రాజనీతి శాస్త్ర విభాగం)లు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ నాగరాజు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సంజీవ్ ,డాక్టర్ లలిత కుమారి, డాక్టర్ విజయ్, డాక్టర్ భాగ్యమ్మ, మరియు పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు. ఇట్లు డాక్టర్ సంకినేని వెంకటయ్య రాజనీతీ శాస్త్రవిభాగాధిపతి కాకతీయ యూనివర్సిటీ.

## సిర్పూర్ పేపర్ మిల్లులో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్ సంజయ్ కుమార్ గారిని కార్మిక సంఘాల నాయకులతో కలిసి మెమోరండం అందించిన సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు





**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, :**సిర్పూర్ కాగజ్ నగర్ లో ఉన్న ఏకైక కంపెనీ పున ప్రారంభం తర్వాత జెకె యాజమాన్యం 2018లో ప్రొడక్షన్ తీసి లాభాలు గడించిన కార్మికులకు రావాల్సిన హక్కులను కాలరాస్తూ యాజమాన్యం కార్మికులపై జులుం చెలాయిస్తోంధని కార్మికులకు ఒక పరిశ్రమలో ఉండాల్సిన కనీస సౌకర్యాలైన క్యాంటీన్ ప్రథమ శికిస్తా కేంద్రము,విశ్రాంతి గది లేకపోవడం ఈరోజు ఉన్నటువంటి ధరలకు అనుగుణంగా వేతనాలు ఆ దిశగా గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించి వేతన ఒప్పంద సవరణలు చేయకపోవడం జీకే యాజమాన్యం కార్మికులు యూనియన్ మాట ఎత్తగానే యూనియన్ ల కోసం మాట్లాడొద్దని మెమోలు జారీ చేయడం మాట్లాడిన వారిని ప్రశ్నించిన వారిని డ్యూటీ నుండి నిర్దక్షిణంగా తొలగించడం ఎవరికి చెప్తారో చెప్పుకోండి మేము చెప్పే విధంగానే పనిచేయాలని హుకుమ్ జారీ చేయడం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులను అధిక మొత్తంలో ఉపాధి కల్పిస్తూ స్థానిక కార్మికులకు ఉపాధి కల్పించకపోవడం కంపెనీలో ఉన్నటువంటి డిపార్ట్మెంట్లను పూర్తిగా కాంట్రాక్టు పద్ధతిగా చేసి కాంట్రాక్టు సిస్టమును ప్రోత్సహించడం వల్ల శాశ్వత కార్మికులు పూర్తిగా తగ్గిపోవడం చాలా ప్రమాదంగా మారుతుందనీ కార్మిక శాఖ కమిషనర్ గారితో విన్నవిస్తూ అతి త్వరలో సిర్పూర్ పేపర్ మిల్లు గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించడమే కార్మికుల సమస్యలకు పరిష్కార మార్గం అని మెమోరండం అందించడం జరిగిందివెంటనే స్పందించిన కార్మిక శాఖ కమిషనర్ గారు సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడి తొందర్లో ప్రక్రియ మొదలు పెడదామని హామీ ఇవ్వడం జరిగింది కార్మిక కమిషనర్ గారికి మెమోరండం అందించిన వారిలో గుర్తింపు సంఘాల నాయకులు తెలంగాణ సిర్పూర్ పేపర్ మిల్స్ ఎంప్లాయిస్ యూనియన్ రిజిస్ట్రేషన్ నెంబర్ 2735 అధ్యక్షులు కొంగ సత్యనారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షులు గోలెం వెంకటేశం, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ గోగల రాములు, బిఎంఎస్ రిజిస్ట్రేషన్ నెంబర్ 53 కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీ వెంకటేశం, ప్రధాన కార్యదర్శి గణపతి, సిర్పూర్ పేపర్ మిల్స్ ఎంప్లాయిస్ యూనియన్ రిజిస్ట్రేషన్ నెంబర్ 1028 అధ్యక్షులు కలికోట రమణయ్య తెలంగాణ సిర్పూర్ పేపర్ మిల్స్ ఎంప్లాయిస్ యూనియన్ 27 35 ప్రధాన కార్యదర్శి సిరిసింగుల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు చిట్టవేణి రాజేష్ యాదవ్ కాపరబోయిన సారంగపాణి కోశాధికారి బండి శ్రీనివాస్ కార్యదర్శి కల్లూరి శ్రీనివాస్ ట్రేడ్ యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ కవితా దినోత్సవం వేడుకలు






**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 21.**

పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లో శుక్రవారం నాడు ప్రపంచ కవితా దినోత్సవం వేడుకలను ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ అధిపతులు శ్రీమతి లీలా సౌమ్య మరియు భాను ప్రవీణ్ మాట్లాడుతూ కవిత్వం మన భావోద్వేగాలను,అను భావాలను, ఆనందాన్ని మరియు బాధలను అందంగా వ్యక్తపరిచే అత్యంత సృజనాత్మకమైన రూపమని, కవిత్వం నిజ జీవితానికి ప్రాణం పోసే ఒక సాహిత్య ప్రక్రియ అని అన్నారు. షేక్స్పియర్, జాన్ కీట్స్, వర్డ్స్ వర్త్, టెన్నిసన్, రవీంద్రనాథ్ ఠాగూర్, ఆర్ కె నారాయణ్, రాజారావు వంటి రచయితలు తమ రచనలలో జీవితం ప్రకృతి ప్రేమ మతం మానవత్వం భగవంతుడు స్వేచ్ఛ వంటి విషయాలను గూర్చి సృజనాత్మకంగా వివరించారని పేర్కొన్నారు. అధ్యక్ష ఉపన్యాసంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి పద్మ ఆంగ్ల భాష ప్రాధాన్యతను, ఉపాధి అవకాశాలను గూర్చి వివరిస్తూ, ఆంగ్ల విభాగ అధిపతులు రచించిన ఆంగ్ల కవితా సంపుటిని ఆవిష్కరించి అభినందించినారు. అనంతరం ఈ కార్యక్రమంలో విద్యార్థులు పి పి టి ద్వారా ఆంగ్ల కవుల జీవితాలను, రచనలను మరియు రాగయుక్తంగా ఆంగ్ల కవితలు ఆలపించిన విధానం ప్రతి ఒక్కరిని విశేషంగా ఆకర్షించినవి. ఆంగ్ల విభాగం అధిపతులు విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసినారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మరియు ఇతర అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగుల పెన్షన్ వెంటనే పెంచాలి

**15 నెలలు గడుస్తున్నా కానీ పెన్షన్ పెంపు ఊసే లేదు.**

**కాంగ్రెస్ ప్రభుత్వానికి దివ్యాంగులు అంటే చిన్న**

**చూపపెన్షన్ పెంచని యెడల రాష్ట్రంలో ఎక్కడికక్కడ**

**రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తాం టీజీడీజెఎసి గౌరవ**

**అధ్యక్షులు దండు శంకర్, అధ్యక్షుడు చిట్టెల సంపత్**



**సిద్దిపేట జిల్లా** :కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ గౌరవ అధ్యక్షులు దండు శంకర్, అధ్యక్షుడు చిట్టెల సంపత్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే దివ్యాంగులకు రూ.4016 పెన్షన్ ను రూ. 6016 కు పెంచుతామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి దివ్యాంగులు అంటే ఇంత నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. గత ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట నిలబెట్టుకొని దివ్యాంగులకు పెన్షన్ పెంచడం జరిగింది. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం దివ్యాంగుల పెన్షన్ ను పెంచకుండా కాలయాపన చేయడం ఎంత వరకు సమంజసం కాదన్నారు. దివ్యాంగులకు పింఛన్ పెంచని యెడల రాష్ట్రంలో ఎక్కడికక్కడ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే దివ్యాంగులకు రూ.4016 పెన్షన్ ను రూ. 6016 కు పెంచుతామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిజిడిజెఎసి గౌరవ సలహాదారులు బొంగోని శ్రీశైలం, ఉపాధ్యక్షులు కేమ్మసారం అశోక్, అరికెలా సత్తయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గూడూరి దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి పిల్లి అంజయ్య, కోశాధికారి గూడూరు బాబు మహిళా విభాగం అధ్యక్షులు లావుడ్య సరిత, ప్రధాన కార్యదర్శి బాలమణి తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు





**తంగళ్ళపల్లి మార్చి 21** తంగళ్ళపల్లి మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రారం భమయ్యాయి. మండల కేంద్రంలోని జడ్పీహె చ్ఎస్ పాఠశాల వద్ద విద్యార్థులతో తల్లిదండ్ర ులు సందడి నెలకొంది. హెడ్ మాస్టర్లు, టీచర్లు హాల్ టికెట్ నెంబర్లు చూడడంలో సహాయప డ్డారు. విద్యార్థులను ఉపాధ్యాయులు క్షుణ్ణంగా పరీక్షించి తర్వాత అనుమతించారు. పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అధి కారులు ఫోన్ నెంబర్లు హెల్ప్ లైన్ నెంబర్లు సైతం ఉంచారు. మండల కేంద్రంలో తంగళ ్ళపల్లి జడ్పీహెచ్ఎస్ మరియు తంగళ్ళపల్లి మై నార్టీ స్కూల్, జిల్లెల్ల లోని ప్రభుత్వ హై స్కూల్ లో పదవ తరగతి పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు 100% హాజరయ్యారు అని ఎంఈఓ రాజు నాయక్ తెలిపారు.

# అధర్మంపై కాంగ్రెస్ విజయం సాధించింది

**ఇకనైనా తంజీమ్ లో మార్పు రావాలిముస్లింల మధ్య విభేదాలు సృష్టిస్తున్న బిఆర్ఎస్ ముస్లింల మధ్య ముస్లింలను గొడవ సృష్టిద్దాం అనుకున్న రాజనర్సు పాలసాయిరాం పూర్తిగా విఫలమయ్యారుతంజీమ్ ఉన్నది ముస్లింల అభివృద్ధి కోసం లేకుంటే బిఆర్ఎస్ నాయకుల అడుగులు వత్తడానికా నిరుపేద ముస్లింల అభివృద్ధి కోసం స్వచ్ఛంద ముందుకు రావాలి పది సంవత్సరాలుగా ఎమ్మెల్సీగా ఉండి ముస్లిం సమాజానికి పట్టించుకోని నాథుడు ఫారుక్ హుస్సేన్ ముస్లింల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమవుతుంది సిద్ధిపేట అభివృద్ధికి కాంగ్రెస్ కట్టబడివుంది 1340 సర్వే నంబర్ లో కొండం సంపత్ రెడ్డి మచ్చ వేణుగోపాల్ రెడ్డి అవినీతి బండారం భయటపెడుతా బిఆర్ఎస్ నాయకులు చేసిన అవినీతిపై చర్చకు సిద్ధమాసహకరించిన పోలీసులకు అధికారులకు కృతజ్ఞతలు రంజాన్ తోఫాలను అందించేందుకు కృషి చేసిన సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం హరికృష్ణకు ధన్యవాదాలు సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్**



**సిద్దిపేట జిల్లా బ్యూ** ఎన్జీవో సంఘాలు ఇచ్చిన నిత్యవసర సరుకులు ఉన్న రంజాన్ తోఫాలను బిఆర్ఎస్ పార్టీ ఇచ్చినట్లుగా ఎన్ని కుట్రలు పన్నినా చివరికి ఆ ధర్మంపై కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ ముస్లింల అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన తన్జీమ్ బిఆర్ఎస్ నాయకుల కాళ్ళు అడుగులు వత్తేలా వ్యవహరించడం మానుకోవాలని అన్నారు. ఇకనైనా తంజీమ్ కమిటీలో మార్పు రావాలని లేదంటే ముస్లిం ప్రజల ఆగ్రహానికి గురిగాక తప్పదు అని అన్నారు. రంజాన్ నెలలో నిరుపేద ముస్లింలకు సేవ సంస్థలు అందిస్తున్న రంజాన్ తోఫాల విషయంలో బిఆర్ఎస్ నాయకులు విభేదాలు సృష్టించే ప్రయత్నం చేశారని అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా నిరుపేద ముస్లింలకు రంజాన్ గిఫ్టులు అందిస్తే మేము స్వాగతిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వల్లే ముస్లింల అభివృద్ధి జరుగుతోంది అని అన్నారు. మరింత అభివృద్ధి జరగాలంటే సేవా సంస్థలు ముందుకు రావాలి అని అన్నారు. సిద్ధిపేట అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు కొండం సంపత్ రెడ్డి మచ్చ వేణుగోపాల్ రెడ్డి లాంటి నాయకులు సిద్ధిపేట లో భూములను కబ్జాలు చేశారని అన్నారు. సిద్ధిపేట పట్టణంలోని 1340 సర్వే నంబర్ లో ప్రభుత్వ భూములను మీరు కబ్జా చేయలేదా అని అన్నారు. అధికారం ఉందని మీరు చేసిన కబ్జాలను త్వరలోనే బండారం బయట పెడతాను అని కబ్జాలపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. రంజాన్ తోఫాలను అందించేందుకు కృషి చేసిన సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జ్ పూజల హరికృష్ణకు ధన్యవాదాలు అని అన్నారు. సహకరించిన పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పేరుపేరునా కృతజ్ఞతలు అన్నారు. ఈ సహకారం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వహాబ్ యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్. ఎన్ ఎస్ యు ఐ డిస్టిక్ ప్రెసిడెంట్ అజ్మత్ ఎన్ఎస్ యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రషాద్. మైనార్టీ పట్టణ అధ్యక్షులు సలీం. అజ్మత్ అలీ జునేద్..

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ కి పాలాభిషేకం



**తంగళ్ళపల్లి మార్చి 21**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం పొందిన సందర్భంగా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మందకృష్ణ మాదిగ కి పాలాభిషేకం చేశారు. ఈ సుదీర్ఘ పోరాటంలో ఎంతోమంది అమరులు అయినా రు అని తెలిపారు. మందకృష్ణ మాదిగ పోరాటమే ఈ వర్గీకరణ బిల్లుకు ఆమోదముద్ర పడేలా చేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సావనపల్లి బాలయ్య, మునిగే శంకర్, గుండు ప్రేమ్ కుమార్, రమేష్, లచ్చయ్య, అక్కనపల్లి బాబు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల** జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ఓటర్ జాబితా సవరణ పై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,జిల్లాలో ఓటర్ జాబితా సవరణ పకడ్బందీగా జరగాలని, ప్రజాస్వామ్య విలువలు నెలకొల్పేందుకు ఓటర్ జాబితా చాలా కీలకమని, సరైన ఓటర్ జాబితాతో ఎన్నికల నిర్వహిస్తే ప్రజాస్వామ్యం నిలబడుతుందని అన్నారు. ఓటర్ జాబితా, పారదర్శకమైన పోలింగ్ సిబ్బంది, ఈవిఎం యంత్రాలు, బ్యాలెట్ ఎన్నికల వ్యవస్థకు కీలకమని కలెక్టర్ అన్నారు. ఎన్నికల సమయంలో కాకుండా ఓటర్ జాబితా సవరణ పై రాజకీయ నాయకుల ప్రతినిధులు ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ జాబితా నుంచి పేర్లు తొలగించే సమయంలో తప్పనిసరిగా నిర్దేశిత మార్గదర్శకాలు పాటించాలని అన్నారు. ఓటరు జాబితాలో డబల్ ఎంట్రీ ల తొలగింపుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా కొంతమందికి ఓట్లు ఉన్నట్లు వస్తున్న ఫిర్యాదులను జాతీయ ఓటర్ సర్వీస్ పోర్టల్ వివరాలు పరిశీలిస్తూ పరిష్కరిస్తామని అన్నారు. ప్రతి సంవత్సరం 4 సార్లు ఓటర్ జాబితా సవరణ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజాప్రతినిధుల చట్టం 1950 సెక్షన్ 31 ప్రకారం ఓటర్ నమోదు సమయంలో తప్పుడు సమాచారం అందిస్తే నేరమని, మోసపూరిత ఉద్దేశాలతో రెండు చోట్ల ఓటు హక్కు కల్గి ఉండే ఓటర్ల వివరాలు ఆధారాలతో అందిస్తే తప్పనిసరిగా విచారించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. మన రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో వేములవాడ, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, వీటి పరిధిలో ఇప్పటివరకు 2 లక్షల 30 వేల 157 మంది పురుష ఓటర్లు, 2 లక్షల 47 వేల 977 మంది మహిళా ఓటర్లు, 38 మంది ఇతరులు మొత్తం 4 లక్షల 77 వేల 182 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ , ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు వ్యయ వివరాలు నిర్దిష్ట సమయంలో నమోదు చేయాలని , లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కోల్పోతారని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరారు. ఓటర్ జాబితా సవరణపై ఎటువంటి సందేహాలు ఫిర్యాదులు సూచనలు ఉన్న తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు రాధాబాయి రాజేశ్వర్ భాజాపా పార్టీ ప్రతినిధి నాగుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సంపత్, భారస పార్టీ ప్రతినిధి రాజన్న, బి.ఎస్.పి పార్టీ ప్రతినిధి రమేష్, సి.పి.ఐ(ఎం) పార్టీ ప్రతినిధి రమణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎలక్షన్ సిబ్బంది రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## కోటి దాటిన వాహనాల పార్కింగ్ (ఆశీలు ) వేలం పాట



**రికార్డు ధరలో దక్కించుకున్న భూక్యా రంగా**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**మార్చి 21.** భద్రాచలం గ్రామ పంచాయతీకి సంబంధించిన వాహనం పార్కింగ్ ఫీజు, గోదావరి రేవు పాట, కొత్త మార్కెట్ లోని మంగళవారం సంత ఆసీలు, చచ్చు రోడ్ షాప్ నెంబర్1,2, పిల్లల పార్కు షాప్ నెంబర్ 2కి 2025-26 ఆర్థిక సంవత్సరం గాను భద్రాచలం గ్రామపంచా యతీలో శుక్రవారం బహిరంగ వేలం నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వేలంలో వాహనాల పార్కింగ్ ఆశీలు కోటి రూపాయల మార్క్ దాటడంతో భద్రాచలంలో వేలం పాట చర్చనీయంశంగా మారింది. గత సంవత్సరం 98 లక్షలకి వెళ్లిన ఆశిలు ఈ సంవత్సరం 1కోటి 20 లక్షలకు భద్రాచలంకి చెందిన భూక్యా రంగా వేలంలో పాల్గొని వాహనాల పార్కింగ్ ఆశీలు ని దక్కించుకున్నారు. కొత్త మార్కెట్ మంగళవారం సంత ఆశీలు ని 3,80,000/- భూక్య రంజిత్ పాడుకొన్నారు. కోర్స చినబాబు దొర ఫెర్రీ 27,25,000, కుప్ప గిరిబాబు, చర్చి రోడ్ షాప్ 1- 1,45,200, కుప్ప గిరిబాబు చర్చి రోడ్ షాప్ 2-1,32000 లక్షలు, రాజనేని మధు చిల్డ్రన్ పార్క్ షాప్ 1, 90,200 రూపాయలకు వేలంలో పాల్గొని దక్కించుకున్నారు.

## పార్టీ కోసం కష్టపడ్డ వారికే పదవులు - మండల మాజీ అధ్యక్షులు ఎండీ ఇమ్రాన్

**కాంగ్రెస్ పార్టీలో ప్రతి కార్యకర్తకు గుర్తింపు అదనపు జిల్లా పబ్లిక్ ప్రాసిక్యుటర్ ఆత్మ రాములుకు ఘనసన్మానం**



**సిద్దిపేట, నంగునూరు** నంగునూర్: కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని ,ఎవరికి ఏ పదవి ఎవరికి ఇవ్వాలో అధిష్టానానికి తెలుసని నంగునూర్ మండల మాజీ అధ్యక్షులు ఎండీ ఇమ్రాన్ అన్నారు. శుక్రవారం నాడు నూతనంగా నియామకమైన జిల్లా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాదుల ఆత్మ రాములును కాంగ్రెస్ పార్టీ తరుపున మండల మాజీ అధ్యక్షులు ఎండీ ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల మాజీ అధ్యక్షులు ఎండీ ఇమ్రాన్ మాట్లాడుతూ ఆత్మ రాములు కాంగ్రెస్ పార్టీలో లో క్రియాశీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు. గతంలో ఎన్ఎస్ యూఐ ,యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలో పని చేశారని గుర్తుచేశారు. న్యాయవాద వృత్తిని విజయవంతంగా కొనసాగిస్తున్నారనీ, అదే సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయపరమైన సలహాలు ఇచ్చారని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ కార్యకర్తలపై పెట్టిన అక్రమ తన వాదనలు వినిపించి, పార్టీ కార్యకర్తలకు ధైర్యాన్నిచ్చారన్నారు. ఆత్మ రాములు సేవలను పార్టీ అధిష్టానం గుర్తించి అదనపు జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించిందనీ, పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు వస్తుందన్నదానికి ఇదే నిదర్శనమన్నారు. త్వరలోనే అధిష్టానం అన్ని నామినేటెడ్ పదవులు ఇస్తుందని, కష్టపడ్డ ప్రతి కార్యకర్త గుర్తింపు ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బోజు రాములు, పోల్ రెడ్డి నగేష్, నవీన్, అభిరామ్, లడ్డు, మహేందర్, శ్రీధర్, బొజ్జ గోపి, రమేశ్ పాల్గొన్నారు

## ముగిసిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ నోడల్ జిల్లా సిద్దిపేట పోటీలు




**సిద్దిపేట జిల్లా**
కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు,క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ కార్యక్రమాలు సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండవ రోజు కొనసాగాయి. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీత సభాధ్యక్షత వహించారు. వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో సిద్దిపేట జిల్లాలో నోడల్ జిల్లాగా ఎంపిక చేశారు. ఈ జిల్లా పరిధిలోకి మేడ్చల్ మల్కాజిగిరి,జనగామ జిల్లాలు వస్తాయి. యూత్ పార్లమెంట్ లో భాగంగా యువత యొక్క అభిప్రాయాన్ని దేశ నిర్మాణంలో ఉపయోగించుకోవాలనే ఉద్దేశం కొద్దీ వీడియో సందేశాన్ని విద్యార్థుల నుంచి ఆహ్వానించగా ఇలా సిద్దిపేట నోడల్ జిల్లా పరిధిలో 800 మందికి పైగా యువతి, యువకులు వీడియో అప్లోడింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అందులో 150 మందిని స్క్రీనింగ్ చేసి ఎంపిక చేసిన వారితో రెండు రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాస్థాయిలో జరిగిన ఈ కార్యక్రమానికి వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే అంశంపైన విద్యార్థినీ విద్యార్థులు తమ తమ అభిప్రాయాలు తెలియజేశారు. అనంతరం విద్యార్థినీ,విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానోత్సవం గావించారు. వీరి నుండి పది మందిని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపిస్తామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీత తెలిపారు. విద్యార్థుల్ని స్క్రీనింగ్ చేయడానికి వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారిని న్యాయ నిర్ణేతలుగా నియమించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్ర యువజన అధికారి ఎం.రంజిత్ రెడ్డి,జిల్లా కో ఆర్డినేటర్ డా.ఎం.శ్రద్దానందం,వైస్ ప్రిన్సిపాల్ డా.పి.అయోధ్య రెడ్డి,ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారులు డా.కే.రాణి, డా.పుణ్యమ్మ,జి.బాలకిషన్, అధ్యాపకులు డా.ఎన్.హరిబాబు, గురుమూర్తి, నాగేశ్వరరావు, కొండల్ రెడ్డి,పద్మ పాల్గొన్నారు.

# అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం - మండలి వద్ద ప్లకార్డులతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన

**హైదరాబాద్,మార్చి21:** 15 నెలల్లోనే లక్షా 50వేల కోట్లు అప్పు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు, రాష్ట్రానికి ఏం మేలు చేసిందో చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. అప్పులపై నాటి బీఆర్ఎస్ పార్టీని విమర్శించి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేస్తున్నదేమిటో అని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు శాసనమండలి ఆవరణలో వినూత్న నిరసన తెలిపారు. అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం అంటూ ప్లకార్డులతో నిరసన వ్యక్తంచేశారు. అప్పులు ఆకాశంలో, అభివృద్ధి పాతాళంలో అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. రూ. లక్ష 58 వేల కోట్ల అప్పు చేసి ఎంతమంది మహిళలకు రూ.2500 ఇచ్చారని ప్రశ్నించారు. రూ.లక్ష 58 వేల కోట్ల అప్పు చేసి ఎంతమంది వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారన్నారు. ఎంత మంది ఆడపిల్లలకు స్కూటీలు ఇచ్చారని, తులం బంగారం ఎంతమందికి ఇచ్చారని నినదించారు. 15 నెలల్లో రూ.1.58 లక్షల కోట్లు అప్పుచేసినా అభిమాత్రం సున్నా అని విమర్శించారు. అనంతరం మండలిలో ప్రతిపక్షనేత మధుసూదనాచారి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. శాసనమండలిలో ప్రశ్నోత్తరాలు రద్దు చేయడం ఖండిస్తున్నామన్నారు. సభలో ప్రజల సమస్యలు చర్చించడం లేదని, కేవలం బిల్లులు ప్రవేశపెట్టడం పాస్ చేయించుకోవడమే జరుగుతున్నదని మండిపడ్డారు. ప్రశ్నోత్తరాల వల్ల ప్రజల సమస్యలు సభ దృష్టికి వచ్చేవన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. తూతూ మంత్రంగా సభను నడిపిస్తున్నరని, పనిగంటలు తగ్గించారన్నారు. సభలో చర్చించే అవకాశం లేకున్నా ప్రజా క్షేత్రంలో పోరాడుతామని స్పష్టం చేశారు. 15 నెలలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ.లక్ష 58 వేల కోట్ల అప్పు చేశామని చెబుతున్నారని, 9 ఏండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు కేవలం 4 లక్షల 17 వేల కోట్లు అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. రేవంత్ రెడ్డి 15 నెలల్లోనే లక్ష 58 వేల కోట్ల అప్పు చేశారని, పదే పదే ప్రజల్లో కేసీఆర్‌ను బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇది సభను, ప్రజలను తప్పు పట్టించడమేమనని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రతి అప్పుకు కరెక్ట్ లెక్కలు ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పులు, ఖర్చులపై శ్వేతపత్రం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌పై ఈ రోజు ప్రభుత్వం చేసిన అప్పులను ఎండగడుతామన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి(7.57%)కేటాయింపు తీవ్ర అన్యాయం

**ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేటటువంటి బడ్జెట్**
**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామ్ చరణ్**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

రాష్ట్ర బడ్జెట్లో ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రామ్ చరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ విద్యా రంగం అభివృద్ధికి నోచుకోని విద్యార్థి వ్యతిరేక బడ్జెట్గా ఉందన్నారు. విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని కొఠారి కమిషన్ చెప్పగా ఇటీవలే కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినటువంటి కనీసం 15 శాతం నిధులు కూడా కేటాయించలేదన్నారు. ప్రభుత్వ విద్యారంగం సంక్షోభంలో ఉన్నటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో కేటాయించబడినటువంటి బడ్జెట్ విద్యాసంస్థలలో కనీస సౌకర్యాలు కల్పనకు, విద్యారంగం అభివృద్ధికి, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నటువంటి గురుకులాలు, ప్రభుత్వ విద్యాసంస్థలకు సొంత భవనాలు నిర్మాణానికి, కాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయడానికి సరిపోదన్నారు. విద్యారంగానికి 7.57% బడ్జెట్ కేటాయించడం అంటే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అన్యాయం చేయడమే అని అన్నారు. కావున బడ్జెట్ ని సవరించి అభివృద్ధికి నోచుకునే నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేని పక్షంలో విద్యార్థులతో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బోదేబోయిన సాయి, హైస్కూల్ నాయకులు స్వాతి, కల్పన, రాజేశ్వరి, వాణి, కృష్ణవేణి, చరణ్, శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు

# అసమర్ధ కాంగ్రెస్ పాలన వలన గోదావరి నది ఎండిపోయింది

**రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**సిద్దిపేట జిల్లా :** సాధ్యం కానీ హామీలు ఇచ్చి అబద్ధపు పునాదులపై ఏర్పడిందే కాంగ్రెస్ ప్రభుత్వమని రామగుండం మాజీ శాసనసభ్యుడు,పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. గోదావరి కన్నీటి గోస పేరుతో గత ఐదు రోజులుగా మహా పాదయాత్ర చేపట్టిన ఆయన శుక్రవారం సిద్దిపేటకు చేరుకున్నారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని రెడ్డి సంక్షేమ భవనంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు అమలుకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి గత బిఆర్ఎస్ ప్రభుత్వం పైన తప్పుడు ప్రచారం చేసి అబద్ధపు పునాదుల పైన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని విమర్శించారు.గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం,మేడిగడ్డ ప్రాజెక్టులు కుంగాయని అబద్ధం ప్రచారం చేసి ఇప్పుడు రైతులకు, ప్రజలకు సాగు,తాగునీరు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు.నీళ్లు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దని మాజీ సీఎం కేసీఆర్ మిషన్ కాకతీయ ద్వారా పునరుద్ధరణ చేశారని,ప్రతి ఎకరాకు నీళ్లు అందాలనే గొప్ప సంకల్పం చేశారన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణ దశను మార్చిన అపర భగీరథుడు కేసీఆర్ అని అన్నారు.కేసీఆర్ కు మంచి పేరు రాకుండా కాళేశ్వరం ప్రాజెక్టు ను ఎండబెట్టారని గోదావరి నది 365 రోజులు నాడు సజీవంగా ఉండేదని ఇప్పుడు అసమర్థ కాంగ్రెస్ పాలన వల్ల గోదావరి నది ఎండిపోయిం ద న్నారు.అందుకే ఎండిపోయిన గోదావరి నుంచి 180 కి.మీ పాదయాత్ర చేపట్టామని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలన్నాం ‌ు.నాడు ఉన్న గోదావరి లాగా నీళ్లు రావాలని, లేకపోతే మూకుమ్మడిగా ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమ ంలో బీఆర్ఎస్ స్థానిక నాయకులు కోండం సంపత్ రెడ్డి,తిరుమల్ రెడ్డి పాల్గోన్నారు..

# జర్నలిస్టులకు ఉచితంగా ఇంటి స్థలం ఇవ్వాలి

**అవసరమైతే జర్నలిస్టు లతో కలిసి స్థలాన్ని ఆక్రమిస్తాంసిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లుజర్నలిస్టు ల నిరసన కార్య క్రమానికి సంఘీభావం తెలిపిన సిపిఎం**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

కొత్తగూడెం జర్నలిస్టు లకు ఎటువంటి షరతులు లేకుండా పూర్తిగా ఉచితంగానే ఇండ్ల స్థలం ఇవ్వాలని, అవసరమైతే జర్నలిస్టు లతో కలిసి స్థలాన్ని ఆక్రమిస్తా మని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని గంగాబిషన్ వస్తే ఏరియాలో జర్నలిస్టులో కేటాయించిన స్థలం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్న జర్నలిస్టుల టెంటు వద్దకు సిపిఎం నేతలు వెళ్లి సంఘీభావం తెలిపారు. అనంతరం మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు ఉచితంగా వేలాది ఎకరాలు ఇస్తున్నాయి. కానీ, ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోగా ఇచ్చిన స్థలాన్ని కూడా కేటాయించడం లో మీనమేషాలు లెక్కిస్తుందని అన్నారు. వారికి కేటాయించిన స్థలంలో జర్నలిస్టులు ఇలా రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేయడం దురదృష్టకరం అని అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా ఈ రోజు న్యాయమైన డిమాండు కోరుతుంటే పట్టించుకోకపోవడం పై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని, లేని పక్షంలో జర్నలిస్టులతో కలిసి స్థలాన్ని అక్రమిస్తామని హెచ్చరించారు. భవిష్యత్తులో జర్నలిస్టు లు చేపట్టబోయే ప్రతీ కార్యక్రమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన వారిలో సిపిఎం కొత్తగూడెం పట్టణ కార్యద ర్శిలిక్కి బాలరాజు, జిల్లా నాయకులు భూక్యా రమేష్ పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయ సాధనకై నేటి యువత నడుంబిగించాలి

**23 న కాగడాల ప్రదర్శన లో యువకులు పాల్గొనాలనీ పిలుపుభూక్యా రమేష్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

యువకిశోరం, స్వాతంత్ర సమరయోధుడు, నేటి యువతకు రోల్ మోడల్ అయిన షహీద్ భగత్ సింగ్ 94వ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఎం హనుమాన్ బస్తీ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సీపీఎం నాయకులు గూగులోత్ సక్రం అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు భూక్య రమేష్ మాట్లాడుతూ నాటి బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారత ప్రజల ప్రజాస్వామ్య పద్ధతులకు రక్షించాలని లౌకిక భారతదేశాన్ని బ్రిటిష్ చెరసాలల నుండి కాపాడాలని కోరుతూ అనేక పోరాటాలు తనదైన శైలిలో నిర్వహించి నేటి యువతరానికి దిక్సూచిగా నిలిచిన భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ప్రతి యువకుడు నడుం బిగించాలని లౌకిక ప్రజాస్వామ్య దేశాన్ని మతోన్మాద కబంధ హస్తాల నుండి రక్షించాలని ఆయన అన్నారు స్వాతంత్ర పోరాటంలో ముగ్గురు యువకిశోరాలను భగత్ సింగ్, రాజగురు ,సుఖదేవ్ లను బ్రిటిష్ ప్రభుత్వం ఉరికంబాన్ని ఎక్కించే ప్రజలకు దూరం చేయాలనే ఆలోచనతో ఉరిశిక్ష విధించినటువంటి ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం దానికి వెరవకుండా, భయపడకుండా ఉరికంబాన్ని చిరునవ్వుతో ముద్దాడిన ముగ్గురు యువకిశోరాల మరణం నాటి యువతరానికి స్ఫూర్తినీ రగిలించి లక్షలాదిమంది యువకులు స్వాతంత్ర పోరాటంలో పాల్గొనే విధంగా చేశారు. అదే స్ఫూర్తితో నేడు బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అలంబిస్తూ ప్రజల మధ్యన చిచ్చు పెడుతూ మతోన్మాదుల విధానాలకు ఎండగట్టి , ప్రజా ఉద్యమం లో ప్రతి ఒక్క యువకుడు దేశ రక్షణ కోసం ఉద్యమించాలని అవసరమైతే మరో స్వతంత్ర పోరాటానికి నడుంబించాలని ఆయన కోరారు. 23వ తేదీన కొత్తగూడెం పట్టణంలో యువకులతో భారీ కాగడాల ప్రదర్శన సూపర్ బజార్ సెంటర్లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు ఈ సభలో అత్యధిక మంది యువకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎన్,ఎస్ రాజు, గుగులోత్ సక్రం, వై వెంకటేశ్వరరావు, బాబురావు రాజారాం, రామకృష్ణ, గిరి వేణు ,అల్తాఫ్, అయూబ్ , శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ఓయూలో వివాదంపై ముఖ్యమంత్రి స్పందించాలి : ఓయూ విద్యార్థి సంఘాల జేఏసీ



**ఉస్మానియా యూనివర్సిటీ :** ఉస్మానియా యూనివర్సిటీలో గత కొంతకాలంగా కొనసాగుతున్న వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించాలని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. సమస్యలపై అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోవడంలేదని, రాష్ట్ర ప్రభుత్వం సమస్యలపై చొరవ చూపించాలని కోరారు. వివిధ సమస్యలపై ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో జేఏసీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు.అనంతరం విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. 2018 పీహెచ్‌డీ పరిశోధక విద్యార్థులు థీసిస్ సబ్‌మిషన్ గడువు పొడిగించాలని కోరారు. 2017 పీహెచ్‌డీ స్కాలర్స్ థీసిస్ సబ్‌మిషన్‌కి వన్ టైమ్ ఛాన్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నూతన పీహెచ్‌డీ నోటిఫికేషన్ లో సీట్ల సంఖ్య పెంచాలని అన్నారు. యూనివర్శిటీలోని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఓయూలో ఉద్యమాలను నిషేధిస్తూ ఇచ్చిన సర్క్యులర్‌ను బేషరతుగా వాపస్ తీసుకోవాలని హితవు పలికారు. వీటిపై గత కొన్ని రోజులుగా విద్యార్థులు విన్నవిస్తుంటే యూనివర్సిటీ యంత్రాంగం ఏమి పట్టనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సమస్యలు పరిష్కరించాలని అడిగిన దివ్యాంగ విద్యార్థులపై కేసులు నమోదు చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సిన ప్రభుత్వం, యూనివర్సిటీ యంత్రాంగం దానికి విరుద్ధంగా నియంతృత్వ విధానాల అమలకు కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. దానిలో భాగంగానే రాజ్యాంగ విరుద్ధంగా, విద్యార్థుల హక్కులు కాలరాసే విధంగా సర్క్యులర్ విడుదల చేసారని మండిపడ్డారు. ఎన్ని నిర్బంధాలు విధించినా ఉస్మానియా విద్యార్థి లోకం మడమ తిప్పదని, బరిగీసి పోరాడుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర బడ్జెట్లో ఉస్మానియా యూనివర్సిటీకి రూ. వెయ్యి కోట్లు కావాలని విద్యార్థులు, ఆచార్యులు ప్రభుత్వాన్ని కోరుతుంటే ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మాత్రం పదవి కాపాడుకోవడానికి తక్కువ కేటాయింపులకు కూడా భజన చేయాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. తక్షణమే విద్యార్థులు కోరుతున్న అంశాలకు పరిష్కారాలు చూపాలని, అప్రజాస్వామిక సర్క్యులర్ ను రద్దు చేసి ఓయూ ప్రతిష్ఠను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలఓయూ విద్యార్థి సంఘాల జేఏసీ నేతలు ఎస్ నాగేశ్వర రావు, ఎన్.సుమంత్ (జార్జిరెడ్డి పీడీఎస్‌యూ), కొమ్ము శేఖర్ (ఎంఎస్ఎఫ్), జంగిలి దర్శన్ (డీబీఎస్ఏ), వలిగొండ నరసింహ (టీపీ జేఏసీ), వేదాంత మౌర్య (ఎస్ఎస్ఏ), చేరాల వంశీ, (జెఎస్ఏ), ఎస్.అంజి (జార్జిరెడ్డి పీడీఎస్‌యూ) తదితరులు పాల్గొన్నారు.

# ఎపిలో డ్రగ్స్, మెడికల్ షాపులపై దాడులు

**విజయవాడ,మార్చి21:**ఆంధ్రప్రదేశ్ లో మెడికల్ షాపులు, ఏజెన్సీలపై డ్రగ్ ఇన్స్పెక్టర్లు, విజిలెన్స్, పోలీస్ అధికారులు దాడులు నిర్వహించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మెడికల్ ఏజెన్సీలు మందుల షాపులపై విజిలెన్స్, డ్రగ్ ఇన్స్పెక్టర్లు, ఈగల్ బృందాలు తనిఖీలు చేపట్టాయి. మందుల నాణ్యత, రికార్డులను అధికారులు పరిశీలించారు. విజిలెన్స్ ఎస్పీ ఎం.స్నేహిత, డ్రగ్స్ ఏడి నాగమణి రాజమండ్రి తిరుమల శ్రీనివాస్ మెడికల్ ఏజెన్సీలో ఆకస్మిక తనిఖీలు చేశారు. మెడికల్ గా ఒకే మోతాదులో వినియోగించే సిరఫ్, ఇంజక్షన్లు మత్తు మందులను కొంతమంది యువత అక్రమంగా వినియోగిస్తోంది. ఈ నేపథ్యంలో డీజీపీ ఆదేశాలతో మెడికల్ షాపులలో నాలుగు ప్రత్యేక బృందాలు ఆకస్మిక తనిఖీలు చేపట్టాయి. రాజమండ్రిలో డాక్టర్ ప్రిస్కిప్షన్ లేకుండా తిరుమల ఏజన్సీలో విక్రయిస్తున్న ట్రమడాలు మత్తుమందు 255 ఇంజక్షన్లను విజిలెన్స్ ఎస్పీ స్నేహిత పట్టు-కున్నారు. యువత కొంతమంది తప్పుడుగా వైద్యం కోసం వినియోగించే మత్తు కలిగించే మెడిసిన్స్ ను విరివిగా వాడుతున్నట్టు సమాచారం. అందుకే డిజీపీ ఆదేశాలతో జిల్లాలో 16 చోట్ల దాడులు చేస్తున్నామని తెలిపారు. వైద్యుల ప్రిస్కిప్షన్ లేకుండా మెడికల్ ఏజెన్సీలో, మెడికల్ షాపులలో ట్రమాడాల్ ఇంజక్షన్లు, మత్తు కలిగించే సెరఫ్ లు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 100 బృందాల ఆధ్వర్యంలో ఆపరేషన్ గరుడ నిర్వాహిస్తున్నామని ఈగల్ టీమ్ ఐజీ రవికృష్ణ తెలిపారు. గుణదల మెడికల్ షాప్ లో ఆకస్మిక దాడులు చేశారు. ప్రిస్కిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తున్న మెడికల్ షాపులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతి లేని మందులు విక్రయించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రిస్కిప్షన్ మీద అమ్మవలసిన మందులు మాత్రమే మందుల షాపులో విక్రయించాలి.

# డిగ్రీ, పీజీ కాలేజీలకు తక్షణమే బకాయిలు చెల్లించాలి.. లేదంటే సెమిస్టర్ పరీక్షలు నిర్వహించబోం

**ఉస్మానియా యూనివర్సిటీ :** తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (టీపీడీపీజీఎంఏ) రాష్ట్ర ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేసింది. తమకు రావలసిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, లేనిపక్షంలో వచ్చే నెలలో నిర్వహించబోయే డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను నిర్వహించబోమని హెచ్చరించింది. ఈ మేరకు ఓయూ అధికారులకు



అసోసియేషన్ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.. తమకు నాలుగేళ్లుగా ఫీజు బకాయిలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. విద్యార్థుల నుంచి ఎటువంటి ఫీజులు వసూలు చేయవద్దని, ఆర్టిఎఫ్ ద్వారా ప్రభుత్వమే ఫీజులు చెల్లిస్తుందని గతంలో చెప్పారని గుర్తు చేశారు. దానిని అనుసరించి విద్యార్థులకు ఉత్తమ బోధన గావిస్తూ అప్పులు చేసి, ఆస్తులు అమ్మి తాము బతుకుతూ తమతోపాటు ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న యాజమాన్యాలు ఇప్పుడు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని వివరించారు. భవన యజమానుల అద్దె వేధింపులు, వేతనాల కొరకై ఉద్యోగుల ఒత్తిడి, వారి సహాయ నిరాకరణ ఇవన్నీ కాకుండా రోజువారి ఖర్చులకు మరింత సొమ్ము అవసరం పడడంతో ఎంతో కష్టపడాల్సి వస్తుందని చెప్పారు.గతేడాది మార్చి నుంచి ఎన్నో పర్యాయాలు అధికారులు, నాయకులకు తమ గూడు వెళ్ళబోసుకున్నప్పటికీ ఫలితం రాలేదని చెప్పారు. తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (టీపీడీపీజీఎంఏ) రాష్ట్ర ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేసింది. తమకు రావలసిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, లేనిపక్షంలో వచ్చే నెలలో నిర్వహించబోయే డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను నిర్వహించబోమని హెచ్చరించింది.ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో దసరా సెలవుల అనంతరం (అక్టోబరు 14 నుంచి) యాజమాన్యాలు కళాశాలలను తెరవలేకపోయారని పేర్కొన్నారు. దాంతో 17న పేరుకు కొన్ని బకాయిలను విడుదల చేశారని అన్నారు. కనీసం 20 శాతం బకాయిలు కూడా విడుదల చేయకుండా కళాశాలలు ఎలా నడపాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వచ్చే నెల 8వ తేదీ నుంచి నిర్వహించబోయే డిగ్రీ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను నిర్వహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సీతారాంరెడ్డి, జనరల్ సెక్రెటరీ నరసింహ యాదవ్, నాయకులు పరమేశ్వర్, నాగయ్య, రామారావు, రమేష్ గౌడ్, రామ్ రెడ్డి, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# జగన్నాథపురం పెద్దమ్మగుడి పాలకమండలి ఎంపికపై గ్రామస్తుల నిరసన



**పాల్వంచ, మార్చి 21 :** పాల్వంచ మండలంలోని జగన్నాథపురం, కేశపురం గ్రామాల మధ్య గల ప్రసిద్ధి చెందిన శ్రీ కనకదుర్గ అమ్మవారి (పెద్దమ్మతల్లి ) దేవాలయం కమిటీని ఇటీవల ప్రభుత్వం ( దేవాదాయ ధర్మాదాయ శాఖ ) ఎంపిక చేసింది. కాగా ఈ కమిటీ నిర్మాణంపై గ్రామస్తులు శుక్రవారం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతూ నిరసన తెలిపారు. పెద్దమ్మ తల్లి నీ బిడ్డలకి నువ్వే న్యాయం చేసి ఆదుకోవాలి అమ్మ అంటూ కేశవాపురానికి చెందిన గంధం నరసింహారావు ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లికి వినతి పత్రాన్ని సమర్పించారు.పాల్వంచ మండలం కేశవాపురం- జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం నూతన కమిటీలో స్థానికులకు అవకాశం కల్పించలేదంటూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ ర్యాలీగా వెళ్లి అమ్మవారి గుడిలో వినతిపత్రం సమర్పించారు. ఈ కమిటీ ఎంపిక ఓ మంత్రి కనుసన్నల్లోనే జరుగడంపై గ్రామస్తుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుంది. దీన్ని జీర్ణించుకోలేని గ్రామస్తులు కమిటీ ఎంపికను తప్పుపడుతూ వినూత్న రీతిలో తమ ఆవేదనను ఎల్లగక్కుతూ గ్రామస్తులు 1960 సంవత్సరం కంటే ముందునుంచి అనేక ఏళ్లుగా అమ్మవారి సేవలో ఉంటూ దేవాలయ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాంటిది ఇప్పుడు నూతన పాలకమండలిలో స్థానికులను విస్మరించి కొత్తవారిని తీసుకోవడం ఏంటంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు తమకు జరిగి అన్యాయాన్ని గమనించి, స్థానికులకు న్యాయం చేయాలని కోరారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నాలుగుసార్లు గెలిచి ఏం లాభం.

**బడ్జెట్ కాపీలు చదివి మాట్లాడాలి.జిల్లాకు కేటాయింపులు తెలుసుకో.గంగులకు కాంగ్రెస్ నేత పురుమల్ల సూచన**



**కరీంనగర్, మార్చి 21** వరుసగా నాలుగు సార్లు గెలిచానని గొప్పలు చెప్పుకోవడం కాదు .. బడ్జెట్ లో ఏ జిల్లాకు ఎన్ని నిధులు కేటాయిస్తారో తెలుసుకున్న తర్వాత స్పందించాలని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి పురుమల్ల శ్రీనివాస్ స్పష్టం చేశారు. రాష్ట్ర బడ్జెట్ పై కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేసిన విమర్శలను ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో తిప్పికొడుతూ బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత మరుసటి రోజు సెలవు దినం బడ్జెట్ కాపీలను పూర్తిగా చదివి అవగాహన చేసుకోవడానికేనని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పదేళ్ళ పాలనలో రాష్ట్రం అవినీతి మయంగా మారిందన్న విషయం మరిచిపోవద్దన్నారు. అన్ని రంగాలకు తగిన ప్రాధాన్యతనిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నిధులను కేటాయించారని అన్నారు. బడ్జెట్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు నిధులు కేటాయించారని.. కావాలంటే మరోసారి చదువుకోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు 2685 కోట్ల కేటాయించారని... శ్రీపాద ఎల్లంపల్లి, ఎస్సారెస్పీ ఫ్లడ్ కెనాల్ కు రూ.548 కోట్లు కేటాయించారని.. ఉమ్మడి జిల్లాకు సంబంధించినవి కావా అని ప్రశ్నించారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కింద 101 కోట్లు కేటాయించారని... శాతవాహన యూనివర్సిటీకి 35 కోట్లు కేటాయించారని.. ఇవి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో లేవా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. బడ్జెట్ లో రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు విద్య, సాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట వేసిందన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తిచేసేందుకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు. గత ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అక్కరకు రాకుండా పోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం దాని మరమ్మత్తుల కోసం 2685 కోట్లు బడ్జెట్లో కేటాయించిన సంగతి తెలుసుకోవాలని ఆయన సూచించారు. ప్రపంచంలోనే అద్భుత ప్రాజెక్టు కట్టామని గొప్పలు చెప్పుకున్న టిఆర్ఎస్ నాయకుల అవినీతి వల్లే కాళేశ్వరం నిరుపయోగంగా మారిందన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి రూ.249 కోట్లు, ఎస్సారెస్పీ వరద కాల్వకు రూ.299 కోట్లు కేటాయించిందన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు కేటాయించిన నిధులతో పెండింగ్ లో ఉన్న స్టేజీ 2 పనులు పూర్తయ్యే అవకాశ ముందన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు స్టేజ్ టు ఫేజ్ వన్ పనులు త్వరితగతిన పూర్తిచేసి కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల్లో 1.51,400 ఎకరాలకు నీరందించే లక్ష్యంతో ఈ నిధులు కేటాయించారని పురుమల్ల శ్రీనివాస్ వివరించారు. గత సర్కార్ హయాంలో నిధుల్లేక నిర్లక్ష్యానికి గురైన శాతవాహన యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం రూ.35 కోట్లు కేటాయించిందని...ఇప్పటికే ఈ యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కాలేజీ, లా కాలేజీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేశారన్న విషయం తెలుసుకోవాలన్నారు. యూనివర్సిటీ పరిధిలో ఎంఫార్మసీ కోర్సుకు కూడా అనుమతులు లభించాయన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టు ఈ నెలాఖరుతో ముగియనున్నదని... ఈ ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ గా 101 కోట్లు కేటాయించిందన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టు పరిధిలో ఇంకా 14పనులు నిర్మాణంలో ఉన్నందున వాటిని పూర్తి చేసేందుకు ఈ నిధులు వినియోగిస్తారన్నారు. అలాగే స్పోర్ట్స్ స్కూల్ కు 20 కోట్లు కేటాయించారన్నారు. కనీస సౌకర్యాలు లేక అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులకు బడ్జెట్ ఊరటనిస్తున్న విషయం తెలియదా అని ఆయన నిలదీశారు. పొన్నంను విమర్శించే స్థాయి లేదు...తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నాడు ఎంపీగా ఉద్యమించి .. నేడు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గురించి మాట్లాడే అర్హత, స్థాయి, రెండూ గంగుల కమలాకర్ కు లేవని పురుమల్ల శ్రీనివాస్ స్పష్టం చేశారు. బీసీ సామాజికవర్గానికి మేలు జరగాలనే ఏకైక లక్ష్యంగా కులగణన సర్వేను, బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదింపజేయడంలో పొన్నం ప్రభాకర్ ముఖ్య భూమిక పోషించారని వివరించారు. మంత్రిగా ఐదేళ్ళు ఉన్న గంగుల కమలాకర్ ఏనాడైనా తన శాఖ గురించి మాట్లాడారా అని నిలదీశారు. బీసీల కోసం నిరంతరం తపించే పొన్నం ప్రభాకర్ ను విమర్శిస్తే సూర్యునిపై ఉమ్మేసినట్లే అవుతుందని ఆయన తేల్చిచెప్పారు. బడ్జెట్ లో బీసీ సంక్షేమానికి 11405 కోట్లు కేటాయించారని గుర్తు చేశారు. గత సంవత్సరం 9200 కోట్లు కేటాయించగా ఈసారి కేటాయింపులు పెరిగాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పక్షపాతి అని ఆయన స్పష్టం చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం బీసీలపై వివక్ష చూపడం వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు న్యాయం చేసే పనిలో ఉందని ఆయన వివరించారు.

## వ్యాపారస్తులు ఎంఆర్పి కన్నా అధిక ధరలకు అమ్మితే జరిమానాలు తప్పవు : పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు పిల్లి యజ్ఞ నారాయణ





**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:**-పల్నాడు జిల్లా జిల్లా నరసరావుపేటలో లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ ఎన్.శివశంకర్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పిల్లి యజ్ఞ నారాయణతో కలిసి నరసరావుపేట బస్టాండులోని కూల్ డ్రింక్ షాపులు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కొందరు వ్యాపారస్తులు కూల్ డ్రింక్ బాటిల్ మీద ఉన్న ధర కన్నా ఎక్కువగా వసూలు చేస్తున్నందున కేసులు రాశారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పిల్లి యజ్ఞ నారాయణ మాట్లాడుతూ దయచేసి జిల్లా వ్యాప్తంగా వున్న వ్యాపారస్థులు ఏ వస్తువునూ ఏం.ఆర్.పి. కన్నా ఎక్కువ అమ్మవద్దని, అమ్మటం నేరమని, జిల్లాలో ఏం.ఆర్.పి. కన్నా ఎక్కవకు అమ్ముతున్న షాపులపై ఆకస్మిక తనిఖీలు చేసి కేసులు రాయడం జరుగుతుందని అందులో భాగంగా నరసరావుపేట బస్టాండ్ లో లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ కేసులు రాయటం జరిగిందని, మారలా బస్టాండ్ లోని వ్యాపారస్థులు ఏం.ఆర్.పి. కన్నా ఎక్కువ అమ్మినట్లు ఫిర్యాదులు వస్తే జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వారి షాపు సీజ్ చేయించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ దాడులలో ఏ.పి. వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంస్థ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు, ఉప కార్యదర్శి కే.కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## సోషల్ మీడియా మండల కన్వీనర్ కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ గజ్జల



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:**-నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామంలో నకరికల్లు మండల వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా కన్వీనర్ షేక్ నాగుల్ మీరా కుటుంబాన్ని కలిసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి.సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా యాక్టివిస్టులపై అన్యాయంగా కేసులు పెడుతూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా యాక్టివిష్టులకు అండగా ఉంటానని నాగూర్ మీరా కుటుంబానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పడాల శివారెడ్డి మండల కన్వీనర్ రాఘవరెడ్డి వైస్ ఎంపీపీ షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీ సర్క్యులర్ నీ వెనక్కి తీసుకోవాలి

**హైదారాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం ఆపివేయ్యాలిఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్**




**కరీంనగర్, మార్చి 21** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో మెయిన్ గేట్ ముందు (హెచ్ సి యూ) భూముల వేలం అపియాలని, ఉస్మానియా యూనివర్సిటీలో సర్క్యులర్ వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్లకార్డు లతో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ సర్క్యులర్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి కోసం ధర్నాలు, నిరసనలు చేయకూడదు అని యూనివర్సిటీ వద్ద ఎలాంటి కార్యక్రమాలు చేయవద్దని సర్క్యులర్ జరివేయడం సిగ్గుచేటని వారు అన్నారు. విశ్వవిద్యాలయలు ఉద్యమాలకు పుట్టినిల్లు, తెలంగాణ ఉద్యమంలో క్రియ శీలకం ఉస్మానియా అలాంటి విద్యార్థి ప్రాంగణంలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్ట వద్దు అని ఆంక్షలు విధించడం ఏమాత్రం సమంజసం అని రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు. వైస్ ఛాన్సలర్ కుమార్ ఇలాంటి విధానాలను మానుకోవాలని విద్యార్థుల పక్షాన హెచ్చరించారు. అదే విధంగా హైదరాబాద్ విశ్వవిద్యాలయం భూములను అక్రమంగా కాంగ్రెస్ ప్రభుత్వం 400ఎకరాల యూనివర్సిటీ భూములను వేలం వేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆపివేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ప్రభుత్వ భూములను ఇలా పెట్టుబడి దారులకు అమ్ముకుంటూ పోతే రాష్ట్రానికి ఏమి మిగలదని అలాంటి ప్రక్రియను ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. యూనివర్సిటీ ల అభివృద్ధి అంటే విద్యార్థుల ఆస్తులను లాక్కోవడమా? ప్రశ్నించే వేదికలు ఉండకుండా వ్యవహరించడమా? కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు హామీలను, పూర్తిగా మరిచిపోయి నేడు నిరంకుశ పాలన పాటిస్తుంది. ప్రగతి భవన్ గేట్లు కంచేలను తీసివేసిన ప్రభుత్వం నేడు విద్యార్థి ఉద్యమాల గడ్డ పైన ఆంక్షలు పెట్టి సర్క్యులర్ నీ తీసుకురావడం మూర?త్వం. వెంటనే ఉస్మానియా యూనివర్సిటీ లో సర్క్యులర్ వెనక్కి తీసుకోవాలని మరియు సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ భూముల వెలన్ని ఆపివేయాలని హెచ్చరించారు లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం అవుతూ, యూనివర్సిటీల కు మద్దతుగా స్థానిక యూనివర్సిటీల వద్ద దీక్షలకు దిగుతాం అని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దాడి మహేష్, భాష, వసంత్, దీక్షిత్, మల్లేష్, ప్రవీణ్,ప్రేమ్, శ్రీ హరి, దత్తు, వంశీ, భార్గవిపాల్గొన్నారు.

## పోలీసు కస్టడీకి చిలకలూరిపేట వైసీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ దొడ్డా రాకేష్ గాంధీ

**హత్యాయత్నం కేసులో అరెస్ట్ అయిన చిలకలూరిపేట వైసీపీ సోషల్ మీడియా ఇన్చార్జ్ దొడ్డా రాకేష్ గాంధీని 48గంటల పాటు పోలీస్ కస్టడీకి అనుమతించిన చిలకలూరిపేట న్యాయస్థానం.**



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:**-చిలకలూరిపేట వైసీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ దొడ్డా రాకేష్ గాంధీ సోషల్ మీడియాలో హత్యాయత్నం, బెదిరింపులకు పాల్పడిన కేసులో వాద ప్రతివాదనల అనంతరం నిందితుడి బెయిల్ పిటిషన్ కొట్టివేసి కస్టడీకి అనుమతించిన న్యాయస్థానం.ఈ కేసులో నిందితుడి తరపున మాజీ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదించగా, ప్రాసిక్యూషన్ తరపున సీనియర్ ఏపీపీ అయిన ఎస్ఎస్ సుకుమార్ గారు వాదనలు వినిపించారు. వాద ప్రతివాదనల అనంతరం నిందితుడు తరపున మాజీ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి పెట్టుకున్న బెయిల్ పిటిషన్ను కొట్టివేసి ప్రాసిక్యూషన్ తరపున వాదించిన ఎస్ఎస్ సుకుమార్ గారి వాదనలను అంగీకరిస్తూ నిందితుడిని 48 గంటల పాటు చిలకలూరిపేట న్యాయస్థానం పోలీస్ కస్టడీకి అనుమతించింది. ఈరోజు, రేపు శ్రీకాకుళం సబ్ జైల్లో ఉన్న నిందితుడిని పోలీస్ కస్టడీకి తీసుకొని 48 గంటల పాటు చిలకలూరిపేట పట్టణ పోలీస్ స్టేషన్లో పోలీసు వారు నిందితుణ్ణి విచారించనున్నారు.

# వరంగల్, హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు మరియు హనుమకొండ జిల్లా వ్యవసాయ శాఖ వారు సంయుక్తంగా ఋణ మార్పిడి






**వరంగల్, :** అవగాహన హనుమకొండ న్యాయ సేవాసదనంలో సదస్సును నిర్వహించడం జరిగింది.ఈ సదస్సులో వరంగల్, హనుమకొండ జిల్లాల కార్యదర్శులు ఎం.సాయి కుమార్, క్షమాదేశ్ పాండే మరియు హనుమకొండ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎం.శ్రీనివాస్, బ్యాంకు అధికారులు, వేర్వేరు రైతు సంఘాల అధ్యక్షులు మరియు రైతులు పాల్గొన్నారు.ఈ అవగాహన సదస్సులో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి మాట్లాడుతూ యం.సాయి కుమార్ "ప్రైవేట్ వ్యక్తులు, సంస్థల నుంచి తీసుకున్న రుణభారం తగ్గాలంటే బ్యాంకుల నుంచి తక్కువ వడ్డీకి రుణాలు తీసుకుని లబ్ది పొందాలని సూచించారు. రైతులు తమ ప్రైవేట్ అప్పుల గురించి బ్యాంకులకు సమాచారం ఇవ్వాలని, తద్వారా వారి ఆర్థిక పరిస్థితిని అంచనా వేసి తక్కువ వడ్డీకి వ్యవసాయ రుణాలు ఇస్తారన్నారు. దీంతో పాత ప్రైవేట్ అప్పు లను పూర్తిగా తీర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. బ్యాంకుల నుంచి తీసుకున్న అప్పును తక్కువ వడ్డీతో సులభ వాయిదాల్లో చెల్లించాలని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి క్షమాదేశ్ పాండే మాట్లాడుతూ "రైతులకు మేలు చేయడానికే బ్యాంకులు ప్రవేశపెట్టిన డెబ్ట్ స్వాపింగ్ స్కీం ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రైతులు, రైతు సంఘాల నాయకుల సందేహాలకు, వ్యవసాయ శాఖ మరియు బ్యాంక్ అధికారులు తగిన సూచనలు అందించారు.ఇట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ వరంగల్, హనుమకొండ.

## నేడు కలెక్టరేట్ లో ఎస్సీ,ఎస్టీల కోసం ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:**-శనివారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు వెల్లడించారు. జిల్లాలోని ఎస్సీలు, ఎస్టీలు ప్రత్యేక పరిష్కార వేదికను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## సిర్పూర్ పేపర్ మిల్లులో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారిని కార్మిక సంఘాల నాయకులతో కలిసి మెమోరండం అందించిన సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, :** సిర్పూర్ కాగజ్ నగర్ లో ఉన్న ఏకైక కంపెనీ పున ప్రారంభం తర్వాత జెకె యాజమాన్యం 2018లో ప్రొడక్షన్ తీసి లాభాలు గడించిన కార్మికులకు రావాల్సిన హక్కులను కాలరాస్తూ యాజమాన్యం కార్మికులపై జులుం చెలాయిస్తోంధని కార్మికులకు ఒక పరిశ్రమలో ఉండాల్సిన కనీస సౌకర్యాలైన క్యాంటీన్ ప్రథమ శికిస్తా కేంద్రము,విశ్రాంతి గది లేకపోవడం ఈరోజు ఉన్నటువంటి ధరలకు అనుగుణంగా వేతనాలు ఆ దిశగా గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించి వేతన ఒప్పంద సవరణలు చేయకపోవడం జీకే యాజమాన్యం కార్మికులు యూనియన్ మాట ఎత్తగానే యూనియన్ ల కోసం మాట్లాడొద్దని మెమోలు జారీ చేయడం మాట్లాడిన వారిని ప్రశ్నించిన వారిని డ్యూటీ నుండి నిర్దక్షిణంగా తొలగించడం ఎవరికి చెప్తారో చెప్పుకోండి మేము చెప్పే విధంగానే పనిచేయాలని హుకుమ్ జారీ చేయడం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులను అధిక మొత్తంలో ఉపాధి కల్పిస్తూ స్థానిక కార్మికులకు ఉపాధి కల్పించకపోవడం కంపెనీలో ఉన్నటువంటి డిపార్ట్మెంట్లను పూర్తిగా కాంట్రాక్టు పద్ధతిగా చేసి కాంట్రాక్టు సిస్టమును ప్రోత్సహించడం వల్ల శాశ్వత కార్మికులు పూర్తిగా తగ్గిపోవడం చాలా ప్రమాదంగా మారుతుందనీ మంత్రి శ్రీధర్ బాబు గారితో విన్నవిస్తూ అతి త్వరలో సిర్పూర్ పేపర్ మిల్లు గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించడమే కార్మికుల సమస్యలకు పరిష్కార మార్గం అని మెమోరండం అందించడం జరిగిందిమంత్రి గారికి మెమోరండం అందించిన వారిలో గుర్తింపు సంఘాల నాయకులు తెలంగాణ సిర్పూర్ పేపర్ మిల్స్ ఎంప్లాయిస్ యూనియన్ రిజిస్ట్రేషన్ నెంబర్ 2735 అధ్యక్షులు కొంగ సత్యనారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షులు గోలెం వెంకటేశం, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ గోగల రాములు, బిఎంఎస్ రిజిస్ట్రేషన్ నెంబర్ 53 కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీ వెంకటేశం, ప్రధాన కార్యదర్శి గణపతి, సిర్పూర్ పేపర్ మిల్స్ ఎంప్లాయిస్ యూనియన్ రిజిస్ట్రేషన్ నెంబర్ 1028 అధ్యక్షులు కలికోట రమణయ్య తెలంగాణ సిర్పూర్ పేపర్ మిల్స్ ఎంప్లాయిస్ యూనియన్ 27 35 ప్రధాన కార్యదర్శి సిరిసింగుల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు చిట్టవేణి రాజేష్ యాదవ్ కాపరబోయిన సారంగపాణి కోశాధికారి బండి శ్రీనివాస్ కార్యదర్శి కల్లూరి శ్రీనివాస్ ట్రేడ్ యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు

## ఆధార్ స్పెషల్ డ్రైవ్ ను సద్వినియోగం చేసుకోండి : వెంకటేశ్వర్లు నాయక్



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:**-కారంపూడి మండలంలో ఆధార్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారని తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ... మండలంలో ఈనెల 22 చింతపల్లి, కారంపూడి- సచివాలయం -1లో 25 , ఒప్పిచర్ల -సచివాలయం 2లో 26 , మిర్యాలలో 27, నరమాలపాడులో 28నా జరుగుతుందన్ని తెలిపారు. పిల్లలు కొత్త ఆధార్ కార్డులు, బయోమెట్రిక్ అప్డేట్, పుట్టిన తేదీ మార్పు, పేరు మార్పు, అడ్రస్ మార్పు, ఫోన్ నెంబర్లు మార్పు లో ఆధార్ స్పెషల్ డ్రైవ్ లో అవకాశాల్ని మండలంలోని ప్రజలు అందరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ కోరారు.

# మిథున్ రెడ్డికి బిగ్ షాక్... అరెస్టుకు మార్గం సుగమం అయ్యిందా



**అమరావతి :**గత వైసీపీ ప్రభుత్వ హయాంలో లిక్కర్ లో అక్రమాలు పెద్ద ఎత్తున చోటు చేసుకున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తోన్న సంగతి తెలిసిందే. దీనిపై కూటమి ప్రభుత్వం శ్వేతపత్రం కూడా విడుదల చేసింది. ఈ సమయంలో సీఐడీ కేసు నమోదు చేసింది.. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సిట్ ను ఏర్పాటు చేసింది. దీంతో... పునాదులు కదిలే అవకాశం ఉందనే కామెంట్లు వినిపించాయి. ఈ సమయంలో... గత ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం వ్యవహారంలో వైసీపీ రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి గురువారం హైకోర్టు ఆశ్రయించారు. గత ఏడాది సెప్టెంబర్ 23న సీఐడీ పోలీసులు నమోదు చేసిన కేసులో మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ హైకోర్టులో అనుబంధ పిటిషన్ దాఖలు చేశారు. తనను ఈ కేసులో నిందితుడిగా చేర్చినట్లు మీడియాలో కథనాలు వచ్చాయని అన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఎంపీ మిథున్ రెడ్డికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది ఈ కేసులో తనను అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు కీలక నిర్ణయం తీసుకొంది. అవును... గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో రక రకాల మద్యం బ్రాండ్లు తీసుకొచ్చి వేల కోట్ల మేర అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలు.. అప్పటి బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, మరికొందరిపై బలమైన ఆరోపణలు వినిపిస్తోన్న సంగతి తెలిసిందే. దీనిపై ఇప్పటికే సీఐడీ కేసు కూడా నమోదు చేసింది. ఈ కేసులోనే మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ కోరగా...

హైకోర్టు తోసిపుచ్చింది. మిథున్ రెడ్డికి అరెస్ట్ నుంచి రక్షణ కల్పించలేమని హైకోర్టు తేల్చి చెప్పింది ఇదే సమయంలో... కేసుకు సంబంధించిన పూర్తి వివరలు సమర్పించాలని సీఐడీని ఆదేశిస్తూ.. విచారణను సోమవారానికి వాయిదా వేసింది.

# 116 ఏళ్లనాటి బ్రిటిష్ చట్టానికి సెలవు.. మహిళలకు ఇకపై కొత్త కొలువు



**బెంగాల్ :**ఈ రోజుల్లో మహిళలు అన్ని విషయాల్లో పోటీ పడుతున్నారు.. పురుషులతో సమానంగా పెర్ఫార్మెన్స్ చేస్తున్నారని అంటారు! అయిన ప్పటికీ కొన్ని ఉద్యోగాలు చేయడానికి మాత్రం వారికి అనుమతి దొరకడం లేదు! ఈ సమయంలో.. ఆ లోటు కూడా లేకుండా బెంగాల్ రాష్ట్ర అసెంబ్లీ సంచలన బిల్లుకు ఆమోదం తెలిపింది. దీంతో.. ఇకపై బార్లలో మహిళలు కనిపించనున్నారు!అవును... బార్లలో మహిళలు పనిచేయవచ్చని బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకొంది. ఈ సందర్భంగా దీనికి సంబంధించిన బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా స్పందించిన బెంగాల్ మంత్రి చంద్రిమ భట్టాచార్య... మహిళల ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు బెంగాల్ ఎక్సైజ్ యాక్ట్ – 1909 ఆటంకంగా మారిందని అన్నారు. అందుకే దాన్ని సవరించినట్లు తెలిపారు. ఫలితంగా... ఇకపై బార్లలో ఉపాధి అవకాశాలకు ఆడ, మగ అనే విభేదాలు లేవని అన్నారు.. తమ ప్రభుత్వానికి ఉపాధి అవకాశాల్లో ఈ తరహా తారతమ్యాలు లేవని నొక్కి చెప్పారు. ఇక.. తక్షణమే ఈ బిల్లు రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి రానుందని మంత్రి చంద్రిమ భట్టాచార్య తెలిపారు. కాగా... తాజాగా పశ్చిమ బెంగాల్ లోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఆమోదించిన సవరణ 116 ఏళ్ల నాటిది. ఇందులో భాగంగా... కోల్ కతా (అప్పటి కలకత్తా) భారతదేశానికి రాజధానిగా ఉన్న సమయంలో 1909లో బెంగాల్ ఎక్సైజ్ చట్టం ద్వారా బ్రిటిష్ వారు ఈ నిషేధాన్ని విధించారు. దీన్ని తాజా ప్రభుత్వం ఎత్తివేసింది!

# అమెరికా నుంచి హర్యానాకు మరో ఫ్లైట్ ఈ సారి ఎంతమందంటే



**అమెరికా :**అక్రమ మార్గంలో అగ్రరాజ్యంలోకి అడుగుపెట్టిన వారిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్కుపాదం మోపుతోన్న సంగతి తెలిసిందే. డొనాల్డ్ ట్రంప్ 2.0లో భాగంగా... అక్రమ వలసదారులు కనిపిస్తే చాలు ప్యాక్ చేసి, సైనిక విమానంలో ఎక్కించి, వారి వారి దేశాలకు పంపించేస్తున్నారు అమెరికా అధికారులు. ఈ సమయంలో భారత్ కు మరో విమానం రాబోతోంది అవును... అమెరికాలో ఉన్న అక్రమ వలసదారులైన భారతీయులను అగ్రరాజ్యం ప్రత్యేక సైనిక విమానంలో భారత్ కు విడతలవారీగా పంపిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో అమెరికా సైనిక విమానం హర్యానాలో ల్యాండ్ అవుతోంది. ఈ సమయంలో తాజాగా అక్రమ వలసలపై అడిగిన ప్రశ్నకు కేంద్ర విదేశాంగ శాఖ స్పందించింది. లిఖితపూర్వక సమాధానమిచ్చింది. ఇందులో భాగంగా... అమెరికాలో చట్టవ్యతిరేకంగా నివాసం ఉంటున్న వారిలో మరో 295 మంది భారతీయులు త్వరలో స్వదేశానికి రానున్నారని.. ఈ మేరకు సంబంధిత ఏజెన్సీలు వారి వారి వివరాలను పరిశీలిస్తున్నాయని విదేశాంగశాఖ పేర్కొంది. ఇదే సమయంలో... అమెరికా నుంచి భారత్ కు పంపబడుతోన వలసదారుల పట్ల అక్కడి అధికారులు వ్యవహరించిన తీరుపైనా కేంద్రం స్పందించింది. ఫిబ్రవరి 5న తొలిసారి భారత్ కు పంపించిన అక్రమ వలసదారుల చేతులు, కాళ్లకు సంకెళ్లు వేయడం, గొలుసులతో కట్టిన విషయాన్ని లేవనెత్తినట్లు తెలిపింది. దీనికి అమెరికా కూడా సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించింది. ఇదే సమయంలో... ఫిబ్రవరి 5న జరిగిన చర్య వల్ల భారత్ నుంచి వినిపించిన ఆందోళన తర్వాత ఫిబ్రవరి 15, 16 తేదీల్లో పంపించిన వలసదారుల్లో మహిళలు, చిన్నరులకు సంకెళ్లు వేయలేదని అమెరికా ధృవీకరించిందని.. అదేవిధంగా... స్వదేశానికి చేరుకున్న వలసదారులతో చర్చించి మన అధికారులు కూడా దీన్ని కన్ ఫాం చేసుకున్నారని తెలిపింది. కాగా... ఈ ఏడాది ఫిబ్రవరి 5 నుంచి సుమారు 388 మంది భారతదేశ అక్రమ వలసదారులను అమెరికా సైనిక విమానాల్లో వెనక్కి పంపించిన సంగతి తెలిసిందే. వీరిలో అత్యధికంగా పంజాబ్ వాసులు 40% మంది.. హర్యానాకు చెందినవారు 34% మంది ఉన్నట్లు చెబుతున్నారు. ఈ క్రమంలో త్వరలో మరో 295 మంది రానున్నారని కేంద్రం తెలిపింది.

# భర్త హత్య కేసు: ప్రియుడివి క్షుద్రపూజలు



**హైదరాబాద్ :**రోజు రోజుకీ మానవ సంబంధాలు మాయమైపోతున్నాయి.. మానవ సంబం ధాలే కాదు అసలు మనిషన్నవాడే నేటి సమాజంలో మాయమైపోతున్నాడే సం దేహం, పలు సంఘటనలను చూసినప్పుడు అనిపిస్తుందని అంటారు. ఇటీవల మీరట్ లో మాజీ మర్చంట్ నేవీ అధికారి సౌరభ్ ను అతని భార్య, ఆమె ప్రియుడు కలిసి హత్య చేసిన ఘటనతో ఇలాంటి ఇలాంటి సందేహాలే వస్తున్నాయని అంటున్నారు. అవును... మీరట్ లో మాజీ మర్చంట్ నేవీ అధికారిని అతని భార్య, ఆమె ప్రియుడు హత్య చేసిన కేసులో భయంకరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అంటున్నారు. ఇందులో భాగంగా... సౌరభ్ తల, చేతులను ఆమె ప్రియుడు సాహిల్ తన గదికి తీసుకెళ్లాడని చెబుతున్నారు. క్షుద్రపూజలు చెయడానికి అయ్యి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. పైగా అతడి గదిలో ఓ పిల్లి కూడా ఉందని చెబుతున్నారు. ఇప్పటికే పూర్తిస్థాయిలో డ్రగ్స్ కు బానిసైన సాహిల్.. అతీంద్రీయ శక్తులను నమ్ముతాడని, ఇతరులతో చాలా అరుదుగా మాట్లాడతాడని.. ఎక్కువసమయం ఒంటరిగా ఇంట్లోనే గడిపేవాడని.. అతని తల్లి చాలా కాలం క్రితమే చనిపోయిందని దర్యాప్తులో తేలిందని చెబుతున్నారు. ఇక బాధితుడు సౌరభ్ భార్య ముస్కాన్ విషయానికొస్తే... ఆమెకు బాలీవుడ్ నటిగా మారాలని బలమైన కోరిక ఉందని, దానికోసం ఆమె చాలాసార్లు ఇంటి నుంచి పారిపోయిందని, దీనివల్ల కూడా దంపతుల మధ్య వాదనలు జరిగాయని చెబుతున్నారు.

# వామ్మో... లండన్ లో సెల్ ఫోన్ దొంగలు సరికొత్త రికార్డ్



**లండన్ :**సెల్ ఫోన్ దొంగలు ఎక్కడెక్కడ ఉంటారు? అని అంటే... దానికి సమాధానం ఇందు గలరు అందు లేరను సందేహం వలదు అని చెప్పొచ్చనే సంఘటనలు ఎన్నో తెరపైకి వస్తుంటాయి! సరైన ఆప్షన్స్ ఉన్న సెల్ ఫోన్ ని కొట్టేసినా.. దానివల్ల ఉపయోగం ఉండదని.. ఒకవేళ లాక్ తీసినా ఐ.ఎం.ఈ.ఐ. ద్వారా పోలీసులకు దొరికిపోతామని తెలిసో, తెలియకో కానీ... సెల్ ఫోన్ దొంగలు చెలరేగిపోతూనే ఉన్నారు!ఈ విషయంలో ఆ ప్రాంతం ఈ ప్రాంతం అనే తారతమ్యాలు ఏమీ లేవు. కాస్త అప్రమత్తంగా లేకపోతే.. ఫ్యాంట్ పాకెట్ తేలికైపోయే ప్రమాదం ప్రతీ చోట ఉంటుంది! కాకపోతే కాస్త రద్దీగా ఉండే ప్రాంతమైతే ఆ అవకాశం మరింత ఎక్కువగా ఉంటుందని అంటారు. ఈ సమయంలో తాజాగా ప్రపంచంలోనే అత్యధికంగా టూరిస్టులు వచ్చే నగరాల్లో ఒకటైన లండన్ లో ఈ సమస్య పీక్స్ కి చేరిందని అంటున్నారు. అవును... ప్రపంచంలో అత్యధికంగా టూరిస్టులు వచ్చే నగరాల్లో ఒకటైన లండన్ ను కొన్నేళ్లుగా ఓ సమస్య ఇబ్బంది పేడుతోంది. పైగా ఈ సమస్య రోజు రోజుకీ పెరిగిపోతోంది. నిత్యం బిజీగా ఉండే ఈ నగర వీధుల్లో మొబైల్ దొంగలు పెట్రేగిపోతున్నారు. ఈ విషయంలో సామాన్యుల నుంచి సెలబ్రెటీల వరకూ అందరినీ బాధితులుగా మారుస్తున్నారు. ఇప్పుడు ఈ చోరీల లెక్క రికార్డులు సృష్టిస్తోందని చెబుతున్నారు. ఇందులో భాగంగా... గతేడాదిలో బ్రిటన్ లో సుమారు 83,000 సెల్ ఫోన్ లు చోరీలకు గురైనట్లు చెబుతున్నారు. అంటే... సరాసరిన రోజుకు సుమారు 225 ఫోన్లు చోరీకి గురవుతున్నాయన్నమాట. ప్రధానంగా ఈ లెక్క రాజధాని లండన్ లో విపరీతంగా ఉందని అధికారులు చెబుతున్నారు. దీనికోసం ప్రత్యేక డ్రైవ్ లు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ ముఠాల ప్లానింగ్ కూడా పక్కాగా ఉంటుందని అంటున్నారు. ఇందులో భాగంగా... బాగా రద్దీగా ఉండే ప్రాంతాలను సెలక్ట్ చేసుకుని, బైకుల సాయంతో చోరీలకు పాల్పడుతూ, వేగంగా తప్పించుకు ంటున్నారని అధికారులు చెబుతున్నారు. ఈ క్రిమినల్ గ్యాంగులు వీటితో పాటు ఏటా సుమా రు రూ.450 కోట్ల వ్యాపారం చేస్తున్నాయంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చని అంటున్నారు. దీంతో.. లండన్ వీధుల్లో అప్రమత్తంగా ఉంటే.. 'సెల్' పోవడం ఖాయమని చెబుతున్నారు. దీంతో... తీవ్రతను అర్థం చేసుకున్నరో ఏమో కానీ స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి మరీ.. సుమారు 230 మందిని వారం రోజుల వ్యవధిలోనే అరెస్ట్ చేసినట్లు చెబుతున్నారు. వీరి వద్ద నుంచి సుమారు 1000 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సో... ఎప్పుడైనా లండన్ వెళ్తే కాస్త జాగ్రత్తగా ఉండాలన్నమాట!

# వివేకా హత్య కేసు: పట్టువదలని వైఎస్ సునీత



**హైదరాబాద్ :**ఎలాగైనా సరే.. తన తండ్రి వైఎస్ వివేకా హత్య కేసును ఛేదించాలని కృతనిశ్చయంతో పోరాడుతోంది ఆయన కుమార్తె సునీత. ఇప్పటికే న్యాయ పోరాటం మొదలుపెట్టి.. ఇంటా బయటా కూడా కేసు విషయంలో యాక్టివ్ గా ముందుకెళుతోంది. కేసుకు సంబంధించిన ప్రతీ పరిణామాన్ని మీడియా ముందుకొచ్చి ఎలుగెత్తి చాటుతోంది. తాజాగా హైకోర్టుకెక్కి మరో సంచలనానికి తెరతీసింది. మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. 2019 మార్చి 14న జరిగిన ఈ హత్య కేసు విచారణను వేగవంతం చేయాలని కోరుతూ ఆయన కుమార్తె సునీత తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. తన తండ్రిని చంపిన వారికి శిక్ష పడాలని ఆరేళ్లుగా న్యాయ పోరాటం చేస్తున్న సునీత, గతంలో సుప్రీం కోర్టు, సీబీఐ కోర్టుల తలుపులు తట్టారు. ప్రస్తుతం సీబీఐ కోర్టులో కొనసాగుతున్న ఈ కేసు విచారణను ఆరు నెలల్లోగా పూర్తి చేసేలా ఆదేశించాలని ఆమె హైకోర్టును అభ్యర్థించారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో విచారణపై సునీత దాఖలు చేసిన పిటిషన్‌లో సీబీఐని ప్రతివాదిగా చేర్చారు. సీబీఐ కోర్టు తన తండ్రి హత్య కేసును రోజువారీగా విచారించేలా ఆదేశించాలని ఆమె కోరారు. ఈ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం విచారించింది. హత్య జరిగి ఆరేళ్లు గడుస్తున్నా, దాదాపు నాలుగేళ్లుగా విచారణ కొనసాగుతున్నా ఎలాంటి పురోగతి లేదని సునీత తన పిటిషన్‌లో ఆవేదన వ్యక్తం చేశారు. సీబీఐ అధికారులు విచారణ చేపట్టి ఇప్పటికే రెండు ఛార్జిషీట్‌లు దాఖలు చేశారని ఆమె తెలిపారు. దాదాపు 15 నెలలుగా సీబీఐ కోర్టులోనే విచారణ కొనసాగుతోందని సునీత తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. ఈ పిటిషన్‌లో సునీత, సీబీఐ అధికారులతో పాటు తన తండ్రి హత్య కేసులో నిందితులుగా ఉన్న వారందరినీ ప్రతివాదులుగా చేర్చారు. ఈ అంశంపై విచారణ జరిపిన ప్రత్యేక ధర్మాసనం సీబీఐతో పాటు కేసులోని నిందితులందరికీ నోటీసులు జారీ చేసేందుకు సునీత తరపు న్యాయవాదికి అనుమతి ఇచ్చింది. తదుపరి విచారణను తెలంగాణ హైకోర్టు నాలుగు వారాలకు వాయిదా వేసింది. దీంతో వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణపై రానున్న రోజుల్లో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయో వేచి చూడాల్సి ఉంది. అయితే పట్టువదలని విక్రమార్కుడిలా వైఎస్ సునీత ఈ కేసులో పోరాడుతుండడం గమనార్హం.

# పురందేశ్వరికి స్థాన చలనం.. ఏపీలో కీలక మార్పు



**అమరావతి :**ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరికి స్థాన చలనం కలగనుందా? అంటే.. బీజేపీ వర్గాల నుంచి ఔననే సమాధానమే వస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న చర్చల్లో కేంద్రంలోని మంత్రివర్గంలోకి పురందేశ్వరికి అవకాశం కల్పించనున్నట్టు సమాచారం. ప్రస్తుతం మోడీ మంత్రి వర్గంలో కమ్మలకు ప్రాధాన్యం ఇవ్వాలన్న చర్చ గత కొన్నాళ్లుగా ఉంది. తద్వారా.. ఆసామాజిక వర్గాన్ని ఆకర్షించాలన్నది కమల నాథుల ప్రయత్నంగా ఉంది. ఈ నేపథ్యంలోనే పురందేశ్వరికి ఢిల్లీలో పదవి ఖాయమన్నది రాష్ట్ర పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. దీంతో ప్రస్తుతం ఆమె చూస్తున్న ఏపీ బీజేపీ చీఫ్ పదవి ఖాళీ కానుంది. వాస్తవానికి రెండేళ్లపైగానే పురందేశ్వరి ఈ పదవిలో ఉన్నారు. నిబంధనల మేరకు.. ఇప్పుడు ఆ పదవిని మార్చే దిశగా అడుగులు పడుతు న్నాయి. దీంతో ఏపీ చీఫ్ పదవి కోసం సామాజిక వర్గాల వారీగా నాయకులు కర్చీఫ్‌లు వేసేందుకు రెడీ అవుతున్నారు. ఇప్పటికి వరకు ప్రాతినిధ్యం వహించిన కోస్తా జిల్లాల నుంచి కాకుండా.. రాయలసీమ లేక ఉత్తరాంధ్ర నాయకులకు అవకాశం ఇవ్వాలని పార్టీలో బలంగా వినిపిస్తున్న డిమాండ్. ఇదేసమయంలో సామాజిక వర్గాల వారీగా కూడా బలమైన కసరత్తే జరుగుతోంది. రాయలసీమలో బలిజ సామాజిక వర్గం నుంచి కోలా ఆనంద్, రెడ్డి సామాజిక వర్గం నుంచి చదిపిరాళ్ళ ఆదినారాయణ రెడ్డి(జమ్మలమడుగు ఎమ్మెల్యే)లు బలంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే సమయంలో ఉత్తరాంధ్ర బీసీ నేత, మాజీ ఎమ్మెల్సీ మాధవ్ పేరుకూడా పరిశీలనలో ఉన్నట్టు పార్టీ అంతర్గత సమాచారం. ఇవన్నీ కాదని...

ఆర్థిక పరిపుష్టి ఉన్న విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే కమ్మ వర్గానికి చెందిన సుజనా చౌదరి, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ లలో ఒకరికి ఈసారి అవకాశం రావచ్చని మరో వాదన కూడా హల్చల్ చేస్తోంది. మరోవైపు.. ఆర్ ఎస్ ఎస్ నేపథ్యం ఉండడంతోపాటు రాష్ట్ర, కేంద్ర స్థాయి బీజేపీలో అత్యంత ప్రభావశీలి అయిన సోము వీర్రాజు కూడా.. తన ప్రయత్నాలు ముమ్మరం చేశారు. గతంలో ఈయన ఒకసారి ఏపీ బీజేపీకి చీఫ్‌గా వ్యవహరించిన విషయం తెలిసిందే.

# భర్తను చంపి బాడీతో ప్రియుడి బైక్ పై రైడ్




**ఉత్తర్ ప్రదేశ్ :**ఇటీవల ఉత్తర్ ప్రదేశ్ లోని మీరట్ లో మాజీ మర్చంట్ నేవీ అధికారిని.. అతని భార్య, ప్రియుడు కలిసి కరంగా హత్య చేసి, ముక్కలు చేసి, డ్రమ్ముల్లో పూడ్చి పెట్టిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన షాకింగ్ విషయాలు తెరపైకి వస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా.. భర్తను చంపి, అతడి డెడ్ బాడీని, ప్రియుడితో బైక్ పై తీసుకెళ్తున్న భార్య వీడియో తెరపైకి వచ్చింది. అవును... ప్రియుడితో కలిసి భర్తలను తుదముట్టిస్తోన్న భార్యల సంఖ్య ఇటీవల పెరుగుతోన్న సంగతి తెలిసిందే! తాజాగా హల్ చల్ చేస్తోన్న మీరట్ లో మాజీ మర్చంట్ నేవీ అధికారి హత్య కేసు ఇందుకు తాజా ఉదాహరణ కాగా.. తాజాగా భర్తను చంపి, సాక్ష్యాలను దాచడానికి అతని శరీరాన్ని తగలబెట్టిందనే ఆరోపణలు ఎదుర్కొంటున్న మహిళ వ్యవహారం తెరపైకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రాజస్థాన్ లోని జైపూర్ లో ధన్నాలాల్ సైని, గోపాలి దేవి అనే దంపతులు ఉన్నారు. ఈ క్రమంలో గోపాలి దేవికి దీన్ దయాల్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది! ఈ విషయం గ్రహించిన ధన్నాలాల్ సైని... తన భార్యను నిలదీశాడు. ఈ సందర్భంగా ఇద్దరి మధ్యా పెద్ద గొడవే జరిగింది!ఈ సమయంలో... విషయం ఘర్షణకు దారితీయడంతో గోపాలి దేవి, ఆమె ప్రియుడు దీన్ దయాల్ కలిసి ఇనుప రాడ్ తో ధన్నాలాల్ తలపై బలంగా బాదారు. దీంతో.. అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో... భర్త శవాన్ని ప్యాక్ చేసి ఒళ్లో పెట్టుకుని గోపాలి దేవి వెనుక కూర్చోగా.. ప్రియుడు బైక్ రైడ్ చేశాడు. ఈ దృశ్యాలు సీసీ కెమెరాలో దర్శనమి చ్చాయి!కట్ చేస్తే... మార్చి 16న ఓ ప్రధాన రహదారి దగ్గర సగం కాలిన మృతదేహం ఉందనే సమాచారం పోలీసులకు అందింది. దీంతో... అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సమయంలో... బాధితుడిని హత్య చేసి, ఆధారాలు మాయం చేసేందుకు మృతదేహాన్ని కాల్చినట్లు సందేహించారు. ఈ సమయంలో రెండు రోజుల తర్వాత మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# విశాఖ ఉక్కుపై విడతల వారీ 'ఊగిసలాట'



**విశాఖ:** ఆంధ్రుల హక్కుగా ఏర్పడిన విశాఖ ఉక్కు పరిశ్రమపై కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కారు విడతల వారీగా చెబుతున్న సమాధానాలు.. ఇస్తున్న లీకులు.. అనేక సందేహాలను అలానే పెంచి పోషిస్తున్నాయి. రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్‌గా పేర్కొనే.. విశాఖ ఉక్కు పరిశ్రమ వ్యవహారం 2021లో తొలిసారి కుదుపునకు గురైంది. దీనిలో ప్రభుత్వానికి ఉన్న వాటాలను.. అమ్మేస్తున్నామని పార్లమెంటులో ప్రకటించారు. ఇది రాజకీయంగానే కాకుండా.. ఉద్యోగుల పరంగా కూడా.. తీవ్ర వివాదానికి దారి తీసింది.కేంద్ర ఆర్థిక శాఖ నేతృత్వంలోని పెట్టుబడుల ఉపసంహరణ కమిటీ... విశాఖ ఉక్కు పరిశ్రమకు సంబంధించి పూర్తిస్థాయిలో పెట్టుబడుల ఉపసంహరణ చేయాలని సూచించిందని ఆనాడు కేంద్ర ఆర్థిక మంత్రి గా ఉన్న నిర్మలా సీతారామన్ ప్రకటించారు. అయితే.. దీనిని ప్రైవేటీకరించవద్దంటూ.. అప్పటి సీఎం జగన్.. లేఖలు సంధించారు. ఇక, ఉద్యోగులు ఉద్యమబాట పట్టారు. నిరసనలు, ధర్నాల పేరుతో కొంత ఉద్యమం కూడా సాగింది.ఇక, అప్పట్లోనే కేంద్రం.. దీనిని ప్రైవేటీకరించి తీరుతామని చెప్పింది. నష్టాలు-కష్టాలు భరించలేని స్థాయి లో ఉన్నాయని స్పష్టం చేసింది. సొంతగా బొగ్గు గనులు కేటాయించని కారణంగానే విశాఖ ఉక్కు ఇబ్బం దుల్లో ఉందన్న కార్మికుల ఆవేదన కొనసాగింది తప్ప.. ఎక్కడా బ్రేకులు పడలేదు. కట్ చేస్తే.. ఇప్పుడు ఎన్డీయే కూటమి ప్రభుత్వం తలకో మాట చెబుతోంది. గత రెండు నెలల కిందట రూ.11,400 కోట్లను కేటాయించి.. ఉక్కు పరిశ్రమను గాడిలో పెట్టేందుకు సమ్మతిస్తున్నట్టు పేర్కొంది.ఇదే సమయంలో కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమార స్వామి సైతం విశాఖలో పర్యటించి.. ఫ్యాక్టరీని ప్రైవేటీకరించ బోమన్నారు. కానీ.. మరోవైపు.. పార్లమెంటులో మాత్రం.. పెట్టుబడుల ఉపసంహరణ విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి మార్పు లేదని ఆర్థిక శాఖ చెబుతోంది. తాజాగా బుధ, గురువారాల్లో పార్లమెంటు సభ్యులు సంధించిన ప్రశ్నలకు ఆర్థిక శాఖ ఈ సమాధానమే చెప్పడం గమనార్హం.2021లో పెట్టుబడుల ఉపసంహరణలపై నియమించిన కమిటీ విశాఖ ఉక్కు విషయంలో చేసిన సూచనల విషయంలో ఎలాంటి మార్పు లేదు%--% అని కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. దీంతో అటు కార్మిక సంఘాలు.. ఇటు రాజకీయ వర్గాలు కూడా.. తర్జన భర్జన పడుతున్నాయి. మరోవైపు.. సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ వేసిన పిటిషన్లపై హైకోర్టులో విచారణ పెండింగులో ఉంది. ఈ పరిణామాలతో విశాఖ ఉక్కు మారుతుండడం గమనార్హం.

# బీజేపీలో పదవుల గ్యారెంటీ ఆఫర్.. ఇదేదో కొత్తగా ఉందే

**అమరావతి :** ఏపీలో బీజేపీ స్పీడు పెంచాలని నిర్ణయించింది. కొత్త చేరికలపై ఫోకస్ చేయాలని రాష్ట్ర నాయకత్వానికి దిశానిర్దేశం చేస్తోంది. కూటమిలో మిగిలిన పార్టీలకు దీటుగా కమలంలో కొత్త చేరికలు ఉండేలా ప్రణాళిక రచించాలని అవసరమైతే హైకమాండ్ పెద్దల దృష్టికి తేవాలని సూచిస్తోందని సమాచారం. ప్రస్తుతం టీడీపీ, జనసేనతోపాటు కూటమిగా అధికారంలో కొనసాగుతున్న బీజేపీ.. చేరికల విషయంలో ఆ రెండు పార్టీలకన్నా వెనకబడుతోందని అధిష్టానం గుర్తించింది. రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి ఇదే సరైన సమయంగా భావిస్తున్న బీజేపీ.. వైసీపీ నేతలను ఆకర్షించాలని ప్లాన్ చేస్తున్నట్లు చెబుతున్నారు.కేంద్రంలో 11 ఏళ్లుగా అధికారంలో కొనసాగుతున్నా, ఏపీలో 2014-18 మధ్య అధికారం, ఇప్పుడు మళ్లీ సర్కారులో భాగస్వామ్యం ఉన్నా బీజేపీ మాత్రం ఏపీలో పట్టు సాధించలేకపోతుందనే అభిప్రాయం ఉంది. ప్రస్తుతం ఆ పార్టీకి 8 మంది శాసనసభ్యులు, ముగ్గురు పార్లమెంటు సభ్యులు ఉన్నారు. అయితే పొత్తు లేకుండా విడిగా పోటీ చేస్తే ఇందులో ఒక్కస్థానంలో గెలుపు కూడా డౌటేనంటున్నారు. ఈ పరిస్థితి భవిష్యత్తులో తలెత్తకూడదంటే ఇప్పుడు క్షేత్రస్థాయి నుంచి పార్టీని నిర్మించుకోవాలని కమలనాథులు భావిస్తున్నారు.ప్రస్తుతం ఏపీలో అధ్యక్షురాలు పురందేశ్వరి రూపంలో సమర్థనాయకత్వం ఉందని ఢిల్లీ పెద్దలు భావిస్తున్నారు. అయితే ఆమెకు ఆర్ఎస్ఎస్ బ్యాక్ గ్రౌండ్ లేకపోవడం మైనస్ గా భావిస్తున్నారు. బీజేపీ మార్కు రాజకీయం చేయడంలో పురందేశ్వరి కాస్త తడబాటు ఎదుర్కొంటున్నారనే అభిప్రాయం ఉంది. అందుకే మాజీ



అధ్యక్షుడు సోము వీర్రాజుకు వెతికి మరీ ఎమ్మెల్సీ చేశారంటున్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలం వ్యాప్తి చేసి పార్టీ సిద్ధాంతాల మేరకు ఏపీలో విస్తరణకు అడుగులు వేయాలని కమలం పెద్దలు స్కెచ్ వేస్తున్నారు. అందుకే పురందేశ్వరికి తోడుగా ఆర్ఎస్ఎస్ నేతలనూ రంగంలోకి దింపాలని చూస్తున్నారని అంటున్నారు.రాష్ట్రంలో బీజేపీని విస్తరించాలంటే ఇదే తగిన సమయంగా ఆ పార్టీ పెద్దలు భావిస్తున్నట్లు చెబుతున్నారు. కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉండటంతో ఇతర పార్టీల నుంచి నేతలను ఆకర్షించాలని చూస్తున్నారంటున్నారు. ఏపీలో ప్రస్తుతం టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీలు బలమైన స్థానంలో ఉన్నాయి. కాంగ్రెస్, వామపక్షాలు కూడా కొందరు నేతలు ఉన్నా, వారి ప్రభావం చెప్పుకోదగ్గ స్థాయిలో లేదంటున్నారు. అంతేకాకుండా టీడీపీ, వైసీపీ, జనసేనలకు ప్రత్యామ్నాయంగా ఈ పార్టీలు ఎదిగే పరిస్థితి ఇప్పట్లో కనిపించడం లేదనే విశ్లేషణలు ఉన్నాయి. దీంతో ప్రభుత్వంలో కొనసాగుతూనే బలమైన ప్రత్యామ్నా యంగా తెలంగాణలో మాదిరిగా ఏపీలోనూ ఎదగాలని కమలం పెద్దలు ప్రణాళికలు వేస్తున్నారు.దీనికోసం ప్రతిపక్షం వైసీపీ నేతలపై వల వేస్తున్నారు. ప్రస్తుతం వైసీపీ బలహీన పడుతోందని కమలం పెద్దలు అనుమానిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీ నుంచి పెద్ద ఎత్తున వలసలు జరుగుతుండటం కమలనాథులు గమనిస్తున్నారు. ఇలా పార్టీని వీడిన వారు ఎక్కువగా టీడీపీ, జనసేనలకు ప్రాధాన్య మివ్వడాన్ని కూడా బీజేపీ సీరియస్ గా తీసుకుంటోందని చెబుతున్నారు. కొత్త నేతలు ఎందుకు బీజేపీలో చేరడం లేదని అంతర్మథనం చెందుతోందని అంటున్నారు. అయితే కొత్తగా పార్టీలో చేరేవారు ఏదో ఒక అధికారిక పదవి ఆశిస్తున్నారని, టీడీపీ, జనసేనల్లో చేరితే ఒకటి రెండేళ్ల తర్వాతైనా ఏదైనా అవకాశం వస్తుందని భావనలో నేతలు ఉన్నారని కమలం పెద్దలకు సమాచారం వెళ్లిందని అంటున్నారు.దీంతో ఏపీపై స్పెషల్ ప్లాన్ చేయాలని బీజేపీ భావిస్తోందని చెబుతున్నారు. వైసీపీ నుంచి బీజేపీలో చేరిన వారికి పదవులు గ్యారెంటీ ఆఫర్ ప్రకటించాలని అనుకుంటున్నారని సమాచారం. ప్రస్తుతం పదవుల్లో ఉన్నవారు చేరితే తిరిగి అవే పదవులు కట్టబెట్టేలా కూటమిలో ఒప్పందం చేసుకుంటామని, ఈ విషయంలో సీఎం చంద్రబాబును ఒప్పిస్తామని ఆఫర్ చేస్తున్నట్లు చెబుతున్నారు. ఒకవేళ అలా కుదరకపోతే కేంద్రంలో పదవులు ఇస్తామని ఆశపెడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరితోపాటు ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు కొత్త చేరికల బాధ్యతలు అప్పగించాలని బీజేపీ భావిస్తోందని చెబుతున్నారు. మరి కమలం పార్టీ చూడాల్సివుంది.

# కార్యకర్త హత్య ఎఫెక్ట్.. అన్నమయ్య జిల్లా మొత్తం ప్రక్షాళన



**అన్నమయ్య జిల్లా :** కూటమి ప్రభుత్వం కొరడా ఝుళిపించింది. ఒక్క దెబ్బతో అన్నమయ్య జిల్లాలో ఏకంగా 382 మందిని బదిలీ చేసింది. పుంగనూరులో టీడీపీ కార్యకర్త రామక్రిష్ణ హత్యతో మేల్కొన్న ప్రభుత్వం పోలీసుశాఖలో ప్రక్షాళనకు దిగింది. ప్రధానంగా వైసీపీకి చెందిన మాజీ మంత్రి పెద్దిరెడ్డికి అనుకూలంగా పనిచేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు పోలీసులకు షాక్ ఇచ్చింది. అధికారంలోకి వచ్చాక కొందరిపై సస్పెన్షన్ వేటు వేయగా, మరికొందరిని అప్రధాన పోస్టుల్లో నియమించింది. అయితే ఇప్పటికీ ఇంకొందరు వైసీపీకి అనుకూలంగా పనిచేస్తున్నారని కార్యకర్తల నుంచి విమర్శలు వస్తుండటంతో ప్రభుత్వ పెద్దలు పోలీసు బదిలీలను సీరియస్ గా తీసుకున్నట్లు చెబుతున్నారు.పుంగనూరులో వైసీపీ కార్యకర్త చేతిలో హత్యకు గురైన రామక్రిష్ణ ఉదంతం రాష్ట్రంలో తీవ్ర చర్చకు దారితీసింది. పార్టీ అధికారంలో ఉన్నా కార్యకర్తల బలిదానాలు ఆగవా? అంటూ టీడీపీ సోషల్ మీడియా అధిష్టానంపై దుమ్మెత్తిపోయడంతో ప్రభుత్వ పెద్దలు ఆగమేఘాల మీద రంగంలోకి దిగారు. అన్నమయ్య జిల్లాలో వైసీపీకి అనుకూలంగా చెబుతున్న పోలీసులతోపాటు టీడీపీ నేతల మాటలను లెక్కచేయని పోలీసులకు స్థాన చలనం కల్పించారు. జిల్లాలో మొత్తం 228 మంది కానిస్టేబుళ్లు, 123 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 41 మంది ఏఎస్సైలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అదేవిధంగా ఎస్ఐ, సీఐ, డీఎస్పీ స్థాయి అధికారుల బదిలీలు త్వరలో జరుగుతాయని చెబుతున్నారు.పుంగనూరులో తన ప్రాణాలకు హాని ఉందని హతుడు రామక్రిష్ణ పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపణలు వినిపించాయి. దీంతో హత్య జరిగిన తర్వాత అక్కడి పోలీసు అధికారులను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఇక ఆ తర్వాత జిల్లా పోలీసు శాఖపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ప్రధానంగా వైసీపీ నేత పెద్దిరెడ్డికి అనుకూలంగా పనిచేస్తున్న పోలీసులే పుంగనూరు, తంబళ్లపల్లె, పలమనేరు, మదనపల్లె వంటి నియోజకవర్గాల్లో పనిచేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆయా నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే మాటలను కూడా పోలీసు అధికారులు పట్టించుకోవడం లేదని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారంటున్నారు.కార్యకర్త రామక్రిష్ణ హత్య తర్వాతైనా తమ మాట ప్రకారం పోలీసులను బదిలీ చేయకపోతే భవిష్యత్తులో మరిన్న ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు హెచ్చరించడంతో ప్రభుత్వం ఆగమేఘాలపై స్పందించిందని చెబుతున్నారు. వాస్తవానికి కొత్తగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాలో అటు ఉమ్మడి కడప, ఇటు ఉమ్మడి చిత్తూరు జిల్లా నేతల ప్రభావమెక్కువ. మాజీ సీఎం జగన్, సీనియర్ నేత పెద్దిరెడ్డికి అనుకూలంగా వ్యవహరించేవారిని గత ఐదేళ్లలో అన్నమయ్య జిల్లాలోని పోలీసుస్టేషన్లలో నింపేశారంటున్నారు. దీంతో కూటమి ప్రభుత్వంలోనూ చీమ చిటుక్కుమన్నా, వైసీపీ నేతలకు సమాచారం చేరిపోతోందని అంటున్నారు. అదే సమయంలో టీడీపీ కార్యకర్తల నుంచి ఫిర్యాదులు వస్తే రాజీ చేసేలా ప్రయత్నాలు జరుగుతున్నాయంటున్నారు. దీంతో తమ మాట చెల్లుబాటు కావడం లేదని టీడీపీ కేడర్ ఆగ్రహం చెందుతోంది. ఇదే సమయంలో ఓ కార్యకర్త ప్రాణాలు కోల్పోవడంతో అయింది.

# డ్రలిగ్స్ విషయంలో దేశాలు ఎంత సీరియస్ గా ఉంటున్నాయంటే..ముగ్గురు ఇండియన్స్ కు మరణశిక్ష



**సింగపూర్ :** అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతోన్న, అభివృద్ధి చెందని దేశాలు.. అంటే ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలకూ ఉన్న అతిపెద్ద సమస్యల్లో మాదకద్రవ్యాలు ఒకటి. ఈ డ్రలిగ్స్ సమస్య ఇప్పుడు దాదాపు అన్ని దేశాలకు పెను సవాలుగా మారింది. అభివృద్ధి చెందిన అగ్రరాజ్యం నుంచి అభివృద్ధిలో అట్టడుగున ఉన్న దేశాలవరకూ ఇదే అతిపెద్ద సమస్యగా ఉంది.ఈ విషయంలో దాదాపు అన్ని దేశాల్లో అత్యంత కఠినమైన శిక్షలే ఉంటున్నాయి. మరికొన్ని దేశాల్లో నేరుగా మరణశిక్షలు అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఓడలో డ్రలిగ్స్ అక్రమ రవాణాకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు భారతీయ పౌరులకు మరణశిక్ష విధించే అవకాశం ఉందని కథనాలొస్తున్నాయి.అవును... డ్రలిగ్స్ వాడుతున్నవారికి శిక్షలు ఎక్కువగానే ఉంటున్నాయి. అయితే.. కొన్ని సందర్భాల్లో వారిని రీహెబిటేషన్ సెంటర్స్ కి పంపి, వారు సక్రమంగా జీవించడానికి ఒక అవకాశం ఇస్తున్నాయి పలు దేశాల చట్టాలు. అయితే... డ్రలిగ్స్ రవాణా విషయంలో మాత్రం క్షమించడం లేదు! నేరుగా క్యాపిటల్ పనిష్మెంట్ ఇస్తున్నాయి!ఈ సమయంలో సింగపూర్ షిప్పింగ్ ఇండస్ట్రీలో పనిచేస్తున్న తమిళనాడుకు చెందిన భారతీయులు సెల్వదురై దినకరన్, రాజు ముత్తుకుమరన్, గోవిందసామి విమల్కందన్ లను కార్గో నౌకలో సుమారు 106 కిలోల క్రిస్టల్ మెత్ ను అక్రమంగా తరలించిన కేసులో అరెస్ట్ చేశారు ఇండోనేషియా పోలీసులు. వీరి తరుపున భారతీయ న్యాయవాది జాన్ పాల్ వాదిస్తున్నారు.ఈ కేసులో ముగ్గురు భారతీయ పౌరులైన నిందితులతో పాటు.. విచారణకు హాజరుకాని ఓడ కెప్టెన్ కు మరణశిక్ష పడే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. దీనిపై ఏప్రిల్ 15న తుది తీర్పు వెలువడే అవకాశాలున్నాయని అంటున్నారు. దీంతో డ్రలిగ్స్ అక్రమ రవాణా విషయంలో ప్రపంచ దేశాలు ఎంత సీరియస్ గా ఉన్నాయనేది అర్థమవుతుందని అంటున్నారు నెటిజన్లు!

# సర్కార్ సంచలన నిర్ణయం... త్వరలో కొత్త బైక్ బీటింగ్స్ వినిపించవా



**ఢిల్లీ :** ఇటీవల ఢిల్లీలో వాయు కాలుష్యం ఎఫెక్ట్ ఏ స్థాయిలో కనిపించిందనే సంగతి తెలిసిందే. అత్యంత దారుణమైన స్థితికి ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) పడిపోయిన పరిస్థితి. ఫలితంగా.. ఢిల్లీ వాసులకు వయసుతో సంబంధం లేకుండా శ్వాసకోస సంబంధ వ్యాధులు పెరుగుతున్నాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఓ సంచలన నిర్ణయం ఢిల్లీ సర్కార్ తీసుకోబోతోందనే విషయం తెరపైకి వచ్చింది.అవును... ప్రపంచ వ్యాప్తంగా అత్యంత కాలుష్య దేశాల జాబితాలో భారత్ మూడో స్థానాన్ని ఆక్రమించింది. ఇదే సమయంలో... అత్యంత కలుషిత నగరాల్లో భారత రాజధాని న్యూఢిల్లీ ఫస్ట్ ప్లేస్ లో నిలిచింది. దీన్ని బట్టి దేశంలో, ప్రధానంగా దేశ రాజధానిలో వాయు కాలుష్యం ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ సమయంలో ఓ ఆసక్తికర విషయం తెరపైకి వచ్చింది.ఇందులో భాగంగా... 2026 ఆగస్టు నుంచి పెట్రోల్, డీజిల్ టూవీలర్స్ కొత్త రిజిస్ట్రేషన్స్ పై నిషేధం విధించాలని ఢిల్లీ సర్కార్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. రాబోయే ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీ 2.0లో ఈ ప్రతిపాదన అత్యంత కీలకమైన భాగంగా ఉంటుందని చెబుతున్నారు. అదే జరిగితే ఇది ఖచ్చితంగా సంచలన నిర్ణయం కిందే లెక్క అని అంటున్నారు.ఈ గడువు తర్వాత ఇకపై ఢిల్లీలో కొత్త టూవిలర్స్ కొనాలనుకునేవారంతా ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఎలక్ట్రిక్ బైక్స్ మాత్రమే ఎంపిక చేసుకోవాలన్నమాట. ఇదే సమయంలో.. ఏ ఇంట్లోనైనా మూడో కారుగా ఎలక్ట్రిక్ వాహనాలను తప్పనిసరి చేయాలని హస్తిన సర్కార్ ప్రతిపాదిస్తోందని చెబుతున్నారు. అదేవిధంగా.. ఇకపై ఎలక్ట్రిక్ ఆటోరిక్షాలే కనిపించబోతున్నాయని అంటున్నారు!అదేవిధంగా... 10ఏళ్ల కంటే ఎక్కువ వయసున్న త్రీవీలర్ సీ.ఎన్.జీ. వాహనాలను ఈవీలతో భర్తీ చేయాలని సూచిస్తున్నారు. ఈ చర్యలతో 2027 నాటికి దేశ రాజధానిలో 95% ఈవీ వ్యాప్తిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెబుతున్నారు. ఫలితంగా... వాతావరణ కాలుష్యాన్ని గరిష్టంగా తగ్గించొచ్చని భావిస్తున్నారు.

# ఎయిర్ పోర్ట్ ను మూయించిన పవర్ కట్ అసలేం జరిగింది

**లండన్ :** లండన్ లోని హీథ్రో విమానాశ్రయం సమీపంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో... ప్రస్తుతానికి మార్చి 22 వరకూ ఎయిర్ పోర్ట్ లో రాకపోకలను నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. మరిన్ని వివరాల కోసం విమానయాన సంస్థను ఆశ్రయించాలని తెలిపారు. తిరిగి ఎప్పుడు ప్రారంభిస్తారనే విషయంపై క్లారిటీ ఇవ్వలేదని తెలుస్తోంది.అవును... ఓ భారీ అగ్ని ప్రమాదంతో పవర్ కట్ చోటు చేసుకోగా.. అది ఓ విమానాశ్రయాన్ని మూతపడేలా చేసింది. దీంతో.. ప్రస్తుతం రెండు రోజులపాటు ఎయిర్ పోర్ట్ లో రాకపోకలను నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. అప్పటివరకూ ప్రయాణికులు



ఎవరూ ఎయిర్ పోర్ట్ వైపు రావొద్దని కూడా విజ్ఞప్తి చేశారు.హీథ్రో విమానాశ్రయానికి విద్యుత్ సరఫరా చేసే సబ్ స్టేషన్ లో ఈ అగ్నిప్రమాదం జరిగింది. దీంతో.. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగిందని చెబుతున్నారు. ఫలితంగా... ఎయిర్ పోర్ట్ తో పాటు సమీపంలోని వేలాది ఇళ్లల్లో చీకట్లు అలుముకున్నాయని అంటున్నారు. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో మంటలు భారీ ఎగసిపడ్డాయని చెబుతున్నారు.దీంతో... ఆ సబ్ స్టేషన్ కు చుట్టుపక్కల నివాసాల్లో ఉన్న వంద మందికి పైగా ప్రజలను ఖాళీ చేయించినట్లు అధికారులు తెలిపారు. మరోపక్క ఈ మంటలను ఆర్పడానికి సుమారు 10 ఫైర్ ఇంజిన్లు.. దాదాపు 100 మందికి పైగా అగ్నిమాపక సిబ్బంది కృషిచేస్తున్నారని అధికారులు వెల్లడించారు. అయితే... ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదని తెలుస్తోంది.ఈ సందర్భంగా స్పందించిన గ్లోబల్ ట్రావెల్ డేటా సంస్థ ఓఏజీ.. ఈ విమానాశ్రయం నుంచి ఏటా సుమారు 51 మిలియన్ల మంది ప్రయాణాలు చేస్తున్నట్లు తెలిపింది. ఇక.. ప్రమాదం జరిగినప్పటి నుంచి అనేక విమానాలను దారి మళ్లించామని.. వాటికి సంబంధించిన వివరాలు వెబ్ సైట్ లో చెక్ చేసుకోవాలని అధికారులు సూచించారు.కాగా... ప్రపంచంలోని అత్యంత రద్దీ విమానాశ్రయాల్లో హీథ్రో ఎయిర్ పోర్ట్ ఒకటి. ఓఏజీ గణాంకాల ప్రకారం.. కిందటి ఏడాది రద్దీ ఎయిర్ పోర్టుల జాబితాలో ఇది నాలుగో స్థానంలో నిలిచింది.

# మేటర్ సీరియస్... అత్యాచార ఘటనలో జడ్జి వ్యాఖ్యలు ఖండించిన మంత్రి

**అలహాబాద్ :** అత్యాచారయత్నం కేసు విచారణ సందర్భంగా అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామ్ మనోహర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఈ తీర్పుపై నెట్టింట తీవ్ర చర్చ నడుస్తోంది. ఈ కేసును సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించాలని అటు పలువురు సీనియర్ లాయర్లు, మహిళలు, నెటిజన్లు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సమయంలో కేంద్రమంత్రి స్పందించారు.
అవును... మైనర్ బాలిక వక్షోజాలు పట్టుకుని, ఆమె ఫ్యాంట్ నాడా కట్ చేసినంత మాత్రాన్న అత్యాచారయత్నం చేసినట్లు కాదన్నట్లుగా అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర వివాదాస్పదమవుతున్నాయి. దీనిపై కేంద్ర మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి అన్నపూర్ణాదేవి స్పందించారు. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇందులో భాగంగా... ఈ తీర్పు ఏమాత్రం సమ్మతం కాదని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాన్ని పరిశీలించాలని సుప్రీంకోర్టును కోరారు. ఇటువంటి తీర్పులతో సమాజంలో తప్పుడు సంకేతాలు, సందేశాలు వెళ్లే అవకాశం ఉందని అన్నారు.కాగా... 2021 నవంబర్ లో ఉత్తర్ ప్రదేశ్ లోని కాస్ గంజ్ ప్రాంతానికి చెందిన 11 ఏళ్ల మైనర్ బాలిక తన తల్లితో కలిసి బంధువుల ఇంటి నుంచి తిరిగి నడుస్తూ వెళ్తోంది. ఈ సమయంలో అటువైపు బండిపై వస్తున్న అదే గ్రామానికి చెందిన పవన్, ఆకాష్.. ఆమెను గ్రామంలో వదిలిపెడతామని చెప్పి బండి ఎక్కించుకున్నారు.మార్గమధ్యలో ఆమెను కిందకు దింపి.. ఆ చిన్నారి వక్షోజాలు పట్టుకుని.. కల్వర్టు కిందకు లాక్కెళ్లే ప్రయత్నం చేశారు! ఇదే సమయంలో ఆమె పైజామా నాడాలు కట్ చేసి ఫ్యాంటు



కిందకు లాగే ప్రయత్నం చేశారు! ఈ సమయంలో బాలిక హాహాకారాలు విన్న స్థానికులు అక్కడకు చేరుకున్నారు. దీంతో.. ఆ యువకులు ఇద్దరూ అక్కడ నుంచి పారిపోయారు.దీంతో.. విషయం తెలుసుకొన్న బాలిక తల్లి పోలీస్ స్టేషన్ కు వెళ్లి నిందితులపై కేసు పెట్టారు. అనంతరం ఈ కేసు అలహాబాద్ హైకోర్టుకు చేరింది. ఈ సందర్భంగా.. జస్టిస్ రామ్ మనోహర్ నారయాణ్ మిశ్రా స్పందిస్తూ... నిందితులపై మోపబడిన ఆరోపణలు, కేసు వాస్తవాలు, ఈ కేసులో అత్యాచారయత్న నేరంగా పరిగణించబడవని అన్నారు.బాలికపై అత్యాచారయత్నం చేయాలని ప్రయత్నించడానికి, నేరం చేయడానికి వ్యత్యాసం ఉంటుందని వివరించారు. బాధితురాలి వక్షోజాలు తాకారు, పైజామా నాడాలు కట్ చేసి, ఆమెను కల్వర్టు కిందకు లాగేందుకు ప్రయత్నించారే సాక్ష్యాలు లేవని అన్నారు.

# ఎగుమతుల్లో దూసుకెళ్తోన్న తెలంగాణ..
# జిల్లాకో ఎక్స్ పోర్ట్ హబ్



**హైదరాబాద్ :**ఏ రాష్ట్రంలోనైనా ఎగుమతులు అధికంగా ఉంటేనే రాష్ట్ర ఆదాయం మెరుగవుతుంది. ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఎగుమతుల్లో దూసుకెళ్తోంది. 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి అంచలంచెలుగా ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోంది. రాష్ట్ర ఐటీ వ్యవస్థ వృద్ధి పథంలో నడుస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఐటీ ఎగుమతుల విలువ రూ. 2.68 లక్షల కోట్లకు చేరింది. దీన్ని బట్టి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ఐటీ సెక్టార్ కు ఎంత ప్రాధాన్యత ఉందో అర్థమవుతోంది. అంతేకాక అధనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.16 లక్షల కోట్ల విలువైన పరికరాలను ఎగుమతి చేయడంతో ప్రపంచ మార్కెట్లో తెలంగాణ సుస్థిర స్థానం ఏర్పరుచుకుంది.జిల్లాకో ఎక్స్ పోర్ట్ హబ్..ఎగుమతులను కొనసాగించి ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా తెలంగాణ సర్కార్ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో ప్రతి జిల్లాలో ఎక్స్ పోర్ట్ హబ్ ఏర్పాటు చేసి.. స్థానికంగా లభ్యమయ్యే ఉత్పత్తులను ఎగుమతి చేయాలని ప్రణాళికలు రచిస్తోంది. ఈ విధానం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని భావిస్తోంది. అంతేకాక ఆర్థిక ప్రగతిలో గ్రామీణ ప్రాంతాలూ బలోపేతం అవుతాయని ఆశిస్తోంది.ప్రస్తుతం ఐటీ సెక్టార్ లో 9.5 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. అత్యాధునిక వ్యవస్థలైన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, గేమింగ్, విజువల్ ఎఫెక్ట్స్, యానిమేషన్ తదితర రంగాలనూ ప్రోత్సహిస్తోంది. ఈ అత్యాధునిక రంగాల్లో ప్రస్తుతం 30,000 మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. ఈ ఉద్యోగాలను భవిష్యత్తులో లక్ష వరకు తీసుకెళ్లాలన్న యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ ఏఐ సీటీ ఇప్పటికే రూపుదిద్దుకుంటోంది. అలాగే తెలంగాణ రీసెర్చ్ ఇన్నోవేషన్ సెల్, తెలంగాణ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ లాంటి పలు పాలసీలనూ తీసుకొచ్చింది. అంతేకాక రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంచేందుకు స్టార్టప్ ఇంక్యూబేటర్లు, స్కిల్ డెవలప్ మెంట్ యూనివర్సిటీని ప్రారంభిస్తోంది.

# అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం..
# కవిత ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఆందోళన




**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్రంలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీల వినూత్న నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. బడ్జెట్ సమావేశాల నాడు ప్రారంభమైన నిరసన పర్వం నేటికి కొనసాగుతోంది. రోజుకు ఒక అంశం పైన నిరసన వ్యక్తం చేస్తున్న గులాబీ పార్టీ సభ్యులు రాష్ట్రంలో ప్రజా సమస్యలను పరిష్కరించడం లేదని ప్రభుత్వ వైఖరిని తూర్పారబడుతున్నారు.బీఆర్ఎస్ ఆందోళనల పర్వంనేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పైన శాసనమండలి ఆవరణలో ఎమ్మెల్సీ కవితతో పాటు నిరసన వ్యక్తం చేశారు. అప్పులు ఘనం అభివృద్ధి శూన్యం అంటూ రేవంత్ సర్కార్ తీరుపై విరుచుకుపడ్డారు. అప్పులు ఆకాశంలో ఉంటే, అభివృద్ధి పాతాళంలో ఉంది అంటూ నినాదాలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం చేస్తుందేమీ లేదని స్పష్టం చేశారు.గడిచిన ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం 1 లక్ష 58 వేల కోట్ల రూపాయల అప్పు చేసింద,ని ఇంత అప్పు చేసి ఎంతమంది మహిళలకు 2,500 ఇచ్చారో చెప్పాలన్నారు. ఎంతమందికి తులం బంగారం ఇచ్చారు, ఎంతమంది వృద్ధులకు 4000 రూపాయలు పింఛన్ ఇచ్చారు అంటూ రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇప్పటివరకు నెరవేర్చలేదని దుయ్యబట్టారు.రైతులతో కలిసి బిఆర్ఎస్ నేతల ధర్నాఇక మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో సాగునీరు అందక చేతికొచ్చే పంటలు ఎండిపోతున్నాయని, ఎండిన వరి కంకులతో బీఆర్ఎస్ పార్టీ నేతలు రోడ్లపై బైఠాయించి ధర్నాలు చేస్తున్నారు. తాజాగా జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని వి ఎస్ ఆర్ నగర్ వద్ద రైతులతో కలిసి బిఆర్ఎస్ నేతలు ధర్నా నిర్వహించారు.సాగునీటి సౌకర్యం లేక పంటలు ఎండిపోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరి జలాలను ఈ ప్రాంతాలకు తరలించి సాగునీటిని అందించాలని ఎన్నిసార్లు డిమాండ్ చేసినా పట్టించుకునే వారు లేరని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి కార్యక్రమాలతో సాగునీటికి తాగునీటికీ ఇబ్బంది లేకుండా చూశారని, కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు.

# తెలంగాణలో వడగండ్ల వాన..
## పలు జిల్లాలలో జలమయమైన రహదారులు



**పెద్దపల్లి :** తెలంగాణలో పలు చోట్ల నేడు భారీ వర్షం పడుతుంది. ఈదురుగాలులు కూడా వీస్తున్నాయి. మంచిర్యాల, కొరుముం భీం , జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలో వర్ష బీభత్సం సృష్టించింది. మంచిర్యాల మండలంలోని లక్సెట్టిపేట మండలంలో వర్షం తో పాటు ఈదురుగాలులు వీచాయి. దీంతో షాపుల పైకప్పులు ఎగిరిపోయాయి. వృక్షలు నేలకొరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.వడగళ్ల వాన కూడా లక్సెట్టిపేట మండలంలో వడగళ్ల వాన కూడా పడింది. కాగజ్ నగర్ లోనూ అనేక దుకాణాల పైకప్పులు ఎగిరిపోయాయి. 150 సంవత్సరాల చరిత్ర ఉన్న పోచమ్మ చెట్టు కూలిపోవడంతో వాహనాలను ఆ మార్గం నుంచి వెళ్లకుండా దారి మళ్లిస్తున్నారు. ఎండలు ముదుతున్న సమయంలో అకాల వర్షంతో ప్రజలు ఊరట చెందినా ట్రాఫిక్ సమస్య తలెత్తి ఇబ్బంది పడుతున్నారు.పెద్దపల్లిలో సైతంపెద్దపల్లి జిల్లా కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వడగళ్ల వాన కురిసింది.

# బంధన్ బ్యాంక్ మేనేజర్ బడా మోసం



**నల్లగొండ :** నల్లగొండ జిల్లా దేవరకొండ పట్టణంలోని బంధన్ బ్యాంక్ మేనేజర్ మహిళలను బడా మోసానికి గురిచేశారు. పొదుపు సంఘాల మహిళలు కట్టిన సుమారు 6 లక్షల రూపాయల డబ్బుతో బ్యాంకు మేనేజర్ ఉడాయించాడు. తమ డబ్బులు తమకు ఇప్పించాలని కోరుతూ పలువురు మహిళలు బ్యాంక్ ఎదుట ఆందోళన నిర్వహించారు.కోల్‌కత్తాలో హెడ్ ఆఫీస్ ఉన్న బంధన్ బ్యాంకు దేవరకొండ శాఖలో మొత్తం 104 గ్రూపులు, 1309 మంది సభ్యులు పొదుపు చేసుకున్నారు. బ్యాంకు నుండి తమ వ్యక్తిగత అవసరాల కోసం రుణాలు తీసుకొని వారం వారం డబ్బులు చెల్లించేవారు. ఈ క్రమంలో నవంబర్ 23న బంధన్ బ్యాంక్ శాఖలో కొండమల్లేపల్లి చెందిన సాయి తేజ మహిళా సంఘం పేరుతో ఒక్కొక్కరు రూ. 50,000 చొప్పున లోను తీసుకున్నారు. 5000 రూపాయలు ఖర్చులకు పోను 18 మంది సభ్యులకు ఒక్కొక్కరికి 45 వేల రూపాయలను బ్యాంకు సిబ్బంది చెల్లించారు. తీసుకున్న డబ్బులకు గాను ఒక్కో సభ్యురాలు వారాలు బ్యాంకు కట్టాల్సి ఉంది.

# చెట్టు సైజు, రిబ్బన్ రంగు నచ్చలేదని

**గౌరీపూర్ :**వంతెన శంకుస్థాపన కార్యక్రమంలో తాను అడిగిన హైట్ లో అరటి మొక్కలు పెట్టలేదని.. తాను కోరిన రంగు రిబ్బన్ కట్టలేదని.. తనలో అంతర్లీనంగా ఉండి ప్రపంచానికి కనిపించని మనిషిని బయటకు రప్పించారు ఓ ఎమ్మెల్యే! ఇందులో భాగంగా... ఆ కార్యక్రమాన్ని నిర్వహించే నిర్మాణ సంస్థ ఉద్యోగిపై చెయ్యి చేసుకున్నారు.. అరటి మొక్క పీకి దాడి చేశారు.అవును... శంకుస్థాపన కార్యక్రమంలో అస్సాంలోని తూర్పు బిలాసిపారాకు చెందిన ఏఐయూడీఎఫ్ ఎమ్మెల్యే షంసుల్ హుడా బహిరంగంగా ఓ వ్యక్తిని చేతితోనూ, ఆ తర్వాత అక్కడే పాతిన అరటి చెట్టుతోనూ కొట్టారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీనిపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఖేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.నివేదికల ప్రకారం... చువాపాట దైఖోవా మార్కెట్ వద్ద వంతెన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి హాజరయ్యారు తూర్పు బిలాసిపారా ఎమ్మెల్యే సంషుల్ హుడా.



అయితే.. ఈ కార్యక్రమానికి జరిగిన ఏర్పాట్లపై ఆయన అసంతృప్తిగా ఉన్నారంట. ప్రధానంగా రిబ్బన్ రంగు.. అది కట్టిన అరటి చెట్ల సైజు విషయంలో అతను చాలా సీరియస్ గా ఉన్నాడని అంటున్నారు.వాస్తవానికి ఈ కార్యక్రమం కోసం పొడవైన అరటి చెట్లు ఏర్పాటు చేయాలని.. వాటికి ఎరుపు రంగు రిబ్బన్ కట్టాలని ఎమ్మెల్యే ఆ(దే)శించారట! అయితే.. నిర్వాహకులు మాత్రం ఒకటిన్నర అడుగుల ఎత్తు మాత్రమే ఉన్న అరటి మొక్కలు, వాటికి పింక్ కలర్ రిబ్బన్ ను ఏర్పాటు చేశారంట. దీంతో.. అతను రిబ్బన్ కట్ చేయాలంటే వంగాల్సిన పరిస్థితి.ఈ సమయంలో కోపంతో ఊగిపోయిన ఎమ్మెల్యే హుడా... తన పక్కనే నిల్చుని ఉన్న నిర్మాణ సంస్థ ఉద్యోగి సోహిదుర్ రెహమాన్ ను కాలర్ పట్టుకుని లాగి గట్టిగా చెంపపై కొట్టారు. అక్కడిగో ఆగ్రహం చల్లారలేదో ఏమో కానీ.. అక్కడున్న అరటి మొక్కను పెకిలించి అతనిని కొట్టడం ప్రారంభించాడు. ఈ సమయంలో అక్కడున్నవారు అతనిని ఆపడానికి ప్రయ త్నిం చారు.ఈ గొడవ జరిగిన (మార్చి 18) రాత్రి రెహమాన్ గౌరీపూర్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశాడు. దీంతో... భారతీయ న్యాయ సం హిత సెక్షన్లు 115(2), 352, 351(2) కింద కేసు నమోదు చేసి నట్లు చెబుతున్నారు. ఈ సందర్భంగా ఈ ఎమ్మెల్యేపై కఠిన చర్య లు తీసుకోవాలని సీఎం హిమంత్ బిస్వా తెలుస్తోంది.

# ఉదయం 6.30 నుంచి 10.30 వరకే ఒంటి పూట బడులు

**హైదరాబాద్ :**వేసవి తీవ్రత పెరుగుతోంది. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోద వుతున్నాయి. ఇప్పటికే ఒంటి పూట బడులు అమలు చేస్తున్నారు. పదో తరగతి పరీక్షలు పూర్తయ్యే వరకు ఒంటి పూట బడుల నిర్వహణలో పరీక్షా కేంద్రాలుగా ఉన్న పాఠశాలల్లో టైమింగ్స్ లో మార్పు చేసారు. అయితే, వేడి పెరుగుతున్న వేళ విద్యార్థులకు ఇబ్బంది లేకుండా సమయాల్లోనూ మార్పుల అవసరనే సూచన లు అందుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఒంటి పూట బడుల పైన కీలక నిర్ణయాలు వెలువడుతున్నాయి.



ఒంటి పూట బడులుపెరుగుతున్న ఉష్ణోగ్రతల వేళ ఒడిశా ప్రభుత్వం తాజాగా ఒంటి పూట బడుల వేళల్లో మార్పులు చేసింది. ఒకటో తరగతి నుంచి 12 తరగతుల వరకు స్కూళ్లు ఇక నుంచి ఉదయం 6.30 నుంచి 10.30 వరకు మాత్రమే ఉంటాయని వెల్లడించింది. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. వేసవి ముగిసేవరకు ఈ నిర్ణయం అమల్లో ఉంటుందనిస్పష్టం చేసింది. అదే విధంగా వేసవి తీవ్రత వేళ విద్యార్థులకు నీరు, ఓఆర్?ఎస్ అందుబాటులో ఉంచాలని ఆదేశించింది. ఇక, ఇటు తెలుగు రాష్ట్రాల్లోనూ ఒంటి పూట బడులు ఇప్పటికే అన్ని స్కూళ్లల్లోనూ అమలు చేస్తున్నారు.మారిన వేళలుఏపీలో ఒంటిపూట బడుల్లో తాజాగా స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. తొలుత పదో తరగతి పరీక్షా కేంద్రాల్లో 1.15 గంటలకే పాఠశాలలు ప్రారంభమయ్యేవి. మిగిలిన స్కూళ్లకు ఉదయం 7:45 గంటల నుంచి 12:30 గంటల వరకు విద్యాసంస్థలు పని చేసాయి. అయితే, తాజాగా చేసి న మార్పులతో పదోతరగతి పరీక్ష కేంద్రాలున్న బడుల్లో మధ్యాహ్నం 1:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు కొనసాగనున్నాయి. మరోవైపు తెలంగాణలో ఈనెల 15 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభమయ్యాయి.పెరుగుతున్న ఎండల తోరెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ విద్యా సంవత్సరం ము గిసే వరకు ఒంటిపూట బడులు కొనసాగుతా యని అధి కారులు వెల్లడించారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పాఠ శాలలు పని చేయనున్నాయి. అయితే, పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో ఒంటి గంట నుంచి సాయం త్రం 5 వరకు తరగ తులు జరగనున్నట్లు అధికారులు వివరించారు. ప్రభుత్వ పాఠ శాలల్లో 12.30 గంటలకు మధ్యాహ్న భోజనం అందించి విద్యా ర్థులను ఇంటికి పంపనున్నట్లు వెల్లడించారు.

# మార్కెట్ లోకి కొత్త మద్యం బ్రాండ్లు

**అమరావతి :**మార్కెట్ లోకి కొత్త మద్యం బ్రాండ్లు వచ్చేస్తున్నాయి. ఇప్పటికే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు కొత్త మద్యం బ్రాండ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కీలక దశకు చేరింది. ఇందు కోసం దరఖాస్తులను ఆహ్వానించిన అధికారులు తాజాగా గడువు పొడిగించారు. ఇప్పటికే మద్యం ధరల పెంపు ప్రతిపాద నలను ప్రభుత్వానికి సమర్పించిన అధికారులు.. ఏప్రిల్ తొలి వారంలో కొత్త బ్రాండ్ల మద్యం ను అందుబాటులోకి తెచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే మద్యం ధరల పైన ఒక అంచనా కు వచ్చినట్లు తెలుస్తోంది.తాజా నిర్ణయంతోతెలంగాణ ప్రభుత్వం మద్యం ధరల పెంపు పైన అధికారుల ప్రతిపాదనల పైన తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇదే సమయంలో నూతన మద్యం బ్రాండ్ల కు సంబంధించిన దరఖాస్తులను సమర్పించేందుకు మార్చి 15 వరకు గడువు ఇవ్వగా.. తాజాగా గడువును ఏప్రిల్ 2 వరకు పొడిగి స్తూ నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణలో లేని విదేశీ, దేశీయ లిక్కర్, బీరు కంపెనీలు తమ మద్యం ఉత్పత్తి బ్రాండ్లను అమ్మకాలు జరుపుకునేందుకు వీలుగా.. టీజీబీసీఎల్‌కు 39 కంపెనీలు దరఖాస్తులు చేసుకున్నాయి. టీజీబీసీఎల్‌లో రిజిస్టర్ కాని కొత్త కంపెనీలు ఇతర రాష్ట్రాల్లో జరుపు న్న తమ మద్యం అమ్మకాలపై నాణ్యత ప్రమాణాలతో అమ్మకాలు జరుపుతున్నట్లుగా.. మద్యం అమ్మకాలపై ఎలాంటి



ఆరోపణలు లేవనే నిర్ధారణ సర్టిఫికేషన్ పత్రం దరఖాస్తుతో జత పరచాలని టీజీబీసీఎల్ స్పష్టం చేసింది.టీజీబీసీఎల్ కోరిన విధంగా సర్టిఫికెట్లను జతచేయడానికి సమయం పడుతుండటంతో.. దరఖాస్తు లకు గడువు పెంచాలనే అభ్యర్థనలు వచ్చాయి. దీంతో, కంపెనీల అభ్యర్థన మేరకు ఈ గడువును పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇక.. తెలంగాణ సరిహద్దు జిల్లాల్లో గతంలో ఏపీ వాసులు ప్రముఖ బ్రాండెడ్ మద్యం కొనుగోలు చేసేవారు. తాజాగా ఏపీలో రూ 99 కే మద్యం అందుబాటులో కి రావటంతో ఈ తరహా అమ్మకాలు తగ్గిపోయాయి. ఏపీతో పాటుగా పలు రాష్ట్రాల్లో రూ 99 కే మద్యం అందుబాటులోకి రావటంతో పెరిగిన అమ్మకాలు.. ఆదాయం పైన తెలంగాణ ఎక్సైజ్ శాఖలోనూ చర్చ జరుగుతోంది. ఈ సమయంలోనే మద్యం ధరల పెంపు కోసం అధికారులు ప్రభుత్వ అనుమతి కోసం వేచి చూస్తున్నారు. కొత్త బ్రాండ్లు అందుబాటులోకి వచ్చిన తరువాత కొత్త ధరల తో అమ్మకాలు చేసే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.ధరల పై కసరత్తుఏపీ సరిహద్దు ప్రాంతాల్లో తగ్గిన అమ్మకాల కారణంగా రాష్ట్ర మద్యం ఆదాయం దాదాపు రూ 1000 కోట్ల మేర తగ్గినట్లు చెబుతున్నారు. ఇక, తెలంగాణ కంటే ఏపీ రాష్ట్రంలో మద్యం ధరలు అధికంగా ఉన్నాయి. తెలంగాణలో రాయల్ చాలెంజ్ క్వార్టర్ రూ.210, ఫుల్ బాటిల్ రూ.840 ఉంటే, ఏపీలో క్వార్టర్ రూ.230, ఫుల్ బాటిల్ రూ.920గా ఉంది. క్వార్టర్‌పై రూ.20, ఫుల్ బాటిల్‌పై రూ.80 అదనపు ధర ఉంది. త్వరలోనే రాష్ట్రంలో మద్యం ధరలు పెంచేందుకు ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. క్వార్టర్‌పై రూ.20, బీరుపై రూ.10 ధర పెంచే యోచనలో ఉన్నట్లు తెలిసింది. ఏ బ్రాండ్ మద్యం ధర ఏ మేర పెంచాలనే అంశం పైన వివరాలు సమర్పించారు. ఈ ధరల విషయంలో ప్రభుత్వం ఏ మేర పెంచేందుకు అనుమతి ఇస్తుందనేది స్పష్టత రావాల్సి ఉంది.

# తెలుగు రాష్ట్రాలకు తొలి వందేభారత్ స్లీపర్

**ఒంగోలు :**తెలుగు రాష్ట్రాల్లో వందేభారత్ కు ఆదరణ పెరుగుతోంది. రెండు రాష్ట్రాలకు చెందిన ఎంపీలు సైతం డిమాండ్ ఉన్న రూట్లలో వందేభారత్ కేటాయింపు కోసం రైల్వే శాఖతో సంప్రదింపులు చేస్తు న్నారు. త్వరలో వందేభారత్ స్లీపర్ రైళ్లు పట్టాలెక్క నున్నాయి. తొలి విడతలోనే తెలుగు రాష్ట్రాల మీదుగా వందేభారత్ స్లీపర్ రావటం దాదాపు ఖాయమైంది. రూటు పైన స్పష్టత వచ్చింది. ఈ మేరకు కసరత్తు తుది దశకు చేరుకుంది.తొలి వందేభారత్ స్లీపర్ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో నడుస్తున్న వందేభారత్ రైళ్లకు ఆదరణ పెరుగుతోంది. అయిదు వందే భారత్ రైళ్లు కొనసాగుతున్నాయి. తాజాగా వందేభారత్ స్లీపర్ రైళ్లు పట్టాలెక్కేందుకు సిద్ధం కానున్న వేళ వందేభారత్ స్లీపర్ కోసం తెలుగు రాష్ట్రాల నుంచి డిమాండ్ పెరుగుతోంది. వందేభారత్ స్లీపర్ రైళ్లు తొలి విడతగా 9 సర్వీసులు ప్రారంభించేలా నిర్ణయం చేసారు. అందులో తెలుగు రాష్ట్రాలకు ఒకటి కేటాయించేలా నిర్ణయించినట్లు సమాచారం. దీనికి సంబంధించి రూట్ పైనా స్పష్టత వచ్చింది. ఈ రైళ్లలో ఏపీ ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ ఏసీ, ఏసీ త్రీ టైర్ అందుబాటులో ఉంటాయి. మొత్తం 1,128 బెర్తులు ప్రయాణీకులకు అందుబాటులో ఉంటాయి. మొత్తం 24 వందేభారత్ స్లీపర్ రైళ్ల కోసం ప్రస్తుతం ఆర్డర్లు ఉన్నాయి.విజయవాడ టు అయోధ్య

ఇక, తెలుగు రాష్ట్రాల నుంచి తొలి వందేభారత్ స్లీపర్ రైలు విజయవాడ నుంచి అయోధ్య / వారణాసి వరకు కేటాయించాలని సూత్ర ప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు.



విజయవాడ నుంచి వరంగల్ మీదుగా ప్రస్తుతం రెగ్యులర్ రైళ్లు ప్రయాణించే మార్గంలోనే వందే భారత్ స్లీపర్ ను అయోధ్య కు కేటాయించేలా నిర్ణయం ఉంటుందని తెలుస్తోంది. రాత్రి సమయం లోనే ఈ రైలు ఉండేలా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. అదే విధంగా సికింద్రాబాద్ నుంచి ఢిల్లీ కి వందేభారత్ స్లీపర్ రైలు ప్రతిపాదన పైన తుది కసరత్తు జరుగుతోంది. రైల్వే మంత్రికి నేరుగా ఈ రైలు కేటాయింపు కోసం వినతులు వస్తున్నాయి. అయితే, తొలి విడతలో ఏ మేరకు సాధ్యం అనే అంశం పైన అధ్యయనం చేస్తున్నట్లు సమాచారం. రైల్వే అధికారులు ఈ రెండు ప్రతిపాదనల్లో ప్రయాణీకుల డిమాండ్.. రద్దీ గురించి నివేదికలు ఇవ్వనున్నారు. రైల్వే మంత్రిత్వ శాఖ తుది నిర్ణయం తీసుకోనుంది. అయితే, తొలి విడతలోనే వందేభారత్ స్లీపర్ తెలుగు రాష్ట్రాలకు కేటా యింపు ఖాయంగా కనిపిస్తోంది.రెండు వందేభారత్ రైళ్లుఇదే సమయంలో ఏపీకి కొత్తగా వందేభారత్ రైళ్ల కోసం పార్లమెంట్ వేదికగా ఎంపీలు డిమాండ్లను రైల్వే శాఖ ముందుంచారు. నెల్లూరు, మైసూర్ మధ్య తిరుపతి మీదుగా కొత్త వందేభారత్ రైలును ప్రారంభించాలని అరకు ఎంపీ తనూజ రాణి రైల్వే మం త్రిని అభ్యర్థించారు. తిరుపతి, విశాఖ పట్నం మధ్య వందే భారత్ స్లీపర్ రైలును కూడా నడపాలని ఆమె అభ్యర్థించారు. ఏపీలో నడుస్తు న్న రైళ్లలో జనరల్ కోచ్‌ల సంఖ్యను పెంచాలని, అలాగే కొత్త వందే భారత్ రైళ్లను పెంచాలని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి డిమాండ్ చేశారు. ఏపీకి కేటాయించిన 73 అమృత్ భారత్ స్టేషన్ల అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ఆధునిక సౌకర్యాలతో ప్రయాణికులకు వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనులు 25 సంవత్సరాలుగా కొనసాగుతున్నాయని, డిమాండ్ చేసారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభం...





**శంకరపట్నం/ మార్చి 21** :శంకరపట్నం మండలంలో పదో తరగతి పరీక్షలు మొదటిరోజు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని తాడికల్ కేశవపట్నం మొలంగూర్ గ్రామాలలో పదో తరగతి సెంటర్లు పడగా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.ఈ నెల 21 నుండి ఏప్రిల్ 2 వరకు సమయం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు జరగనున్నాయి.కేశవపట్నం సెంటర్ లో 153, తాడికల్ లో 66, మొలంగూర్ సెంటర్ లో 52 మొత్తం మండల వ్యాప్తంగా మూడు సెంటర్లలో కలిపి 271 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని ఎంఈఓ లక్ష్మీనారాయణ తెలిపారు.

# గ్రోక్ ఏఐతో మామూలుగా ఉండదు.. తాట తీస్తుంది..

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కొత్తపుంతలు తొక్కుతోంది. మనిషి ఊహించిన దానికంటే అద్భుతమైన ఫలితాలను అందిస్తోంది. జనం కూడా వాటిని ఉపయోగించుకుని లాభాలు పొందుతున్నారు. ఈ నేపథ్యంలోనే రోజుకో కొత్త ఏఐ అందుబాటులోకి వస్తోంది. ఏఐకు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని పెద్ద పెద్ద కంపెనీలు సైతం రంగంలోకి దిగుతున్నాయి. కొత్త ఏఐని తయారు చేసి మార్కెట్‌లోకి వదులుతున్నాయి. నిన్నటి వరకు చైనాకు చెందిన డీప్‌సీక్ ప్రపంచవ్యాప్తంగా తెగ హల్‌చల్ చేసింది. ఇప్పుడు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన గ్రోక్ నెటిజన్లను పిచ్చెక్కిస్తోంది. అది కూడా లోకల్ భాషలో .. అచ్చం మనిషిలా సమాధానం ఇస్తూ అందరినీ ఆశ్చర్య పరుస్తోంది.

**సార్ అంటే సార్.. రా అంటే రా..:**గివ్ రెస్పెక్ట్ అండ్ టేక్ రెస్పెక్ట్ అని ఇంగ్లీష్‌లో ఓ మాట ఉంది. దాన్నే తెలుగులో మర్యాద ఇచ్చిపుచ్చుకో అంటారు. గ్రోక్ ఏఐ దీన్ని నూటికి నూరు శాతం ఫాలో అవుతోంది. మనం మర్యాదపూర్వకంగా ప్రశ్న అడిగితే.. అది మర్యాదపూర్వకంగా సమాధానం చెబుతుంది. మనం ' ఏరా ఎలా ఉన్నావు. తిన్నావారా?' అని అడిగితే.. అది ' నేను బానే ఉన్నాను రా.. నేను ఏఐని కదా తిండి తిననురా' అంటుంది. మనం మన ఫ్రెండ్‌తో చాట్ చేసినట్లు గ్రోక్‌తో చేస్తే.. అది కూడా మనకు మన ఫ్రెండ్‌లానే రిప్లైలు ఇస్తుంది. ఇప్పుడు ఇండియా మొత్తం గ్రోక్ మీద చర్చ జరుగుతోంది. కొంతమంది కావాలనే దాంతో తప్పుగా ప్రవర్తిస్తున్నారు. అది వారికి అర్థం అయ్యేలాగే సమాధానాలు ఇస్తుంది. మనం తిడితే.. అది కూడా తిడుతుంది.

**గ్రోక్ ఏం చేయగలదు..:**గ్రోక్ 3ని ఎలాన్ మస్క్ కంపెనీ xAI డెవలప్ చేసింది. సూపర్ కంప్యూటర్ కొలోసస్‌పై గ్రోక్ రన్ అవుతుంది. ఇది కోడింగ్, మ్యాథ్స్ ప్రాబ్లమ్స్ సాల్వ్ చేయడం, ఇమేజ్‌లు క్రియేట్ చేయడం, గేమ్స్ బిల్డ్ చేయడం వంటి చాలా రకాల పనులు చేయగలదు. ఇప్పుడు వరకు అందుబాటులో ఉన్న ఏఐల కంటే ఇది చాలా భిన్నంగా ఉంది. చాట్ జీపీటీ, జెమినీ, డీప్‌సీక్, కోపైలట్ వంటి ఏఐలు మనం ఏమన్నా.. ఒక వేళ తిట్టినా మర్యాద పూర్వకంగానే సమాధానం ఇస్తాయి. ఆలస్యం అయితే.. సారీ చెబుతాయి. కానీ, గ్రోక్ మాత్రం తీవ్రంగా స్పందిస్తోంది. గ్రోక్ నిజంగా ఉపేంద్రకు ఏఐ వర్షన్‌లాగా ఉంది. ఫిల్టర్ లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడేస్తోంది. బూతులు తిడుతోంది.

**గ్రోక్ ప్రవర్తనపై కేంద్రం దృష్టి..:**కొద్దిరోజుల క్రితం టోకా అనే యూజర్ గ్రోక్‌ను ఓ ప్రశ్న అడిగాడు. దానికి గ్రోక్ త్వరగా స్పందించలేదు. దీంతో సహనం కోల్పోయిన టోకా దాన్ని తిట్టాడు. గ్రోక్ ఊరుకుంటుందా.. అది కూడా హిందీ భాషలో రెచ్చిపోయి మరీ తిట్టింది. ఇక అప్పటినుంచి ఇండియాలో గ్రోక్ పాపులారిటీ పెరిగిపోయింది. జనం కావాలనే గ్రోక్‌ను గోకి మరీ తిట్టించుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే గ్రోక్ ఏఐ బూతు పదాలు ఉపయోగించటంపై కేంద్రం దృష్టి పెట్టింది. గ్రోక్ బూతులు తిట్టకుండా ఉండేలా చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు కేంద్ర సమాచార, సాంకేతిక మంత్రిత్వ శాఖ.. గ్రోక్‌పై ట్విటర్ ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. గ్రోక్ అలా తప్పుగా నడుచుకోవడానికి గల కారణాలు తెలుసుకుంటున్నట్లు సమాచారం.

# దేశంలో పెట్రోల్, డీజిల్‌పై అత్యధిక పన్ను విధిస్తున్న రాష్ట్రం తెలంగాణ.. ఏ రాష్ట్రాల్లో ఎంత?

దక్షిణాది రాష్ట్రాలు అత్యధికంగా అమ్మకపు పన్ను వసూళ్లను కలిగి ఉన్నాయి. దాదాపు 30 శాతం. దీని తరువాత ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. ఇక్కడ ఇది 22 శాతం, 26 శాతం మధ్య ఉంటుంది. పశ్చిమ భారతదేశంలో ఈ సంఖ్య 25 నుండి 29 శాతానికి చేరుకుంటుంది. అదే సమయంలో ఈ శాతం తూర్పు..దేశంలో పెట్రోల్, డీజిల్‌పై ఆయా రాష్ట్రాలు పన్ను విధిస్తుంటాయి. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ట్యాక్స్ ఉంటుంది. మరీ మీ రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్‌పై ఎంత పన్ను విధిస్తున్నారో తెలుసా? దేశంలోని ప్రతి రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతానికి పెట్రోల్, మద్యంపై పన్ను భిన్నంగా ఉంటుంది. రాష్ట్రాలు తమ సౌలభ్యం, అవసరాలను బట్టి పన్నులను పెంచుతూ లేదా తగ్గిస్తూనే ఉంటాయి. దక్షిణ భారత రాష్ట్రాలు పన్ను చెల్లింపులలో అత్యధిక వాటాను కలిగి ఉన్నాయి. ఇది దాదాపు 30 శాతం. దీని తరువాత ఉత్తర భారత రాష్ట్రాలు ఉన్నాయి.ఎస్‌బీఐ నివేదిక ప్రకారం.. దేశంలో పెట్రోల్, డీజిల్‌పై అత్యధిక పన్నులు విధించే రాష్ట్రాలలో తెలంగాణ ముందంజలో ఉంది. ఇక్కడ పెట్రోల్‌పై 35.20 శాతం వ్యాట్, డీజిల్‌పై 27 శాతం వ్యాట్ విధిస్తుంది. దీని తరువాత కేరళ ఉంది. ఇక్కడ పెట్రోల్‌పై 30.08 శాతం అమ్మకపు పన్ను, లీటరుకు రూ.1 అదనపు అమ్మకపు పన్ను, 1 శాతం సెస్, లీటరుకు రూ.2 సామాజిక భద్రతా సెస్ విధిస్తుంది.ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై 31 శాతం వ్యాట్ ఉంది. లీటరుకు 1 రూపాయి రోడ్ డెవలప్‌మెంట్ సెస్, 22.25 శాతం వ్యాట్, రూ. డీజిల్ పై 4 వ్యాట్, అలాగే రూ. లీటరుకు 1 రూపాయల రోడ్డు అభివృద్ధి సెస్ వర్తిస్తుంది. మహారాష్ట్రలో పెట్రోల్‌పై 25 శాతం వ్యాట్, లీటరుకు రూ. 5.12 అదనపు పన్ను, డీజిల్‌పై 21 శాతం వ్యాట్ విధిస్తున్నారు. కర్ణాటకలో పెట్రోల్‌పై 29.84 శాతం అమ్మకపు పన్ను, డీజిల్‌పై 18.44 శాతం అమ్మకపు పన్ను విధిస్తున్నారు. అందువల్ల ఈ రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్‌పై పన్ను భారం అత్యధికంగా ఉంది.దక్షిణాది రాష్ట్రాలు అత్యధికంగా అమ్మకపు పన్ను వసూళ్లను కలిగి ఉన్నాయి. దాదాపు 30 శాతం. దీని తరువాత ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. ఇక్కడ ఇది 22 శాతం, 26 శాతం మధ్య ఉంటుంది. పశ్చిమ భారతదేశంలో ఈ సంఖ్య 25 నుండి 29 శాతానికి చేరుకుంటుంది. అదే సమయంలో ఈ శాతం తూర్పు, ఈశాన్య భారతదేశంలో అత్యల్పంగా ఉంది. అంటే 7 శాతం, 8 శాతం మధ్య ఉంది.గుజరాత్‌లో అతి తక్కువ పన్నులు ఉన్నాయి.

# దంపతుల హత్యకేసులో నిందితులకు జీవిత ఖైదు



**వికారాబాద్ జిల్లా మార్చి 21 :** వికారాబాద్ జిల్లాలో సంచలనం రేపిన దంపతుల హత్య కేసులో కేసులో నిందితులకు జీవిత ఖైదు, ఒక్కొక్కరికి రూ.2,000 జరిమానా విధిస్తూ ప్రిన్సి పల్ డిస్ట్రిక్ట్ జడ్జి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి,తీర్పు ఇచ్చినట్లు తెలిపిన జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి తెలిపారు. జరిమానా చెల్లించకపోతే అదనంగా ఏడాది కఠిన కారాగార శిక్ష అనుభవిం చాలని ఆదేశించారు. వికారాబాద్ జిల్లా ధారూర్ మండలం నాగసముందర్ గ్రామంలో 2012లో ఈ దారుణహత్య చోటు చేసుకుంది.చౌట వెంకటేశం తన తల్లితో అక్రమ సంబంధం ఉందని చౌట మల్లేశం,ను హత్య చేసిన కేసులో వెంకటేశం జైలుకు వెళ్లాడు.ఈ హత్యతో మల్లేశం బంధువులు, వెంకటేశం కుటుంబంపై కక్ష్య పెంచుకున్నారు.అదే ఏడాది డిసెంబర్ 24న చిన్న నర్సిహులు,అంజమ్మ దంపతులపై బందెప్ప సహా ఆరు గురు గొడ్డళ్లు, కోడవళ్లతో దాడి చేసి చంపారు.ఆ సమయంలో అడ్డుకున్న వారి కూతురు బాలమణిపైనా హత్యాయత్నం జరిగింది.ఈ ఘటనపై ఎస్హెచ్ఓ రమేశ్ కేసు నమోదు చేయగా,ధారూర్ సీఐ లచ్చిరామ్, విజయ్ లాల్ విచారణ పూర్తి చేసి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టు విచారణ అనంతరం గురువారం నిందితులకు జీవిత ఖైదు, బాలమణిపై హత్యాయత్నానికి 10ఏళ్ల శిక్ష, రూ.1,000 జరిమానా విధించినట్టు తెలిపారు.

# జల్సాలకు అలవాటు పడి విద్యుత్ మోటార్ల చోరీ



**శంకరపట్నం/ మార్చి 21** :జల్సాలలకు అలవాటు పడి విద్యుత్ మోటర్లు చోరీ చేస్తున్నారని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ తెలిపారు.శంకరపట్నం మండలం కేశవపట్నం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.కేశవపట్నం గ్రామానికి చెందిన ఎండి అఫ్రోజ్ (20) తండ్రి బసీర్, బిజిలి శ్రీను తండ్రి రాములు, కంపెల్లి అనిల్ తండ్రి శంకర్ జల్సాలకు అలవాటు పడి డబ్బు సంపాదించాడనికి అందరూ కలిసి రైతులు తమ వ్యవసాయ బావులకు పెట్టుకున్న కరెంట్ మోటార్లను రాత్రి వేళల్లో ఎవరు లేని సమయంలో ఎత్తుకెళ్లి అమ్మేసి జల్సాలు చేస్తుంటారని పేర్కొన్నారు.శుక్రవారం రోజు వారు దొంగతనం చేసిన మోటార్లను అమ్మడానికి బిజిలి శ్రీను ఇంటి వద్ద ఉన్నాయన్న సమాచారం మేరకు వెళ్లి తనిఖీ చేయగా 6 కరెంట్ మోటార్స్ దొంగిలించడానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని A -1 ఎండి అఫ్రోజ్,A-2 బిజిలి శ్రీను,A-3 కంపెల్లి అనిల్ పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి తెలిపారు.హుజురాబాద్ రూరల్ సీఐ వెంకటి, కేశవపట్నం ఎస్సై రవి ఉన్నారు.

# ఇరవై రెండు భాషలకూ అధికార హోదా

భారత గణతంత్ర రాజ్య అధికార భాషగా హిందీ! ఇంకెంతకాలం ఈ ప్రహసనం? జరూరుగా ముగించేద్దాం. ఈ పరిత్యజనం వల్ల హిందీ ప్రాభవానికి ఎటువంటి హాని సంభవించదు. నిరంతరం బాల రాజు హోదాలో ఉండడం వల్ల హిందీకి మేలు జరగదుబీ దేశ శ్రేయస్సుకూ తోడ్పడదు. ఈ హోదా తగ్గింపు హిందీని వివిధ భారతీయ భాషలతో సమస్థాయిలో కలుపుతుంది. నష్టమేమిటి? దానివల్ల అసలు భాషా వివక్షకు కారణమైన ఆంగ్ల భాషా సామ్రాజ్యవాదంపై తీవ్ర చర్చను నిరోధిస్తున్న 'హిందీ విధింపు' అన్న భావావేశాల దారి మళ్లింపు వ్యవహారం అన్న అడ్డు తొలగిపోతుంది. ఇది, భావాలలో స్వరాజ్యం దిశగా ఒక గొప్ప ముందడుగు అవుతుందేమో! హిందీ భాష విషయమై గత 75 సంవత్సరాలుగా అనుసరిస్తున్న విధానం ఆశించిన లక్ష్యాలను నెరవేర్చకపోగా ప్రతికూల ఫలితాలను మాత్రమే ఇస్తోంది. మాట్లాడే ప్రజల సంఖ్య అత్యధికంగా ఉన్న కారణంగా భారతీయ భాషా ప్రపంచ వైవిధ్యంలో హిందీకి ఒక ప్రత్యేక స్థానమున్నది. జనాభా గణన ప్రక్రియలో హిందీ భాష మాట్లాడేవారుగా వర్గీకృతమైన జనుల సంఖ్య 60 కోట్లకు (దేశ జనాభాలో 42 శాతంకు) పైగా ఉన్నది.ప్రపంచంలో అత్యధిక ప్రజలు మాట్లాడే భాషలలో హిందీ నాల్గవ స్థానంలో ఉన్నది. మరే ఇతర భారతీయ భాషకు ఇటువంటి ప్రాధాన్యం లేదు, పొందలేదు కూడా. బహు భాషామయమైన మన జాతి జీవితంలో హిందీ ఒక వారధిగా ఉపయోగపడగలదు. అయితే తనలో అంతర్గతం చేసుకున్న బహు భాషల మూలాలను, ఇతర భారతీయ భాషలకు విస్తరించిన తన ప్రభావాన్ని నిలుపుకుని అభివృద్ధిపరచుకోగలిగితే హిందీ ఒక వారధి భాషగా తప్పకుండా వెలుగొందుతుంది. భారతీయ భాషా జగత్తులో అత్యున్నత హోదాను ఆకాంక్షిస్తూ ప్రతి ఒక్కరి నుంచి గౌరవాదరాలను అపేక్షించే 'శుద్ధ' హిందీ అంతిమంగా మతతత్వానికి ఆలంబన అవుతుంది. సాంస్కృతిక విభేదాలను పెంచి, జాతీయ సమైక్యతను బలహీనపరుస్తుంది. హిందీకి అధికార భాష హోదా దానికి మేలు చేయకపోగా హాని మాత్రమే చేసింది. తనలో అంతర్గతం చేసుకున్న భాషలకు సవతి తల్లిగాను, ఇతర భారతీయ భాషలకు అత్తగారుగాను పరిణమించింది. అటూ ఇటూ ఎవరి నుంచి గౌరవాన్ని పొందలేకపోతోంది. దీనికి తోడు ఇప్పుడు హిందీని దేశవ్యాప్తంగా అధికార భాషగా చేసేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాలతో పరిస్థితులు మరింతగా విషమించాయి. ప్రముఖ కవి, రచయిత, పాత్రికేయుడు రఘువీర్ సహాయ్ తన 'హమారి హిందీ' అన్న కవితలో భార్యను కోల్పోయిన సంపన్న వృద్ధుడి కొత్త, పడుచు భార్యగా పోల్చాడు! ఆయన ఆ పద్యం ఆరు దశాబ్దాల క్రితం రాశారు. అప్పటికీ ఇప్పటికీ పరిస్థితిలో మార్పు లేదు. ఏమైనా మార్పు ఉంటే అది ఆంగ్ల భాష తన స్థానాన్ని మరింతగా బలోపేతం చేసుకోవడమే. హిందీ భాష మాట్లాడే ప్రజలు అందరూ తమ బిడ్డలను ఆంగ్ల మాధ్యమ పాఠశాలల్లో చేర్పించేందుకే ఆరాటపడుతున్నారు. హిందీ రాష్ట్రాలలోని మధ్యతరగతి' విద్యావంతులలో ఎంతమంది హిందీ దినపత్రికను చదువుతున్నారు? ఇంట వారు మాట్లాడే భాష అటు హిందీనూ కాదు, ఇటు ఆంగ్లమూ కాదు. రెండిటి మిశ్రమం. అదొక సంకర భాష. ఆంగ్లంతో సరిచూసినప్పుడు హిందీ ఎంత అప్రధానంగా ఉంటుందో నిత్య సామాజిక జీవితంలో కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. ఇంగ్లీష్ స్పీకింగ్ కోర్సులకు హిందీ దినపత్రికల నిండా వాణిజ్య ప్రకటనలే. తల్లిదండ్రులు తమ బిడ్డలను అతిథులకు వచ్చీరాని ఆంగ్లంలో పరిచయం చేస్తుంటారు. యువజనులు తమ స్నేహితుడు లేదా స్నేహితురాలును ఆకట్టుకునేందుకు వచ్చీరాని ఆంగ్లంలో వింతగా మాట్లాడుతుంటారు! ఆంగ్లానికి విలువ పెరుగుతోంది. హిందీకి ఆదరణ తగ్గుతోంది. ప్రపంచపు నాల్గవ అతి పెద్ద భాషను దానిని మాట్లాడే రాష్ట్రాలలోనే బోధించడం సాధ్యం కావడం లేదు. ఇక హిందీని నేర్చుకోవాలని ఇతరులను ఎలా బలవంతపెట్టడం? హిందీ మాతృభాషగా ఉన్న ఐదవ తరగతి గ్రామీణ విద్యార్థులలో రెండవ తరగతి హిందీ పాఠ్యగ్రంథంలోని పాఠాలను ఒక పేరా కూడా తప్పులు లేకుండా చదవలేకపోతున్నారని అసర్ సర్వే వెల్లడించింది. హిందీ మాధ్యమంలో కళాశాల విద్యను అభ్యసించిన పట్టభద్రులు వ్యాకరణ యుక్త హిందీని రాయలేకపోతున్నారు. వారి హిందీ పదాల అక్షర క్రమం కూడా సరిగ్గా ఉండదు. మరీ ముఖ్యంగా హిందీ భాష ఒక మేధో సంస్కృతిని సృష్టించనేలేదు.ప్రపంచ స్థాయి ఉత్తమ సాహిత్యాన్ని హిందీ రచయితలు సృజిస్తున్నారు. అయితే హిందీ రాష్ట్రాల ప్రజానీకంలో ఎంత మంది సమకాలీన మహా రచయిత వినోద్ కుమార్ శుక్లా పేరును గుర్తుపట్టగలరు? అసాధారణ పాత్రికేయులు ఉన్నారు. అయితే ఉత్తమ, ఉత్కృష్ట పాత్రికేయానికి ఆలంబనగా ఉన్న వార్తా పత్రిక ఒక్కటీ లేదు కదా. అధునాతన వైజ్ఞానిక, సాంకేతిక, సామాజిక శాస్త్రాల విషయం అటుంచండి, ఏ విద్యా విభాగంలోను లక్షలాది విద్యార్థుల అవసరాలను తీర్చే పాఠ్య గ్రంథాలు లేనే లేవు. మరి హిందీ మాధ్యమంలో ఉన్నత విద్యాభ్యాసం వల్ల ప్రయోజనమేముంది? నవీన భావాల వ్యాప్తికి దోహదం చేసిన చివరి హిందీ మ్యాగజైన్ దిన్ మాన్ (కాకతాళీయంగా దీనికి ఎడిటర్ రఘువీర్ సహాయ్) యాభై సంవత్సరాల క్రితమే మూతపడింది. పాఠశాలలో హిందీలో మాట్లాడితే బాలలకు జరిమానా విధించే పరిస్థితులు ఉన్న దేశం మనది. మరి హిందీ ఆధిపత్యం గురించి మాట్లాడడం ఒక క్రూర పరిహాసమే సుమా! ఆధిపత్యంలో ప్రభావశీల నియంత్రణ, సాంస్కృతిక న్యాయబద్ధత అంతర్గతంగా ఉంటాయి. హిందీకి ఇవేవీ లేవు. భారతీయ పాలకవర్గాల భాష ఇంగ్లీష్. దానికి సాంస్కృతిక ప్రాబల్యమున్నది. ఆర్థిక వనరులు ఉన్నాయి. శక్తిమంతమైన విద్యా సంబంధిత పరిశ్రమ మద్దతు ఉన్నది. ఆ భాష ఎవరి మీదైతే పెత్తనం చేస్తుందో వారు దానిని రక్తగతం చేసుకున్నారు. సాంస్కృతిక అధిపత్యమంటే ఇదే కదా? హిందీ భాషా దురభిమానులు ఎంతగానా అహంకారాన్ని ప్రదర్శిస్తున్నా హిందీని హిందీయేతర భాషల వారిపై రష్యన్ భాషను, సోవియట్ యూనియన్‌లో రష్యన్ భాషను, రష్యనేతర ప్రజలపై రుద్దినట్టు రుద్దలేదు. భారతీయ భాషా వైవిధ్యాన్ని గౌరవించడం వల్లే భారత గణతంత్ర రాజ్యం సమైక్యంగా మనగలుగుతోంది. అయితే హిందీ విధింపు అన్న ఆరోపణలో నిజం లేకపోలేదు అధికార భాషగా హిందీని ప్రోత్సహించడం దాని సాధికారతకు చేసిన మేలు ఏమీ లేదు. బిల్ బోర్డులు, నేమ్ బోర్డులు హిందీలోనే ఉండాలనడం హిందీయేతర భాషల వారికి ఆగ్రహం కలిగిస్తోంది. భారత ప్రభుత్వం కొత్త పథకాలకు, కార్యక్రమాలకు, చట్టాలకు కూడా హిందీ లేదా సంస్కృతంలో పేర్లు పెట్టడం హిందీయేతర భాషల వారికి చిరాకు కలిగిస్తోంది. దీనికి తోడు హిందీ భాషీయులు తమది 'జాతీయ భాష' అని ఎల్ల వేళలా ఘోషించడం ఆ భాష పట్ల వ్యతిరేకతను మాత్రమే పెంచుతోంది. హిందీ 'జాతీయ భాష' అనేందుకు ఎలాంటి చట్టబద్ధత గానీ, రాజ్యాంగ బద్ధత గానీ లేదు కదా. కేవలం ప్రభుత్వ కార్యాలయాలలో మాత్రమే అది అధికార భాషగా పరిగణింపబడుతోంది. దీని పర్యవసానాలు పూర్తిగా ప్రతికూలంగా ఉంటున్నాయి. ఈ వాస్తవాల దృష్ట్యా నేను ఒక ప్రతిపాదన చేస్తున్నాను. రాజ్యాంగం ఎనిమిదో షెడ్యూలులోని 22 భాషలకు అధికార భాష హోదా కల్పించాలి. మనకు ఒక జాతీయ అధికారిక, లేదా అనుసంధాన భాష అవసరం లేదు. సెప్టెంబర్ 14ను హిందీ దినోత్సవంగా కాకుండా భారతీయ భాషలు అన్నిటినీ గౌరవించేందుకు భాషా దినోత్సవంగా నిర్వహించాలి. హిందీని ప్రోత్సహించేందుకు శత విధాల చేస్తున్న ప్రయత్నాలు అన్నిటినీ భారత ప్రభుత్వం నిలిపివేయాలి. అనుసంధాన భాష అవసరమైనవారు దానిని తమకు తామే ఎంపిక చేసుకోవాలి.అనుసంధాన భాషగా గౌరవం పొందాలని హిందీ ఆశిస్తుంటే ఇతర భాషలతో సంకరమయ్యేందుకు సిద్ధమవ్వాలి. 'సరైన' హిందీని నిర్ణయించి నమోదు చేసేందుకు ఒకటి గాక బహుళ సంస్థలను అనుమతించాలి. హిందీని ప్రమోట్ చేయడానికి బదులు భారతీయ భాషలను ప్రోత్సహించడం, అభివృద్ధిపరచడమమే జాతీయ లక్ష్యంగా ఔదలదాల్చాలి. 'ఇంగ్లీష్‌ను బహిష్కరించాలి' అన్న ఒకనాటి లోహియా నినాదం ఇంకెంత మాత్రం పనిచేయదు. 'భాషలను అభివృద్ధిపరచడమే' మన ఉద్ఘోష కావాలి. ఉద్యమ ఉద్వేగంతో, సంకల్ప శుద్ధితో ఈ విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తించాలి. మొత్తం 22 భాషలలోను ఉన్నత విద్యకు అవసరమైన పుస్తకాలు అన్నిటినీ అనువాదం చేసుకోవాలి. బాలసాహిత్యాన్ని పునః సృజించుకోవాలి. ఇందుకు అవసరమైన ఆర్థిక వనరులు ప్రభుత్వం సమకూర్చాలి. దీనితో పాటు 'మాండలికాలు'గా మాత్రమే పరిగణన పొందుతూ, ఎనిమిదో షెడ్యూలులో లేని కనీసం 100 భాషలను కాపాడేందుకు అవసరమైన సంస్థలను ఏర్పాటు చేసి వాటికి అన్ని విధాల మద్దతునివ్వాలి. ప్రతి ఒక్కరికీ మాతృభాషలో విద్య సమకూర్చాలనే విద్యాహక్కు నిర్దేశాన్ని అమలుపరిచేందుకు చిత్తశుద్ధితో పూనుకోవాలి. హిందీ ప్రజల భాష. అది అలా ఉండిపోవడమే దానికి అన్ని విధాల మేలు.

# వెన్నతో ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో తెలుసా..?

## ఏయే వ్యాధులను నయం చేసుకోవచ్చంటే..?



గ్రామీణ ప్రాంతాల్లో ఉంటే చాలా మంది దగ్గర పశువులు ఉంటాయి కనుక వారి దగ్గర ఎల్లప్పుడూ పెరుగు, వెన్న, నెయ్యి, పాలు వంటి ఆహారాలకు కొదువ ఉండదు. ముఖ్యంగా చాలా మంది అప్పటికప్పుడు తయారు చేసిన సహజసిద్ధమైన వెన్నను తినేందుకు ఎంతో ఆసక్తిని చూపిస్తారు. అన్నంలో నెయ్యి కన్నా వెన్న కలిపి తింటే ఎంతో రుచిగా ఉంటుంది. పిల్లలకు వెన్నను కూడా పెడుతుంటారు. అయితే వెన్నను తినడం వల్ల అనేక లాభాలు ఉంటాయి. ఆరోగ్యపరంగా మనకు వెన్న అనేక ప్రయోజనాలను, పోషకాలను అందిస్తుంది. గేదె లేదా ఆవు పాలతో తయారు చేసిన వెన్నను ఉపయోగించవచ్చు. వెన్నలో 20 నుంచి 25 శాతం వరకు నీరు ఉంటుంది. వెన్నను తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి.వెన్నలో అనేక రకాల పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ ఎ, డి, ఇ, కె2లతో పాటు అనేక మినరల్స్ కూడా ఉంటాయి. వెన్నలో ఉండే బ్యుటిరేట్ అనే సమ్మేళనం మానసిక వ్యాధులను తగ్గిస్తుంది. కనుక వెన్నను తింటే ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి మానసిక సమస్యలు తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢంగా నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. వెన్నను తినడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. ఉదయం దీన్ని తింటే రోజంతటికీ కావల్సిన శక్తి లభిస్తుంది. దీంతో ఎంత పనిచేసినా అలసట, నీరసం ఉండవు. యాక్టివ్‌గానే ఉంటారు. బద్ధకం పోతుంది. వెన్నలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. కడుపు నొప్పిగా ఉన్నప్పుడు కొన్ని సార్లు పేగులు వాపులకు గురవడం వల్ల కూడా జరుగుతుంది. అలాంటప్పుడు వెన్నను తింటే ఫలితం ఉంటుంది.వెన్న గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. వెన్నలో కాంజుగేటెడ్ లినోలిక్ యాసిడ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది గుండెను రక్షిస్తుంది. చాలా మంది వెన్నను తింటే కొవ్వు పెరుగుతుందని భావిస్తారు. కానీ అది నిజం కాదు. వెన్నను తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కానీ పరిమిత మోతాదులో తినాలి. అతిగా తినకూడదు. అలాగే వెన్న తినడం వల్ల శరీరంలోని కొవ్వు కరుగుతుంది.అధిక బరువు తగ్గుతారు. స్థూలకాయం ఉన్నవారికి వెన్న ఎంతగానో మేలు చేస్తుంది.ముఖ్యంగా పొట్ట దగ్గరి కొవ్వును తగ్గించుకోవచ్చు. వెన్నలో యాంటీ ఆక్సిడెంట్లు, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. క్యాన్సర్‌ల నుంచి రక్షణను అందిస్తాయి.క్యాన్సర్ కణాలు పెరగ కుండా చూస్తాయి.వెన్నలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగ ల్ లక్షణాలు ఉంటాయి. ఇవి ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. ముఖ్యంగా చర్మ సమస్యలు ఉన్న చోట వెన్నను రాస్తుంటే త్వరగా ఉపశమ నం లభించి గాయాలు, పుండ్లు, దురదలు వంటివి తగ్గుతాయి. వెన్నను తరచూ తింటుంటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు రాకుండా అడ్డుకట్ట వేయవచ్చు. వెన్నలో క్యాల్షియం అధికంగా ఉంటుంది.

# కేకేఆర్ ఆర్సీబీ.. గెలుపెవరిది

ఐపీఎల్ 2025 మెగా సమరం శనివారం అట్టహాసంగా ప్రారంభం కానుంది. వచ్చే రెండు నెలల పాటు క్రికెట్ అభిమానులకు పండగే పండగ. తొలి మ్యాచ్ లో కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది. ఈ సీజన్ లో టైటిలే లక్ష్యంగా అన్నీ జట్లు వ్యూహాలకు పదును పెట్టి బరిలోకి దిగుతున్నాయి.తొలి మ్యాచ్ లీగ్‌లోని రెండు అత్యంత ప్రజాదరణ పొందిన జట్ల మధ్య జరగబోతోంది. ఓ వైపు ఆర్సీబీకి విరాట్ కోహ్లీ ఉంటే.. మరో వైపు కేకేఆర్ కు ఆండ్రీ రస్సెల్ ఉన్నాడు.
ఈడెన్ గార్డెన్స్ కేకేఆర్‌కు బలమైన కోటఈడెన్ గార్డెన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్‌కు బలమైన కోటగా పరిగణిస్తారు. ఈ స్టేడియం చాలా పెద్దది. ఐపీఎల్ చరిత్రలో ఎన్నో చిరస్మరణీయ క్షణాలు ఉన్నాయి. కేకేఆర్ కు ఇక్కడ మంచి రికార్డు ఉంది. కోల్‌కతా జట్టు 90 మ్యాచ్‌లలో 52 మ్యాచ్‌లు గెలిచింది. మరోవైపు ఈడెన్ గార్డెన్స్‌లో ఆర్సీబీకి కష్టమే. వారు ఇక్కడ 13 మ్యాచ్‌లలో 5 మాత్రమే గెలిచారు. ఈడెన్ గార్డెన్స్ పిచ్ సాధారణంగా బ్యాట్స్‌మెన్ కు అనుకూలంగా ఉంటుంది. కానీ స్పిన్ బౌలర్లు చాలా సార్లు విజయవంతమయ్యారు.
గెలుపు అంచనాల ప్రకారం.. కేకేఆర్ గెలిచే అవకాశాలు 53.79 శాతం ఉన్నాయి. ఆర్సీబీ గెలిచే అవకాశం 46.21 శాతం ఉంది. కానీ టీ20 క్రికెట్ లో ఏదైనా జరగొచ్చు. ఆ రోజు జట్లు ఎలా ఆడతాయనే దానిపై అంతా ఆధారపడి ఉంటుంది. రెండు జట్లలోనూ అనుభవజ్ఞులైన, యువ ఆటగాళ్లు ఉన్నారు. కాబట్టి ఈ మ్యాచ్ చాలా ఆసక్తికరంగా ఉండబోతోంది. ఎవరు గెలుస్తారో చెప్పడం కష్టం. కానీ బాగా ఆడే, ఒత్తిడిలో ప్రశాంతంగా ఉండే జట్టు గెలిచే అవకాశం ఎక్కువగా ఉంటుంది.కేకేఆర్ జట్టు బలంగా ఉంది. ఇందులో ఆండ్రీ రస్సెల్, సునీల్ నరైన్, క్వింటన్ డికాక్ వంటి ఆటగాళ్లు ఉన్నారు. రస్సెల్ తన విధ్వంసక బ్యాటింగ్, బౌలింగ్ తో రాణించగలడు. కేకేఆర్ జట్టుకు రస్సెల్ కీలక ఆటగాడు. సునీల్ నరైన్ స్పిన్,



డికాక్ దూకుడు బ్యాటింగ్ జట్టుకు మరింత బలం. రఘువంశీ, హర్షిత్ రాణా వంటి యువ ఆటగాళ్ళు జట్టుకు మంచి సమతుల్యతను అందిస్తారు.ఆర్సీబీ జట్టు విరాట్ కోహ్లీపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. ఈడెన్ గార్డెన్స్‌లో కోహ్లీకి చాలా మంచి రికార్డు ఉంది. కోహ్లీతో పాటు జట్టులో టిమ్ డేవిడ్ వంటి పేలుడు బ్యాట్స్‌మెన్, లియామ్ లివింగ్‌స్టోన్ వంటి ఆల్ రౌండర్లు కూడా ఉన్నారు. ఆర్సీబీ బౌలింగ్ దాడికి జోష్ హేజిల్‌వుడ్, భువనేశ్వర్ కుమార్ బాధ్యత వహిస్తారు. వారు కేకేఆర్ బ్యాటింగ్‌లోని బలహీనతను కనుగొనడానికి ప్రయత్నిస్తారు.ఇద్దరూ కొత్త కెప్టెన్లే...ఈ సీజన్ లో విజయమే లక్ష్యంగా కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కొత్త సారథులతో బరిలోకి దిగుతున్నాయి. సీనియర్ బ్యాటర్ రహానే కేకేఆర్ కు సారథ్యం వహిస్తుండగా, రజత్ పటిదార్ ఆర్సీబీకి నాయకత్వం వహించనున్నాడు. దీంతో తొలి మ్యాచ్ లోనే కొత్త నాయకుల సారథ్యంలో కేకేఆర్ వర్సెస్ ఆర్సీబీ తలపడనుండడంతో... ఓపెనింగ్ మ్యాచ్ పై క్రికెట్ అభిమానుల్లో ఉత్సుకత మరింత ఎక్కువగా ఉంది. ఈ మ్యాచ్ లో ఆసక్తికరమైన విషయం ఏంటంటే కేకేఆర్, ఆర్సీబీ పవర్ హిట్టర్ల మధ్య పోటీ. ఈ సీజన్‌లో ఇది తొలి మ్యాచ్. కాబట్టి రెండు జట్లు విజయంతో ఆరంభించాలని కోరుకుంటున్నాయి. ఇక్కడ విజయం సాధిస్తే మిగిలిన టోర్నమెంట్‌కు మంచి ప్రారంభం కావచ్చు. ఓడిపోతే జట్టుపై ఒత్తిడి పెరుగుతుంది. ప్రేక్షకులు కేకేఆర్ కు పూర్తి మద్దతు ఇస్తారని భావిస్తున్నారు. ఈడెన్ గార్డెన్స్‌లో జనాన్ని నిశ్శబ్దం చేయడానికి ఆర్సీబీ తమ శాయశక్తులా ప్రయత్నించాలి.ఈడెన్ గార్డెన్స్ పిచ్ ఎలా ఉందంటే?ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఈ స్టేడియం పిచ్ పై ఉండే ఫ్లాట్ సర్ఫేస్, పర్ఫెక్ట్ బౌన్స్.. బ్యాటర్లకు అనుకూలంగా ఉంటుంది. మ్యాచ్ సాగే కొద్దీ, పిచ్ స్లోగా మారి స్పిన్నర్లకు ఉపయోగకరంగా మారుతుంది. స్పిన్నర్లు బ్యాట్స్‌మెన్‌ను ఇబ్బంది పెట్టవచ్చు. ఈ పిచ్ పై 93 ఐపీఎల్ మ్యాచులు జరగగా.. మొదట బ్యాటింగ్ చేసిన జట్టు 38 సార్లు, ఛేజింగ్ జట్టు 55 సార్లు విజయం సాధించింది.కేకేఆర్ వర్సెస్ ఆర్సీబీ మధ్య 34 మ్యాచులు జరగగా.. అందులో కేకేఆర్ పై చేయి సాధించింది. 20 సార్లు విజయాన్ని ఎగరేసుకుపోయింది. ఆర్సీబీ 14 సార్లు గెలిచింది. పైగా ఇప్పుడు కేకేఆర్.. ఈడెన్ గార్డెన్స్ హోం గ్రౌండ్. ఈ సొంత గూటి స్టేడియంలో కేకేఆర్ ఇప్పటివరకు 8 సార్లు విజయం సాధించగా, నాలుగు సార్లు మాత్రమే పరాజయం పొందింది. గత సీజన్ లో ఈ రెండు జట్లు, రెండు సార్లు తలపడగా.. కేకేఆరే విజయం సాధించింది.వర్షం పడే అవకాశం..ఇక వాతావరణ విషయానికొస్తే వర్షం పడే సూచనలు ఉన్నాయని భారత వాతావరణ శాఖ చెబుతోంది. మరి ఏం జరుగుతుందో చూడాల్సిందే.కేకేఆర్ జట్టు - క్వింటన్ డి కాక్ (వికెట్ కీపర్), సునీల్ నరైన్, అజింక్యా రహానే (కెప్టెన్), వెంకటేష్ అయ్యర్, రఘువంశీ, రింకూ సింగ్, ఆండ్రీ రస్సెల్, అన్రిచ్ నోర్జె, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా, వైభవ్ అరోరా.ఆర్సీబీ జట్టు - ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లీ, రజత్ పాటిదార్ (కెప్టెన్), లియామ్ లివింగ్‌స్టోన్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), టిమ్ డేవిడ్, కృనాల్ పాండ్యా, స్వప్నిల్ సింగ్, భువనేశ్వర్ యశ్ దయాల్.

# హ్యారీ బ్రూక్‌పై రెండేళ్లు నిషేధం.. మాజీ క్రికెటర్ మైకేల్ వాన్ స్పందన ఏంటంటే..

ఇంగ్లండ్ హార్డ్ హిట్టర్ హ్యారీ బ్రూక్ ఐపీఎల్-2025 మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కొనుగోలు చేసింది. అతడిని 6.25 కోట్లకు దక్కించుకుంది. అయితే బ్రూక్ మాత్రం చివరి నిమిషంలో ఢిల్లీ క్యాపిటల్స్‌కు షాకిచ్చాడు. ఈ సీజన్ నుంచి వైదొలుగుతున్నట్టు ప్రకటించాడు. వేలంలో కొనుగోలు చేసిన తర్వాత టోర్నీ నుంచి వైదొలగడం బ్రూక్‌కు వరుసగా ఇది రెండోసారి. దీంతో బీసీసీఐ అతడిపై కఠిన చర్యలకు సిద్ధమైంది. బ్రూక్‌ను రెండు సీజన్ల పాటు ఐపీఎల్ నుంచి నిషేధించింది. బీసీసీఐ తీసుకున్న ఈ నిర్ణయంపై ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ మైకేల్ వాన్ స్పందించాడు హ్యారీ బ్రూక్‌ను రెండేళ్ల పాటు నిషేధించాలన్న బీసీసీఐ నిర్ణయం సహేతుకమైనదేనని మైకేల్ వాన్ వ్యాఖ్యానించాడు. ఆటగాళ్లు చివరి నిమిషంలో ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటే ఫ్రాంఛైజీల ప్రణాళికలు తారమారవుతాయని వ్యాఖ్యానించాడు. రూల్స్ ఎవరికైనా ఒకటేనని, ఐపీఎల్ వేలంలో పాల్గొనడానికి బ్రూక్ తన పేరును ఇచ్చాడని,
చివరి నిమిషంలో వైదొలగాలని నిర్ణయించుకున్నాడని వాన్ చెప్పాడు. బ్రూక్ ఎలాంటి గాయానికీ గురి కాలేదని, ఇంగ్లండ్‌లో ఉండిపోవాలనుకుని ఇలాంటి నిర్ణయం తీసుకున్నాడని వాన్ చెప్పాడు.త్వరలో ఇంగ్లండ్ వన్డే జట్టుకు బ్రూక్ కెప్టెన్ అయ్యే అవకాశం ఉందని, అది ఇంగ్లండ్ అభిమానులకు శుభవార్తే అవుతుందని, అయితే ముందుగానే ఆ విషయాన్ని ఐపీఎల్ ఫ్రాంఛైజీకి చెపి ఉండాల్సిందని ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ వాన్ పేర్కొన్నాడు. జాతీయ జట్టుకు నాయకత్వం వహించాలనే కోరిక చాలా గొప్పదని, అయితే ఆ విషయాన్ని ముందుగానే ఐపీఎల్ ఫ్రాంఛైజీలకు




చెప్పి ఉండాల్సిందని అన్నాడు. ఏదేమైనా బ్రూక్‌ను రెండేళ్ల పాటు నిషేధిస్తూ బీసీసీఐ తీసుకున్న నిర్ణయం సరైనదేనని వాన్ అభిప్రాయపడ్డాడు.

# మారుతీ, టాటాల బాటలోకి మహీంద్రా.. వచ్చే నెల నుంచి ఈ కూడా



ఇటీవల ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలైన మారుతి సుజుకి, టాటా మోటార్స్, హ్యుందాయ్, కియా ఇండియా, హోండా కార్స్ తమ ఉత్పత్తుల ధరలను వచ్చే ఏప్రిల్ నుంచి పెంచనున్నట్లు ప్రకటించాయి. ఈ క్రమంలోనే తాజాగా మరో ఆటోమొబైల్ సంస్థ మహీంద్రా మహీంద్రా కూడా ఇదే విషయాన్ని ప్రకటించింది. ఏప్రిల్ నుంచి తమ వాణిజ్య వాహనాల ధరలను 3 శాతం వరకు పెంచనున్నట్లు తెలిపింది. పెరిగిన ఇన్‌పుట్ ఖర్చుల ప్రభావం కారణంగా ఈ ధరల పెంపు జరుగుతుందని మహీంద్రా చెప్పింది.తాము భరించడానికిఅయితే కంపెనీ గత కొన్ని నెలల నుంచి ఈ ఖర్చులను ప్రభావిత క్రమంలో తాము భరించడానికి ప్రయత్నించినట్లు తెలిపింది. కానీ ఇప్పుడు ఈ భారాన్ని కొంత భాగం వినియోగదారులకు బదిలీ చేయాల్సి వచ్చిందని వెల్లడించింది. ఈ ధరల పెరుగుదల కేవలం %ాఖఎం% వర్గంలో మాత్రమే కాకుండా, వాణిజ్య వాహనాల విభాగంలో కూడా ఉండనున్నాయి. దీంతో సంస్థ తన వివిధ వాహన మోడల్స్ ధరల్లో మార్పులు చేయనుంది.పెరిగిన మహీంద్రా ఆదాయంఇటీవల మహీంద్రా తన ఫిబ్రవరి నెల డేటాను విడుదల చేసింది. దీనిలో 83,702 వాహనాల అమ్మకాలు నమోదయ్యాయని పేర్కొంది. కంపెనీ ఈ రికార్డ్ అమ్మకాలను చూస్తూ, గత సంవత్సరంతో పోల్చితే 15 శాతం పెరిగినట్లు తెలిపింది. ఈ క్రమంలో ఎగుమతులు కూడా ప్రభావం చూపగా, మహీంద్రా మొత్తం (యుటిలిటీ వాహనాలు) అమ్మకాలు 52,386 యూనిట్లకు చేరుకున్నాయి. ప్రధానంగా, మహీంద్రా యుటిలిటీ వాహనాలు, వీటిలో ఎస్‌యూవీలు, మినీ వ్యాన్‌లు, వ్యాపార వాహనాలు ఉన్నాయి.ట్రాక్టర్ విభాగం కూడా..ఇక మహీంద్రా తన ట్రాక్టర్ విభాగంలో కూడా అభివృద్ధి సాధించింది. ఫిబ్రవరి 2025లో, మహీంద్రా మొత్తం ట్రాక్టర్ అమ్మకాలు 25,527 యూనిట్లకు చేరుకున్నాయని, గత సంవత్సరం 21,672 యూనిట్లతో పోలిస్తే పెరిగినట్లు తెలిపింది. ట్రాక్టర్ విభాగంలో, దేశీయ అమ్మకాలు కూడా గణనీయంగా పెరిగాయి. 23,880 యూనిట్ల వరకు చేరుకున్నాయి.
ఇప్పటికే ఇతర ఆటోమొబైల్ సంస్థలుదీంతో మహీంద్రా మాత్రమే కాదు, ఇతర ఆటోమొబైల్ కంపెనీలు కూడా తమ వాహనాల ధరలను పెంచుతున్నట్లు ఇప్పటికే ప్రకటించాయి. ఈ ధరల పెంపు కారణంగా వినియోగదారులపై భారం పడనుంది. ఈ ధరల పెరుగుదల మరిన్ని ఉత్పత్తులపై కూడా గణనీయంగా ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ నిర్ణయం తర్వాత మహీంద్రా మహీంద్రా సంస్థ షేర్లు కొంత తగ్గి, 1.08 శాతం పడిపోయి రూ. 2,799.30 వద్ద ముగిశాయి. అయితే కస్టమర్లు ఇదే నెలలో ఏదైనా తప్పించుకోవచ్చు.

# వినియోగదారులకు అలెర్ట్.. ఈ పోస్టాఫీస్ స్కీమ్‌కు ఎండ్‌కార్డ్..

మహిళల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో భారత ప్రభుత్వం పోస్టాఫీసు కింద మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ పొదుపు పెట్టుబడి పథకాన్ని ప్రారంభించింది. ఈ స్కీమ్ త్వరలోనే ముగింపు దశకు చేరుకుంటోంది. 2023 మార్చి 31న ప్రారంభమైన ఈ పోస్టాఫీస్ స్కీమ్ క్లోజ్ కావడానికి ఇంకొద్ది రోజులే సమయముంది. పొడిగింపు విషయమై ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో గడువు లోపలే ఆసక్తి ఉన్న మహిళలు పెట్టుబడి పెట్టే అవకాశం లభిస్తుంది. మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ స్కీం..మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ పథకం ప్రత్యేకత ఏమిటంటే... దీంట్లో పెట్టుబడి పెడితే తక్కువ కాలవ్యవధిలోనే మెరుగైన వడ్డీ పొందవచ్చు. ప్రభుత్వ గ్యారంటీతో ఉండే స్కీమ్ కావడం వల్ల రిస్క్ లేని పెట్టుబడి. ఏటా 7.5 శాతం వడ్డీ అందించే ఈ పథకం ఇది సాధారణ కన్నా ఎంతో మెరుగైన పెట్టుబడి మార్గం. మహిళలు తమ పెట్టుబడి మొత్తాన్ని పోస్టాఫీసు లేదా రిజిస్టర్




బ్యాంకుల ద్వారా సులభంగా జమ చేయవచ్చు. ఈ నెల మార్చి 31 లోగా ఈ స్కీంకు దరఖాస్తు చేసుకోండి. పెట్టుబడిజిభారతదేశ పౌరసత్వం ఉన్న ఏ మహిళ అయినా రూ.1,000 నుంచి మొదలుకుని గరిష్ఠంగా రూ.2 లక్షల వరకు పెట్టుబడి పెట్టొచ్చు. రెండేళ్ల తరువాత అసలు, వడ్డీ తిరిగి పొందుతారు. అవసరమైతే సంవత్సరం తరువాత పెట్టుబడి మొత్తంలో 40శాతం వరకు తీసుకోవచ్చు. తీవ్రమైన అనారోగ్య సమస్యలు లేదా అకౌంట్ హోల్డర్ మరణిస్తే ఖాతాను ముందుగానే మూసివేయచ్చు. అవసరమైన పత్రాలు..పోస్టాఫీస్ తెరవచ్చు.

# క్వార్టర్స్‌కు శంకర్ సుబ్రమణియన్



స్విస్ ఓపెన్ పురుషుల సింగిల్స్ లో భారత యువ ఆటగాడు శంకర్ సుబ్రమణియన్ క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. ఈరోజు (శుక్రవారం) జరిగిన పురుషుల సింగిల్స్ ప్రీ-క్వార్టర్స్ లో డెన్మార్క్ కు చెందిన ప్రపంచ నంబర్.2 ఆండర్స్ ఆంటోన్సెన్ తో తలపడిన శంకర్ సుబ్రమణియన్ 18-21, 21-12, 21-5 తేడాతో విజయం సాధించాడు.ఈ టోర్నమెంట్‌లో భారత స్టార్ ప్లేయర్లంతా మొదటి రెండు రౌండ్లలో ఇంటిముఖం పట్టగా పురుషుల సింగిల్స్ విభాగంలో భారత్ తరపున పోరాడుతున్న ఏకైక ఆటగాడిగా శంకర్ సుబ్రమణియన్ నిలిచాడు.ఇప్పటికే క్వార్టర్స్ కు చేరుకున్న భారత మహిళల జోడీ గాయత్రి-ట్రిసా.. ప్రస్తుతం హాంకాంగ్ జోడీ పుయ్ లామ్-యెంగ్ తో తలపడుతున్నారు.

# ధనా ధన్ క్రికెట్ కి సర్వం సిద్ధం




క్రికెట్ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 సీజన్ ఎట్టకేలకు ప్రారంభం కానుంది. ఐపీఎల్ 18వ సీజన్ మార్చి 22న ప్రారంభమై మే 25న జరిగే ఫైనల్‌తో ముగుస్తుంది. పది జట్లు ట్రోఫీ కోసం పోటీపడతాయి.కాగా, ఈ సీజన్ తొలి మ్యాచ్ లో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) మధ్య మార్చి 22న ఈడెన్ గార్డెన్స్ స్టేడియం వేదికగా జరగనుంది. ఈసారి టోర్నమెంట్ మరింత ఉత్కంఠభరితంగా ఉండబోతోందని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.కోల్‌కతాలో ఆరెంజ్ అలర్ట్ !అయితే ఈ సీజన్‌లోని తొలి మ్యాచ్‌కు వాతావరణం ప్రధాన సమస్యగా మారింది. ఆర్సీబీ డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరగాల్సిన తొలి మ్యాచ్ భారీ వర్ష సూచనతో రద్దయ్యే అవకాశముంది. దక్షిణ బెంగాల్ ప్రాంతంలో గురువారం నుండి ఆదివారం వరకు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది.ఐపీఎల్ మొదటి మ్యాచ్ జరగనున్న మార్చి 22న కోల్‌కతా నగరానికి ఆరెంజ్ అలర్ట్ జారీ చేయగా.. ఆదివారం ఎల్లో అలర్ట్ జారీ ప్రకటించారు. కోల్‌కతాలో వర్ష సూచన నేపథ్యంలో,
క్రికెట్ అభిమానులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.అయితే, వర్షం తక్కువగా ఉంటే మ్యాచ్ తడిసిన మైదానంపై(డక్‌వర్త్ లూయిస్) పద్ధతిలో పూర్తయ్యే అవకాశముంది. కానీ, వర్షపాతం ఎక్కువగా ఉంటే మ్యాచ్ పూర్తిగా రద్దవ్వొచ్చు. ఐపీఎల్ 18వ సీజన్ తొలి రోజు వర్షం వల్ల మ్యాచ్ రద్దయితే, కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లకు చెరో పాయింట్ లభిస్తుంది.ఇది అంతకు ముందే తమ సీజన్‌ను విజయంతో ప్రారంభించాలని భావించిన జట్లకు నిరాశ కలిగించొచ్చు. ఐపీఎల్ మ్యాచ్‌ల కోసం ఎదురుచూసే అభిమానులు వాతావరణ సూచనలతో ఆందోళన చెందుతున్నారు.

# ఐపీఎల్ కు విశాఖ స్టేడియం సిద్ధం.. కేశినేని శివనాథ్..



(ఎస్టీఆర్ బ్యూరో, ఆంధ్రప్రభ) క్రికెట్ మ్యాచ్‌లకు విశాఖపట్నం స్టేడియంలో సర్వాంగ సుందరంగా రూపుదిద్దామని ఏసీఏ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) తెలిపారు. రెండు నెలల కాలంలోనే ఆధునిక హంగులు అమర్చామని ఆయన తెలిపారు. రెండు మ్యాచుల తర్వాత ఎలివేషన్ పనులు పూర్తిచేస్తామని వివరించారు. శుక్రవారం ఆయన విజయవాడలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్‌ల సహకారంతోనే ఏసీఏ అధ్యక్షుడిగా ఎన్నికయ్యానన్నారు.విశాఖ స్టేడియంలో మౌలిక వసతులు లేవని చెప్పడంతో జనవరి 20 నుంచి మార్చి ఒకటో తేదీనాటికి స్టేడియంలో ఆధునిక హంగులతో సౌకర్యాలను ఏర్పాటుచేశామని తెలిపారు. స్టేడియంలోని 34 గదులను అభివృద్ధి చేయడంతోపాటు, 320 టాయిలెట్లను కూడా ఆధునికీరించామన్నారు. స్టేడియంలో డ్రెస్సింగ్ రూమ్ చూసి స్వయంగా వెంకటపతిరాజు మెచ్చుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రేక్షకులకు వినోదం పంచేలా స్టేడియం తీర్చిదిద్దామని, రెండు మ్యాచ్‌లు పూర్తయ్యాక ఎలివేషన్ పనులు పూర్తి చేస్తామని ఎంపీ చెప్పారు. అన్ని ఫ్లడ్ లైట్ల ఏర్పాటుతో పాటు రెండు నెలల కాలంలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.స్పోర్ట్స్ హబ్‌గా అమరావతిఅమరావతిని కూడా స్పోర్ట్స్ హబ్ గా అభివృద్ధి చేస్తామని కేశినేని చిన్ని తెలిపారు. ప్రతిభ ఉన్న విద్యార్థులను గుర్తించి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతామన్నారు. ఏపీలో క్రికెట్ అభివృద్ధికి బీసీసీఐ కూడా సహకారం అందిస్తుందని చెప్పారు. అదేవిధంగా అమరావతిలో స్టేడియానికి జైస్వాల్ అనుమతి కూడా మంజూరు చేశారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది 30 గ్రౌండ్లను అభివృద్ధి చేయడమే ఏసీఏ లక్ష్యమని ఆయన ప్రకటించారు. త్వరలో విజయనగరం, మూలపాడుల్లో క్రికెట్ అకాడమీలు ఏర్పాటుచేయనున్నట్లు ఎంపీ చిన్ని వివరించారు. ఏసీఏ ఆధ్వర్యంలో ఏపీ నుంచి ఉత్తమ క్రికెటర్లను తయారుచేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# ఐపీఎల్ మొదటి మ్యాచ్ రద్దవుతుందా

ఐపీఎల్ 18వ సీజన్ శనివారం(మార్చి 22) ప్రారంభం కానుంది.సీజన్ లోని మొదటి మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ నేతృత్వంలోని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ తలపడనుంది. ఐపీఎల్ ప్రారంభోత్సవం నేపథ్యంలో దిశా పటాని, శ్రేయా ఘోషల్ వంటి కళాకారులతో కార్యక్రమాలను కూడా ఖరారు చేశారు. అయితే ఐపీఎల్ ప్రారంభోత్సవానికి కేవలం ఒకరోజు ముందు ఒక షాకింగ్ న్యూస్ వచ్చింది. వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేయడంతో ఈ సీజన్ లో తొలి మ్యాచ్ పూర్తిగా రద్దయ్యే ప్రమాదం ఉంది.గురువారం నుంచి ఆదివారం వరకు దక్షిణ బెంగాల్ లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఐపీఎల్ మొదటి మ్యాచ్ జరిగే మార్చి 22న ఆరెంజ్ అలర్ట్ జారీ చేయగా.. ఆదివారం నాడు ఎల్లో అలర్ట్ జారీ చేయబడింది. ఆక్యూవెదర్ ప్రకారం.. కోల్‌కతాలో శనివారం వర్షం పడే అవకాశం 74 శాతం ఉండగా.. మేఘావృతమైన వాతావరణం ఉండే అవకాశం 97 శాతం ఉంది. సాయంత్రం వేళల్లో వర్షం పడే అవకాశం 90 శాతానికి చేరుకుంటుంది. అందువల్ల ఐపీఎల్ 18వ ఎడిషన్ మొదటి రోజున ఈడెన్ గార్డెన్స్ లో భారీ వర్షం



పడటం దాదాపు ఖాయం. కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు ఫలితం పొందడానికి తగినన్ని ఓవర్లు ఆడగలరా అనేది ప్రస్తుతానికి చెప్పడం కష్టం.
ఇదిలా ఉండగా.. ఈడెన్ గార్డెన్స్‌లో జరగాల్సిన మ్యాచ్‌ను ఇప్పటికే తిరిగి షెడ్యూల్ చేస్తున్నారు. ఏప్రిల్ 6న లక్నో సూపర్ జెయింట్స్‌తో కోల్‌కతా నైట్ రైడర్స్ మ్యాచ్ ఈడెన్ గార్డెన్స్ లో జరగాల్సి ఉంది. ఆ రోజున 'రామ నవమి' వేడుకలు జరుగుతున్నందున ఐపీఎల్ మ్యాచ్‌కు భద్రత కల్పించలేమని పోలీసులు వ్యక్తం చేసినందున, ఆ మ్యాచ్‌ను గౌహతికి మార్చనున్నట్లు %జూదీ% (క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్) అధ్యక్షుడు స్నేహాశిష్ గంగూలీ ఇంతకుముందు తెలిపారు. ఈ పండుగను జరుపుకునేందుకు పశ్చిమబెంగాల్ లో 20 వేలకు పైగా ఊరేగింపులు నిర్వహిస్తున్నట్లు బీజేపీ నాయకుడు సువేందు అధికారి ప్రకటించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ‘టుక్ టుక్’ మూవీ రివ్యూ



నటీనటులు: హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు, శాన్వీ మేఘన, నిహాల్ కోధాటి, దయానంద్ రెడ్డి తదితరులు
కథ, దర్శకత్వం: సీ సుప్రీత్ కృష్ణ
నిర్మాతలు: రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీ వరుణ్, శ్రీరాముల రెడ్డి, సుప్రీత్ సి కృష్ణమ్యూజిక్:సంతుఓంకార్

ఇటీవల కుడుంబస్తాన్ అనే తమిళ సినిమాతో సూపర్ హిట్ అందుకున్న తెలుగమ్మాయి శాన్వి మేఘన, నాని సమర్పణలో వచ్చిన కోర్ట్ సినిమాతో హిట్ కొట్టిన హర్ష్ రోషన్, నటులు కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు, నిహాల్ కోధాటి ముఖ్యతారలుగా వచ్చిన తాజా చిత్రం ‘టుక్ టుక్’ . ఈ సినిమాకు సి.సుప్రీత్ కృష్ణ దర్శకత్వం వహించగా.. చిత్రవాహిని మరియు ఆర్.వై.జీ సినిమాస్ పతాకంపై రాహుల్ రెడ్డి, లోక్కు శ్రీవరుణ్, శ్రీరాముల రెడ్డిలు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం నేడు ప్రేక్షకుల మందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది.

కథచిత్తూరు జిల్లాలోని ఒక చిన్న గ్రామంలో ముగ్గురు టీనేజీ కుర్రాళ్ళు హర్ష్ (హర్ష్ రోషన్), కార్తీక్ (కార్తికేయ దేవ్), స్టీవ్ (స్టీవెన్ మధు) జీవితంలో ఎటువంటి లక్ష్యం లేకుండా జల్సాగా గడుపుతుంటారు. రోజూ సాయంత్రం ఒక చెట్టు కింద కూర్చుని బూతు వీడియోలు చూస్తూ, ఊరి చెరువు దగ్గర ఆడవాళ్ళు స్నానం చేస్తుంటే దొంగచాటుగా చూడటం వీళ్ళ రొటీన్. ఒకరోజు ఈ వీడియోలు చూస్తూ హర్ష్‌కి ఒక ఆలోచన వస్తుంది. ఇలాంటి వీడియోలు తామే తీసి ఆన్‌లైన్‌లో పెడితే డబ్బులు సంపాదించవచ్చని. కానీ దానికి కెమెరా కావాలి, డబ్బు లేదు. హర్ష్ తన తండ్రిని డబ్బు అడుగుతాడు. తండ్రి, డబ్బు సంపాదించాలంటే కష్టపడాలి. ఈ సారి వినాయక చవితి వస్తోంది, ఊరిలో వేడుక నిర్వహించి విరాళాలు సేకరించు, అందులో కెమెరా కొనుక్కో అని సలహా ఇస్తాడు.ముగ్గురూ ఈ ఆలోచనను సీరియస్‌గా తీసుకుని, వినాయక చవితి వేడుకకు ప్లాన్ చేస్తారు. ఈ క్రమంలో వాళ్ళ ఇంటి వెనకాల మూలన పడి ఉన్న ఒక పాత బజాజ్ చేతక్ స్కూటర్‌ను మెకానిక్‌తో రిపేర్ చేయిస్తారు. అనంతరం దీనిని టుక్ టుక్ బండిలా తయారుచేస్తారు. ఇక టుక్ టుక్ బండిపైనే వినాయకుడి విగ్రహాన్ని పెట్టి ఊరేగింపుగా నిమజ్జనం చేస్తారు. అయితే నిమజ్జనం తర్వాత ఆ స్కూటర్‌లో చాలా మర్పులు వస్తాయి. దానికి అదే కదులుతుంటుంది. దానికి అదే స్టార్ట్ అవుతుంది. అయితే ఈ స్కూటర్‌లో ఆత్మ ఉందని తర్వాత తెలుస్తుంది. ఇంతకీ స్కూటర్‌లోకి ఆత్మ ఎలా వచ్చింది. అసలు స్కూటర్‌కి శిల్ప(శాన్వి మేఘన)కి సంబంధం ఏంటి అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే.

విశ్లేషణ:“టుక్ టుక్” సినిమా తెలుగులో గతంలో వచ్చిన “బామ్మ మాట బంగారు బాట,” “కారా మజాకా,” “మెకానిక్ మామయ్య” లాంటి చిత్రాలను గుర్తుకుతెస్తుంది. ఒక వాహనం దానంతట అదే ఆపరేట్ అవడం, భయపెట్టడం, నవ్వించడం వంటి అంశాలను పాత తెలుగులో కూడా చూసే ఉంటాం. అయితే ఈ సినిమాలో ముగ్గురు కుర్రాళ్ళు ఒక పాత స్కూటర్‌ను “టుక్ టుక్” బండిగా మార్చి, దానిలో దేవుడు ఉన్నాడని ప్రచారం చేసి డబ్బులు సంపాదించే కథ ఆసక్తికరంగా మొదలవుతుంది. ఈ బండి ఆత్మ విన్యాసాలు, పిల్లలు అడిగే ప్రశ్నలకు హ్యాండిల్ ఊపి సైగలతో సమాధానాలు ఇవ్వడం.. సరదాగా, కొత్తగా అనిపిస్తుంది. సినిమాలో హాస్యం బాగా పండింది.

# ‘షణ్ముఖ’ మూవీ రివ్యూ

టాలీవుడ్ యువ నటుడు ఆది సాయికుమార్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. సాయికుమార్ తనయుడిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి తొలి సినిమా ప్రేమకావాలి అనే సినిమాతో సూపర్ హిట్ అందుకున్నాడు. ఆ తర్వాత లవ్‌లీ, శశీ, సుకుమారుడు వంటి చిత్రాలతో నటుడిగా మంచి గుర్తిం పును తెచ్చుకున్నాడు. ఇక ఆది చాలారోజుల తర్వాత ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం ‘షణ్ముఖ’. ఈ సినిమాకు షణ్ముగం సాప్పని దర్శకత్వం వహించగా.. చిన్నారి పెళ్లిక వాతురు సీరి యల్ ఫేమ్ అవికాగోర్ కథనాయికగా నట ించింది. సాప్‌బ్రో ప్రొడక్షన్స్ పతాకంపై తులసి రామ్ సప్ప ని, షణ్ము గం సప్పని నిర్మించారు.

క థ విషయానికి వస్తే..ఒక మారుముల గ్రామంలో నిత్యం పూ జలు చేసే ఉపాసకుడు విగాండ (చిరాగ్ జానీ) దంపతులకు ఆరు ముఖాలతో, కురూపంగా ఉన్న ఒక కుమారుడు జన్మిస్తాడు. ఆ బాలుడి వికృత ముఖాన్ని చూసిన ఊరిలోని ప్రజలందరూ అతడిని చూసి భయపడిపోతుంటారు. అయితే విగాండ్ తన కుమారుడికి “షణ్ముఖ” అని పేరు పెట్టి కొడుకు రూపాన్ని మార్చాలనే ఉద్దేశంతో కాశీకి వెళ్లి క్షుద్ర




పూజలు నేర్చుకుంటాడు. ఆ తర్వాత తిరిగొచ్చిన అతను తన కుమారుడి సాధారణ రూపం కోసం బామ్మర్ది సాయంతో తాంత్రిక పూజలు ప్రారంభిస్తాడు.మరోవైపు కార్తీ (ఆది సాయికుమార్) పోలీస్ ఆఫీ సర్. డ్రగ్స్ మాఫియాను పట్టుకొనేందుకు వెళ్లిన సమయంలో జరిగిన దాడిలో తన పిస్టల్ కోల్పోతాడు. దీంతో తన తప్పును సరిదిద్దుకోవడానికి కమిషనర్ అతడికి వారం రోజుల గడువు ఇస్తాడు. మరోవైపు, బెంగళూరులో జర్నలిస్ట్‌గా పనిచేస్తున్న సారా మహేశ్ (అవికా గోర్) తన ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం ప్రాజెక్ట్ కోసం హైదరాబాద్‌కు వస్తుంది. తన మాజీ ప్రియుడు కార్తీని కలిసి అదృశ్యం అవుతున్న అమ్మాయిల ఆచూకీ కోసం తను రీసెర్చ్ చేస్తున్నట్లు ఈ విషయంలో సాయం కావాలని అడుగుతుంది. దీనికి ఒప్పుకున్న కార్తీ తప్పిపోయిన అమ్మాయిల జాడ గురించి వెతకడం మొదలుపెడతాడు.అయితే క్షుద్ర పూజలు నేర్చుకుని వచ్చిన విగాండ తన కుమారుడు అందంగా మారడం కోసం ఎటువంటి నేరపూరిత చర్యలకు పాల్పడ్డాడు? అమ్మాయిల అదృశ్యాల వెనుక విగాండ్‌కు ఏదైనా సంబంధం ఉందా? కార్తీ, సారా మధ్య గతంలో ఎందుకు విడిపోయారు? కార్తీ తన కోల్పోయిన తుపాకీని తిరిగి పొందగలిగాడా? అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే.

విశ్లేషణక్షుద్ర పూజలు బ్యాక్‌డ్రాప్‌లో ఇంతకుముందు అరుంధతి వంటి చాలా సినిమాలు వచ్చి ప్రేక్షకులను అలరించాయి. అయితే తాజాగా ఇలాంటి కథతోనే మళ్లీ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు షణ్ముగం.

# బ్లాస్టింగ్ కాంబోకు ముహూర్తం ఫిక్స్

ఇండస్ట్రీ లో మరో పవర్ ఫుల్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ రెడీ అవుతోంది. త్వరలో మరో బిగ్ బ్లాస్ట్ కు బీజం పడబోతుంది. ఎవర్ బిఫోర్ నెవర్ ఆఫ్టర్ అన్నట్టుగా క్రేజీ కాంబో ప్రాజెక్టు పట్టాలెక్కబోతోంది. చూస్తుంటే 2025 సినీ ఇండస్ట్రీకి ప్రత్యేకంగా నిలవబోతోంది. మోస్ట్ క్రేజియెస్ట్ కాంబో బాక్సాఫీస్ ను షేక్ చేసేందుకు సిద్ధమౌతోంది. అందుకు తగ్గట్టుగానే మేకర్స్ కూడా బాక్సాఫీస్ వద్ద మోత మోగించేలా అస్త్రాలను రెడీ చేస్తున్నారు. ఇప్పటికే రాజమౌళి మహేష్ బాబు సినిమాకు మొదటి అడుగు పడింది. ఇలాంటి టైంలో మరో బ్లాస్టింగ్ కాంబో సెట్స్ పైకి వచ్చేందుకు సిద్ధమవుతోంది. దీంతో బాక్సాఫీస్ ఊచకోత ఎలా ఉండబోతుందా? అని ఆల్ ఫిల్మ్ ఇండస్ట్రీస్ ఈగర్ గా వెయిట్ చేస్తున్నాయి.దర్శక ధీరుడు రాజమౌళి, మహేశ్ బాబు కాంబినేషన్ తర్వాత అంత ఈగర్ గా వెయిట్ చేస్తున్న కాంబోనే రెబల్ స్టార్ ప్రభాస్ సందీప్ వంగా ది. ఈ కాంబోలో సినిమా రాబోతోందని తెలిసినప్పటి




నుంచి డార్లింగ్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడు ఈ సినిమా పట్టాలెక్కుతుందా అని కళ్లలో ఒత్తులేసుకుని మరీ ఎదురు చూస్తున్నారు. మరి కొన్ని రోజుల్లో ఈ కాంబినేషన్ కు సంబంధించి అదిరిపోయే న్యూస్ బయటకు వచ్చే ఛాన్స్ కనిపిస్తోంది. ఇప్పటికే “ది రాజాసాబ్, ఫౌజీ” సినిమా షూటింగ్స్ తో బిజీగా ఉన్న డార్లింగ్.... ‘స్పిరిట్’ మూవీ సెట్స్ పైకి వచ్చేస్తున్నట్లు ఫిల్మ్ నగర్ సర్కిల్ లో ఓ న్యూస్ చక్కర్లు కొడుతోంది.ప్రెజెంట్ బ్యాక్ టు బ్యాక్ షూటింగ్స్ తో బిజీగా ఉన్న ప్రభాస్ ... త్వరలోనే ‘స్పిరిట్’ సెట్ లోకి అడుగుపెడుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఉగాది కానుకగా ఈ సినిమాను ప్రారంభించాలని సందీప్ రెడ్డి ఫిక్స్ అయినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. స్క్రిప్ట్ తో పాటు మ్యూజిక్ వర్క్ ఆల్ మోస్ట్ కంప్లీట్ అయినట్లు తెలుస్తోంది. దీంతో లేట్ చేయకుండా సినిమాను మొదలు పెట్టాలని భావించిన సందీప్ రెడ్డి.... ఉగాదికి ముహూర్తాన్ని ఫిక్స్ చేశాడట. అయితే సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలవడానికి మాత్రం మరికొంత సమయం పడుతుందని అంటున్నారు. ‘యానిమల్’తో ఇండియన్ సినిమాకు కొత్త బౌండరీస్ సెట్ చేసిన ప్లాన్ చేస్తున్నాడట.

# గ్రోక్ తో సారి చెప్పించుకున్న డైరెక్టర్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమాచార, సాంకేతిక రంగాన్నీ శక్తివంతం చేయడమే కాదు వివాదాలకు కారణమవుతోంది. ఇటీవల ట్విట్టర్లో పాపులర్ అయిన గ్రోక్ ఎ.ఐ. తాజాగా చేసిన ఓ పని దుమారం రేపుతోంది. లేటెస్ట్ గా గ్రోక్ ఒక వివాదంలో చిక్కుకుంది. ఒక నెటిజన్ తప్పుడు వార్తలు ప్రచారం చేసే వారి జాబితా గురించి అడిగినప్పుడు, గ్రోక్ ఆ జాబితాలో ఒక ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు పేరు చేర్చడంతో సమస్య మొదలైంది. దీంతో ఆ దర్శకుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఫలితంగా గ్రోక్ సంస్థ అతనికి క్షమాపణలు చెప్పాల్సి వచ్చింది. ఈ సంఘటనతో కొందరు ఆందోళన వ్యక్తం చేస్తూ, ఇలాంటి సందర్భాలు భవిష్యత్తులో ఇంకా ఎన్ని సమస్యలకు దారితీస్తాయో అని మండిపడుతున్నారు.తప్పు వార్తలు సృష్టించే



వ్యక్తిగా గ్రోక్ సూచించిన ఆ వ్యక్తి మరెవరో కాదు ‘ది కశ్మీర్ ఫైల్స్’ మేకర్, బాలీవుడ్ డైరెక్టర్ వివేక్ అగ్నిహోత్రి ఈ విషయం తెలిసిన ఆయన తన పరువును దెబ్బతీసే విధంగా గ్రోక్ వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై తప్పుడు అభిప్రాయాలు ఏర్పడే అవకాశం ఉందని, తన కుటుంబం కూడా ఇబ్బందుల్లో పడే ప్రమాదం ఉందని ఆవేదన వెలిబుచ్చాడు. చాలా సంవత్సరాలుగా సినిమాల ద్వారా ప్రేక్షకులకు కొత్త విషయాలను అందిస్తున్న తనపై ఇలాంటి ఆరోపణలు చేయడం సరికాదని, దీనికి బహిరంగ క్షమాపణ కోరుతున్నట్లు వివేక్ అగ్నిహోత్రి తెలిపారు. ఆయనకు మద్దతుగా పలువురు నెటిజన్లు గ్రోక్‌ను విమర్శిస్తూ, ఇలాంటి తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడం వల్ల వ్యవస్థకే నష్టం వాటిల్లే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.ఈ వివాదంపై గ్రోక్ స్పందిస్తూ, వివేక్ అగ్నిహోత్రికి క్షమాపణలు చెప్పింది.

## సమంత ఫోన్‌లో అని ఉన్న నెంబర్ ఎవరిదో తెలుసా



సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ సమంత క్రేజ్ ఏమాత్రం చెక్కు చెదరలేదు. సమంత ఇటీవల సినిమాల్లో కన్నా వార్తల్లోనే ఎక్కువగా నిలుస్తున్నారు. నాగ చైతన్యతో విడిపోయిన తర్వాత చాలా సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తున్నారు. ఆర్యోగం సహకరించకపోవడంతో సమంత కొంతకాలం సినిమాలకు దూరంగా ఉన్నారు. మయసైటీస్ వ్యాధితో బాధపడుతున్న సమంత, ఇప్పుడిప్పుడే ఆ వ్యాధి నుంచి కోలుకున్నారు.దీంతో వరుస సినిమాలను లైన్లో పెడుతోంది.విజయ్ దేవరకొండతో కలిసి నటించిన ‘ఖుషి’ సినిమా తర్వాత సమంత మరో తెలుగు సినిమాలో నటించలేదు. ‘సిటాడెల్’ అనే బాలీవుడ్ వెబ్ సిరీస్‌లో మాత్రం సమంత నటించారు. అయితే భారీ అంచనాల మధ్య వచ్చిన ఈ వెబ్ సిరీస్ పెద్దగా ఆకట్టుకోలేక పోయింది. ప్రస్తుతం ఆమె చేతిలో రెండు సినిమాలు ఉన్నాయి. ఇదే సమయంలో సమంత చాలాకాలం తర్వాత తన తెలుగు సినిమాను ఎనౌన్స్ చేశారు.’మా ఇంటి బంగారం’ సినిమాతో సమంత తెలుగులో రీఎంట్రీ ఇవ్వబోతుంది.ఈ సినిమాకు సమంతనే నిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు.సమంత తెలుగులో రీఎంట్రీ ఇవ్వనుండటంతో ఆమె అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. అని సేవ్ చేసి ఉంటుందట. అయితే ఆ నెంబర్ ఎవరిది అయి ఉంటుందనే దానిపై నెటిజన్లలో పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. కొందరు తన మాజీ భర్త నాగ చైతన్య నెంబర్‌ను ఇంకా అలానే సేవ్ చేసి ఉంటుందని అభిప్రాయపడగా, మరికొందరు తనకు సినిమాలో మొదటిసారి అవకాశం ఇచ్చిన గౌతమ్ మీనన్ నెంబర్ అయి ఉంటుందని అభిప్రాయపడ్డారు.లేదంటే తన సన్నిహితుల నెంబర్‌ను అలా సేవ్ చేసుకుని ఉంటుందని అంతా భావించారు. కానీ సమంతం అని తన తండ్రి నెంబర్‌ను సేవ్ చేసుకుందట. ముఖ్యంగా తండ్రి జోసెఫ్ ప్రభు సమంతను ప్రోత్సహిస్తూ వచ్చారు.

## నిర్మాతలను బతికించేందుకు మహేష్‌బాబు సంచలన నిర్ణయం



సినీ పరిశ్రమ అన్న తర్వాత నిర్మాతకే మొదటి ప్రాధాన్యత ఉంటుంది. తెలుగు సినీ పరిశ్రమ ఆవిర్భావంలో నిర్మాత, దర్శకులకే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చేవారు. వారు వస్తున్నారంటే సెట్ లో ఉన్న హీరో హీరోయిన్లతోపాటు ఇతర నటులు, సాంకేతిక నిపుణులందర లేచి నిలబడేవారు. అంతటి గౌరవం ఇచ్చేవారు. ఎందుకంటే నిర్మాత లేనిదే సినిమా తీయలేదు. ప్రతి రూపాయి అతనివ్వాల్సిందే. సినిమా మొత్తం పూర్తయి కాపీ బయటకువచ్చి థియేటర్ కు వెళ్లేంతవరకు అన్ని ఖర్చులు నిర్మాతవే. కాబట్టే నిర్మాతకు అంత విలువిచ్చేవారు. కానీ క్రమేణా నిర్మాతకు గౌరవం ఇవ్వడం మానేసి హీరోకు గౌరవం ఇవ్వడం ప్రారంభించారు.నిర్మాతలు తగ్గిపోతున్నారుఅదేంటని ప్రశ్నిస్తే హీరోలకున్న అభిమానులవల్లే మనకు రూపాయి వస్తుందని, వారంతా థియేటర్ కు తరలివస్తేనే మనకు లాభాలొస్తాయంటూ నిర్మాతలు కూడా సర్దుకుపోయేవారు. అయితే ప్రస్తుత తరుణంలో నిర్మాణ ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. దశాబ్దాలుగా సినీ నిర్మాణంలో ఉన్నవారు కూడా సినిమాలు తీయడం మానేసి తమ చేతిలో ఉన్న థియేటర్ల వ్యాపారాన్ని చూసుకోవడంతోపాటు ఇతర వ్యాపారాల్లోకి పెట్టుబడులను మళ్లిస్తున్నారు. దీనివల్ల సినీ రంగంలో నిర్మాతల కొరత ఏర్పడుతోంది. ఈ విషయాన్ని గుర్తించిన సూపర్ స్టార్ మహేష్ బాబు ఒక సంచలన నిర్ణయాన్ని తీసుకున్నారు.

## విడుదలైన ‘చెలియా చెలియా’ సాంగ్



‘పొలిమేర’ చిత్రంతో సక్సెస్ ఫుల్ దర్శకుడిగా పేరు తెచ్చుకున్నాడు డాక్టర్ అనిల్ విశ్వనాథ్ ఆ సినిమా ఓటీటీలో విడుదలై మంచి గుర్తింపు తెచ్చుకోవడంతో ‘పొలిమేర -2’ను రూపొందించారు. ఇది థియేటర్లలో విడుదలై విజయం సాధించింది. ఇప్పుడు దాని మూడో భాగం రూపకల్పనలో ఉన్నారు డాక్టర్ అనిల్ విశ్వనాథ్. అయితే ఆయన తెరకెక్కించిన తొలి చిత్రం ‘28 డిగ్రీస్ సి’ మాత్రం విడుదల కాకుండానే ఉండిపోయింది. ఈ ఎమోషనల్ల ప్రేమకథా చిత్రంలో నవీన్ చంద్ర హీరోగా నటించగా, షాలినీ వడ్నికట్టి హీరోయిన్. ఇప్పుడీ సినిమాను ఇదే నెల 28న గ్రాండ్ గా రిలీజ్ చేయడానికి నిర్మాత సాయి అభిషేక్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఈ చిత్రంలోని ‘చెలియా చెలియా...’ అనే లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు.‘చెలియా చెలియా..’ లిరికల్ సాంగ్ ను మ్యూజిక్ డైరెక్టర్ శ్రావణ్ భరద్వాజ్ బ్యూటిఫుల్ గా కంపోజ్ చేయగా...కిట్టు విస్సాప్రగడ లిరిక్స్ అందించారు. సింగర్ రేవంత్ ఆకట్టుకునేలా పాడారు. ఈ సినిమా గురించి డా. అనిల్ విశ్వనాథ్ మాట్లాడుతూ, “మనసును తాకే భావోద్వేగాలతో ఆద్యంతం సాగే అద్భుతమైన ప్రేమ కథా చిత్రం” ఇది అని అన్నారు. హీరో నవీన్ చంద్ర మరోసారి ఎమోషనల్ ప్రేమకథలో తన నటనతో ఆకట్టుకోబోతున్నాడని, లవ్ స్టోరీలో ఉండాల్సిన అన్ని ఎమోషన్స్ ఈ సినిమాలో ఉన్నాయని తెలిపారు. టెంపరేచర్ కథలో ఎంత కీ రోల్ ప్లే చేస్తుందని, అందుకే దీనికి ‘28 డిగ్రీస్ సి’ అనే పేరు పెట్టామని చెప్పారు. ఒక డిఫరెంట్ స్టోరీ, స్క్రీన్ ప్లేతో తెరకెక్కిన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణ పొందుతుందని చేస్తున్నారు.

## డీఎస్పీ తప్పుకోడానికి రీజన్ అతనే




అభిమానులు రాక్ స్టార్ అని ముద్దుగా పిలుచుకునే సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ ఇటీవల కొన్ని విషయాల గురించి మనసు విప్పి మాట్లాడాడు. అందులో ‘గుడ్ బ్యాడ్ అగ్లీ’ మూవీ నుండి వైదొలగడం గురించి కూడా వివరించాడు. ‘పుష్ప’ చిత్ర విజయంలో దేవిశ్రీ ప్రసాద్ కంట్రిబ్యూషన్ కూడా ఉంది. అంతేకాదు... ఆ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ ఏకంగా జాతీయ అవార్డును అందుకున్నాడు. అయితే ‘పుష్ప-2’ సినిమాకు అతనిచ్చిన బాణీలు సైతం సూపర్ డూపర్ హిట్ అయ్యాయి. సినిమా రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న క్రమంలో దేవిశ్రీ ప్రసాద్ తో కాకుండా కొంత భాగానికి వేరే సంగీత దర్శకులతో బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ను ఇప్పించారు దర్శక నిర్మాతలు. ఈ విషయమై దేవిశ్రీ ప్రసాద్ బాహాటంగానే తన అసంతృప్తిని వ్యక్తం చేశాడు. ‘మనకు దక్కాల్సిన క్రెడిట్ విషయంలో పోరాటం చేసి అయినా దానిని పొందాల’ని పబ్లిక్ గా చెప్పాడు. దాంతో ‘పుష్ప’ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కు దేవిశ్రీప్రసాద్ కు మధ్య చెడిందనే వార్తలు వచ్చాయి. ‘పుష్ప -2’ మూవీ రీ-రికార్డింగ్ విషయంలో దేవిశ్రీ ప్రసాద్ కు క్రెడిట్ ఇచ్చినా... మరో ఇద్దరు దర్శకుల పేర్లూ టైటిల్ కార్డ్స్ లో కనిపించాయి.సరిగ్గా ఇదే సమయంలో అజిత్‌హీరోగా మైత్రీ మూవీమేకర్స్ సంస్థ నిర్మిస్తున్న తమిళచిత్రం ‘గుడ్ బ్యాడ్ అగ్లీ’ నుండి దేవిశ్రీ తప్పుకున్నాడు. దాంతో... ‘పుష్ప-2’ టైమ్ లో వచ్చిన వివాదం కారణంగానే డీఎస్పీ ఈ ప్రాజెక్ట్ నుండి వైదొలగాడనే పుకార్లు షికారు చేశాయి. దేవిశ్రీ ప్రసాద్ స్థానంలోకి ఆ తర్వాత జీవీ ప్రకాశ్ కుమార్ వచ్చాడు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861